ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 9 పేజీలు: 12 వెల: 6.50

5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్లు 3లో

నాకు స్ఫూర్తి ప్రదాత మన్మోహన్‌జీ: ప్రధాని 5లో



# అక్కడ అందరూ రిచ్
## రూ.కోటి సంపాదిస్తారు!

బ్యూనస్ ఏరిస్, ఫిబ్రవరి 8: ప్రపంచంలో అత్యంత సంపన్న దేశం ఏది అంటే చాలా మంది అమెరికా అని భావిస్తారు. కానీ ఆ దేశం కన్నా ధనిక దేశాలు చాలా ఉన్నాయి. యూరప్‌లోని లక్సెంబర్గ్ దేశంలో ప్రపంచంలోనే రిజస్ట్ కంట్రీగా ఉంది. ఇక్కడ ప్రతి ఒక్కరి సగటు ఆదాయం కోటిరూపాయలు. సాధారణంగా ఒక దేశం ఆర్థిక విజయాన్ని తలసరి జీడీపీ ఆధారంగా ఆధారంగా అంచనా వేస్తారు. అయితే ఇది వ్యక్తిగత ఆర్థిక శ్రేయస్సును చూపుతుంది. కానీ ఈ ప్రమాణం ద్వారా దేశాలను పోల్చడానికి వీలుండదు. 2022 సంవత్సరంలో తలసరి జిడిపితోపాటు, ప్రజల కొనుగోలు శక్తి ఉత్పాదక ప్రమాణాలను ఆధారంగా 'ది ఎకనామిస్ట్ అండ్ సోల్‌స్టాడ్, సోధ్రే'నుంచి వచ్చిన డేటా ప్రకారం ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాలలోటాప్‌లో లక్సెంబర్గ్ ప్రపంచంలోని అంత్యంత సంపన్న దేశాల్లో యూరప్ దేశమైన లక్సంబర్గ్ టాప్‌లో ఉంది. 2022ఈ దేశ తలసరి ఆదాయం జీడీపీ 1,26,426 డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు కోటి. దీని ప్రకారం సగటున ప్రతి ఒక్కరూ కోటి రూపాయలు సంపాదిస్తున్నారన్న మాట. కొనుగోలు లోనూ ఈ దేశం టాప్‌లో ఉంది. ఉత్పాదక విషయంలో రెండో స్థానంలోఉంది. నార్వే అగ్రస్థానంలో ఉంది. ఆర్థికంగా చిన్న దేశాలే మెరుగ్గా మొదటి 10 సంపన్న దేశాలను తీసుకుంటే వాటిలో ఎనిమిది దేశాల్లో జనాభా తక్కువే.

తలసరి జీడీపి ప్రకారం అత్యంత సంపన్న దేశమైన లక్సెంబర్గ్‌లో జనాభా కేవలం 6.60 లక్షలు. దాని అనుకూలమన పన్నువిధానాల కారణంగా విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తోంది. ఈ చిన్నదేశం గణనీయమైన సంపద కారణంగా అక్కడి పౌరులకు ఉచిత విద్య, వైద్యం, రవాణా సదుపాయాలను అందిస్తున్నారు.

# సాగుకు సోలార్ విద్యుత్తు




- ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- 10వేల మె.వా ప్లాంట్ల ఏర్పాటు
- ఉత్పత్తికి ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. అంత కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది. ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దు తామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు, రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసాకేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులం దరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,. ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా 2లో




గురువారం అసెంబ్లీ ఎదుట టిడిపి సభ్యుల ఆందోళన దృశ్యం

### ఉద్యోగులు, మహిళా రక్షణ కోసం
# అసెంబ్లీ వద్ద టిడిపి సభ్యుల ఆందోళన
## చివరి రోజు సమావేశాలను బహిష్కరించిన టిడిపి

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నిరుద్యోగ సమస్యల పరిష్కారం, మహిళలకు రక్షణ కల్పించాలంటూ గురువారం తెలుగుదేశం ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు అసెంబ్లీ ఎదుట ఆందోళన చేసారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద వారు ఈ ఆందోళన చేసారు. ఉపాధి లేక నిరుద్యోగులు ఆకలికేకలు, రక్షణ లేక మహిళల ఆర్తనాదాలుఅంటూ వారు ప్లకార్డులు ప్రదర్శించారు. జాబ్ క్యాలెండరు హామీ ఏమైందని ప్రశ్నిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి వైకాంగ్రెస్‌పార్టీ రూపంలో పట్టిన శని నేటితో వదిలిపోతుం దన్నారు. గత అయిదేళ్లుగా చేసిన ప్రతి చట్టం రాష్ట్ర వినాశనం కోసమేనన్నారు. యాత్ర-2 సినిమా కోసం అసెంబ్లీని రెండుగంటలు వాయిదా వేయడం దారుణమన్నారు. నిరుద్యోగ సమస్య ఎపి లోనేఅత్యధికంగాఉందన్నారు. రాష్ట్రంలో >>2

# పొత్తు కుదిరినట్లేనా?





### ఢిల్లీలో బిజెపి అగ్రనేతలతో చర్చలు జరిపి వచ్చిన చంద్రబాబు
### పవన్ కూడా ఢిల్లీ పయనం!
### సీట్ల పంపకంపై తేలని లెక్కలు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ పరిణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీపై జనసేన, టిడిపి కలిసి పొత్తులో వెళ్లానకుంటున్నాయి. అయితే తమతో పాటు బిజెపి కుడా కలిసి వస్తే మరింత శక్తివంతంగా వైకాంగ్రెస్ ఢీకొన కలగవనే అభిప్రాయానికి ఆ పార్టీలు వచ్చాయి. ఈ క్రమంలో చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లారు అక్కడ అర్ధరాత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన అర్ధగంట పాటు కలుసుకున్నారు.


ఈ భేటీకి జనసేన నేత పవన్ మార్గం సుగమం చేసారంటున్నారు. బిజెపితో కలిసి వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలనే అభిప్రాయాన్ని నడ్డాకు వివరించారు. ఆ పార్టీ అడిగిన ఎంపి సీట్లు ఇస్తామని వారు ఆయనకు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనాలు తప్పించి ఏమీ జరిగిందనే వాస్తవం వెల్లడి కాలేదు. అయితే చంద్రబాబు పట్ల తీవ్ర వ్యతిరేకత్తో ఉన్న మోడీతో సంప్రదించి విషయం వెల్లడిస్తామని, త్వరలో మరో సారి భేటీ అవుదామని నడ్డా అన్నారంటున్నారు.

ఇదంతా బుధవారం జరిగిన విషయంకాగా చంద్రబాబు గురువారం సాయంత్రం వరకు టిడిపి పార్లమెంటు సభ్యులుతో అంతర్గత సమావేశమయ్యారు. ఒక దశలో ఆయన మనం జనసేనతో కలిసే ముందుకు వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించినట్లు సమాచారం.. ఈ క్రమంలో ఈ సాయంత్రం హైదారాబాద్ వచ్చిన చంద్రబాబు పవన్ కలుస్తారంటున్నారు. ఢిల్లీ అంశాలు విన్న తరువాత పవన్ బిజెపి నేతలతో సంప్రదింపులకు ఢిల్లీ వెళ్తారనే ప్రచారం జరుగుతుంది. ఇక బిజెపితో పొత్తుల చర్చలో ఎంపీ, ఎంఎల్ఏ సీట్లు విషయంలో అమిత్‌షా, నడ్డా భేటీ కాలేదంటున్నారు.

## వైఎస్ షర్మిలకు భద్రత పెంపు
### భద్రతా ప్రమాణాల మేరకే పెంచాం: జిల్లా ఎస్పీ

**కడప క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల అభ్యర్థన మేరకు రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల ప్రకారం ఆమెకు భద్రతను పెంచినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న 1 ప్లస్ 1 సెక్యూరిటీ నుంచి 2 ప్లస్ 2గా పెంచడం జరిగిందని ఎస్పీ ఒకప్రకటనలో తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధ >>2

## రాజ్యసభకు వైఎస్సార్సీ అభ్యర్థులు



సిఎం జగన్‌తో రాజ్యసభ అధికార పార్టీ అభ్యర్థులు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి అసెంబ్లీ నుంచి పోటీ చేసే పార్టీ రాజ్యసభ అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. సుదీర్ఘ కసరత్తు >>2

## నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ 2లో

### ఇచ్ఛాపురం నుంచి
# 'శంఖారావం'
### ప్రభుత్వం తీరుపై 11 నుంచి లోకేష్ పర్యటన
### రోజుకు 3 నియోజకవర్గాల్లో కేడర్‌తో సమావేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం పాలన తీరును ఖండిస్తూ 'యువగళం' చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11 నుంచి శంఖారావం పేరతోమరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి లోకేష్ పర్యటన సాగనుంది.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుందని పార్టీ అధిష్ఠానంపేర్కొంది. 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈయాత్ర సాగుతుందని తెలిపారు.. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని తెలిపారు.. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్య వంతం చేయటం, రానున్న ఎన్నికల్లో అధికారపార్టీ తీరుపై ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకువెళ్లి కేడర్‌తో సమావేశమవు >>2





గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆచార్య ప్రభుపాదజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి.ప్రస్తుత ప్రభుత్వంలో చివరి అసెంబ్లీ సమావేశాలుగా అభిప్రాయపడుతున్న ఈ సమావేశాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కీలకంగా సాగాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో చివరి రోజున ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పాటు 9 ప్రాధాన్యత్తో కూడిన బిల్లులను వాయిదా వేసారు.ఆఖరి రోజు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నిరుద్యోగ సమస్య,మహిళలకు భద్రతపై స్పీకరు తమ్మినేని సీతారామ్‌ను వాయిదా తీర్మానాన్ని కోరారు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించక పోవడంతో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి గందరగోళం చేసారు.ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలను కొద్ది సేపు వాయిదా వేసారు.ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు పూర్తి ప్రజా వ్యతిరేక విధానాల నశించాలంటూ నినాదాలు చేసారు.ఈ రోజు అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు అని వారు వ్యాఖ్యానించారు.సభ తిరిగి ప్రారంభమైన తరువాత అసెంబ్లీలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేసారన్నారు. మేం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. హామీలు నెరవేర్చని చంద్రబాబును వామ పక్షాలు ఎందుకు ప్రశ్నించలేదన్నారు.నిరుద్యోగభృతిపై చేతులెత్తేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. మేంచేసిన అప్పులతో సంక్షేమం పథకాలు అందించామన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎక్కడికి పోయాయి.గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఏ మంచి పనైనా జరిగిందా? అప్పులపై టిడిపి గ్లోబెల్స్ ప్రచారం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పోలిస్తే మేంచేసింది తక్కువేనన్నారు. సమావేశంలో ప్రైవేటు యూనివర్శిటీ సవరణ బిల్లుకి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఎన్నికల నేపథ్యంలో 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఏప్రిల్- జూలై వరకు నాలుగునెలలపాటు వ్యయానికి రూ.88,215 కోట్లు పద్దును అసెంబ్లీ ఆమోదానికి ప్రతిపాదించారు. దీనికి ఆమోదం తెలుపునుంది.ఆర్జేయేకూటి విశ్వవిద్యాలయం సవరణ బిల్లు. ఎపి అసైన్డ్ భూముల సవరణ బిల్లు, ప్రభుత్వ సేవలలో నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు,వేతన వ్యవస్థ, హేతు బద్ధీకరణ సవరణ బిల్లులకి సభలో ఆమోదం లభించింది.సమావేశం ప్రారంభ అధికార,విపక్షాల నాయకులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రత పెంపు

>> నల మేరకు భద్రత కల్పించడం జరిగింద న్నారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వారికి గన్‌మెన్లను కేటాయించాలని ఇంటలిజెన్స్ విభాగం వారు ఇచ్చే నివేదిక మేరకు గన్‌మెన్లను కేటాయించడం జరుగుతుందని వివరించారు. కాగా షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగంగానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్ర వ్యాప్తంగా పిసిసి అధ్యక్షురాలుహోదాలో పర్యటిస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రోటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకొని భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రత పెంచినట్లు ఎస్‌పి వెల్లడించారు.

# సాగుకు సోలార్ విద్యుత్తు

>> ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగా ఉండాలన్నారు.ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి ్పంచాలన్నారు.అదే విధంగా కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం చేపటి ్టన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.వ్యవసాయరంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ఎపి ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.పంటల సాగుకు పెట్టు ్బడిని పెట్టడంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది.ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల దా ్వరా పలు సదుపాయాలు అందుబాటులో కి తీసుకుని వచి ్చంది.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడి ్డ అనా ్నరు.ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈ విషయమై అధికారులు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో గాలి ఆధారితంగా విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశలోను చర్యలు ముందుకు సాగుతాయని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఉండాలన్నదనే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు.

# నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ భారత ప్రధాని నరేంద్రమోడీతో నేడు సమావేశం కానున్నారు.ఇందు కోసం సిఎం జగన్ గురువారం సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఈ రాత్రికి ఢిల్లీ జనపథ్‌లోని తన నివాసగృహంలో ఆయన బసచేస్తారు.పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులతో ఆయన సమావేశమవుతారు.రేపు అంట శుక్రవారం ఉదయం 10గంటల తరువాత ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకుంటారు.ఆ మేరకు ఆయనకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

ప్రధానితో భేటీలో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరిగతిన విడుదలకు ఆదేశాలు,పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం,కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాల పరిశీలన,2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు తెలంగాణా రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్, కేంద్రవాటా నుంచి ఏపీకి రావాల్సిన చెల్లింపులు. జాతీయ ఆహర భద్రతాచట్టంకింద ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కేటాయింపులు,ఎపీ కన్నా ఆర్థికంగా ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా. దీని వలన రాష్ట్రంలో 56లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం,విభజన సమయంలో ఇచ్చిన హామీలు,కొత్త జిల్లాలో ఏర్పాటవుతున్న వైద్యకళాశాలలు, ఎపీఎండీసీ కింద ఏర్పడే ఉక్కు ప్లాంట్‌కు ముడిఖనిజం ఇచ్చే విధంగా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరా శాఖ దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న రాయితీల పరిష్కారం తదితరంశాలపై సీఎం జగన్ చర్చించే అవకాశం ఉంది.



గురువారం పార్లమెంటు భవనంవద్ద ఎదురుపడిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## 'శంఖారావం'

>> తారు. 58 నెలలుగా ఉత్తరాంధ్రలో ప్రభుత్వ విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. శంఖారావం యాత్ర సందర్భంగా, వైఎస్సార్సీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైనకార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలకు లోకేష్ భరోసా కల్పిస్తారని తెలిపారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగకపోవటంతో ఆ ప్రాంత ప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజవర్గాల వారీగా పర్యటనలుచేస్తారని తెలిపారు.. శంఖారావం మొదటి మూడు రోజుల వివరాలు ఇలా ఉన్నాయి. 11న ఇచ్ఛాపురం, పలాస,టెకనకలి, 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస, 13న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

# ఓ వర్శిటీ కులపతిగా సిఎం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో ఓ యునివర్సిటీకి ముఖ్యమంత్రి చాన్సలర్‌గా వ్యవహరించేలా చట్టానికి సవరణలు చేశారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఛాన్సలర్‌గా సీఎం వ్యవహరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుకు బుధవారం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. యూనివర్సిటీలకు సాధారణంగా గవర్నర్లు

## చట్ట సవరణ చేసిన ప్రభుత్వం

కులపతులుగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అక్కడి గవర్నర్లు, ప్రభుత్వాలకూ మధ్య విబేధాలు తలెత్తడంతో అన్ని వర్సిటీలకు సిఎంలే ఛాన్సలర్లుగా ఉండేలా చట్టానికి సవరణలు చేశారు. ఏపీలో ట్రిపుల్ ఐటీల కోసం ఏర్పాటు చేసిన ఆర్‌జీయూకేటీకి ముఖ్యమంత్రి కులపతిగా ఉండేలా చట్టాన్ని సవరించారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 339257
2nd Prize Rs.7000/- 03094
3rd Prize Rs.3500/-
11402 15580 29715 30573 36710
49058 52581 57877 74384 91005
4th Prize Rs.200/-
0766 1431 1598 3354 4756 5263 5985
6570 7099 9047
5th Prize Rs.100/-
0802 1057 2559 3086 3586 3785 4994
5103 5860 5886
6th Prize Rs.50/-
0007 1302 3362 4750 6413 7549 8991
0049 1324 3511 4793 6480 7724 9082
0095 1476 3540 4922 6496 7905 9319
0210 1736 3652 4946 6536 7946 9446
0221 1789 3676 4983 6612 8007 9579
0253 1844 3823 5132 6740 8062 9702
0329 1865 3825 5194 6749 8075 9833
0353 1994 3957 5485 6869 8102 9837
0386 2451 3976 5632 6876 8216 9840
0472 2480 4156 5651 6934 8334 9896
0590 2773 4302 5821 6969 8594
0701 2932 4336 5848 7051 8628
0746 3053 4572 5959 7264 8641
0774 3101 4582 6105 7287 8690
1301 3159 4707 6115 7545 8841

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 123100
2nd Prize Rs.7000/- 27180
3rd Prize Rs.3500/-
10173 10481 20201 38952 39820
48370 52430 55735 70148 83800
4th Prize Rs.200/-
0538 2690 2756 2892 5099 5262 6245
6960 7115 7614
5th Prize Rs.100/-
0358 0385 0560 4198 5662 6904 8220
8373 9717 9923
6th Prize Rs.50/-
0021 1214 3064 4483 5594 7510 8627
0066 1254 3127 4592 5834 7586 8761
0265 1457 3187 4621 5845 7616 9263
0409 1471 3237 4623 5939 7633 9333
0425 1473 3247 4651 6125 7758 9356
0430 1551 3490 4677 6338 7795 9364
0441 1770 3524 4740 6427 7884 9557
0485 1878 3624 4779 6484 8009 9667
0791 2064 3786 4827 6515 8036 9962
0839 2366 3957 4834 6523 8047 9992
0862 2433 4032 4867 6768 8066
0963 2547 4036 5085 6804 8157
0971 2623 4074 5213 6974 8232
1164 2837 4115 5446 7057 8409
1168 2890 4182 5577 7082 8467

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 291581
2nd Prize Rs.7000/- 19553
3rd Prize Rs.3500/-
09018 21920 33878 43702 45229
56668 69161 79370 85849 95169
4th Prize Rs.200/-
0929 1154 1231 1451 2640 3028 5611
7340 9132 9815
5th Prize Rs.100/-
0179 0533 2052 4065 5696 6243 6409
6909 7128 9981
6th Prize Rs.50/-
0057 1090 2826 4606 6169 7268 8782
0068 1288 2928 4785 6202 7280 8867
0200 1359 3012 5025 6639 7281 9127
0266 1388 3314 5135 6655 7331 9271
0272 1450 3338 5159 6667 7421 9337
0423 1559 3599 5241 6690 7776 9381
0429 1667 3723 5489 6745 7921 9791
0448 2003 3743 5655 6769 7972 9861
0449 2131 3755 5656 6773 8012 9921
0613 2171 3780 5661 6873 8034 9973
0674 2387 3798 5684 6996 8158
0772 2545 3961 5693 7033 8292
0916 2579 4430 5848 7089 8294
1009 2695 4474 5992 7146 8655
1052 2766 4482 6033 7233 8713

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 973412
2nd Prize Rs.7000/- 94052
3rd Prize Rs.3500/-
10468 21241 23860 37455 37656
44396 55140 66757 78385 88508
4th Prize Rs.200/-
0971 3598 5100 5510 5744 5828 7002
7273 7843 8297
5th Prize Rs.100/-
0867 1173 2199 2287 3836 4047 4410
4760 4952 5060
6th Prize Rs.50/-
0164 1253 2516 3788 5639 7127 9066
0166 1265 2575 3844 5712 7388 9129
0217 1644 2667 3895 5781 7757 9181
0261 1758 2690 3941 5903 7762 9203
0274 1812 2865 4026 6047 7925 9238
0345 1836 3089 4175 6059 7937 9372
0584 1854 3176 4510 6127 7959 9392
0728 1915 3239 4559 6163 8007 9588
0862 1942 3271 4647 6307 8240 9818
0933 1978 3328 4946 6388 8253 9835
0964 2014 3385 5099 6600 8318
1048 2049 3479 5237 6690 8320
1102 2138 3513 5379 6831 8516
1127 2171 3523 5473 6967 8589
1149 2172 3785 5477 7085 9049

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 558776
2nd Prize Rs.7000/- 35514
3rd Prize Rs.3500/-
05625 18635 29905 38034 44750
71984 82866 93297 98101 98478
4th Prize Rs.200/-
3428 4192 4283 4577 4632 5315 5546
5615 6070 9723
5th Prize Rs.100/-
0230 0856 1210 1843 4049 6008 8210
8481 8724 9870
6th Prize Rs.50/-
0045 1900 3102 5104 6559 8116 9129
0205 1930 3326 5186 6634 8125 9339
0344 1958 3335 5245 6818 8183 9341
0434 1976 3382 5252 6857 8271 9377
0592 2376 3436 5435 6952 8387 9622
0878 2394 3717 5496 7044 8438 9638
0879 2419 3731 5565 7105 8466 9662
0886 2428 3803 5645 7186 8626 9761
0982 2615 3965 5664 7217 8642 9808
0994 2658 3985 5720 7307 8647 9845
1030 2675 4013 5870 7372 8735
1043 2844 4047 6073 7575 8838
1053 2856 4452 6370 7841 9019
1105 2892 4730 6407 7846 9032
1598 3061 4881 6439 8022 9070

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 479359
2nd Prize Rs.7000/- 32197
3rd Prize Rs.3500/-
41778 42897 45481 79534 87255
87903 89321 91206 94294 97164
4th Prize Rs.200/-
1116 3196 4637 4652 5536 5757 6375
6992 8339 8501
5th Prize Rs.100/-
1810 2028 2247 2827 3220 3497 4738
7479 7573 8696
6th Prize Rs.50/-
0019 2080 3802 5069 6100 7861 8782
0045 2254 3823 5076 6246 7915 8859
0068 2429 3907 5267 6248 7916 9043
0144 2545 4005 5334 6345 7960 9173
0761 2568 4020 5399 6490 8194 9287
0779 2579 4025 5485 6677 8266 9484
0794 2743 4079 5535 6791 8291 9490
0838 2861 4163 5711 6906 8568 9636
1109 2890 4175 5748 6961 8624 9705
1120 3155 4483 5810 6981 8634 9894
1142 3193 4563 5876 7196 8641
1145 3256 4643 5963 7338 8687
1367 3560 4833 6037 7492 8735
1627 3672 4916 6051 7611 8769
1961 3792 4950 6090 7679 8778

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 617187
2nd Prize Rs.7000/- 83497
3rd Prize Rs.3500/-
11576 16810 20415 53199 59183
63191 65018 72284 89684 96007
4th Prize Rs.200/-
0148 0197 0237 2208 2894 4102 4640
6453 8203 9718
5th Prize Rs.100/-
0088 0353 1320 2226 2584 7100 7647
7937 8584 8786
6th Prize Rs.50/-
0071 1916 2830 4217 5545 7056 8728
0089 1966 2862 4589 5681 7139 8859
0325 2080 2918 4647 5709 7314 9084
0461 2161 2934 4650 5710 7398 9217
0609 2239 2995 4696 5804 7534 9463
0728 2531 3103 4710 5807 7603 9643
0911 2544 3119 5083 6019 7623 9678
0979 2572 3192 5201 6023 7670 9759
1023 2618 3405 5223 6090 7893 9871
1286 2681 3552 5292 6322 7928 9994
1647 2686 3784 5331 6429 8338
1742 2690 4013 5377 6776 8350
1756 2716 4084 5387 6825 8560
1778 2765 4132 5471 6943 8704
1784 2780 4163 5540 7036 8725

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719133
2nd Prize Rs.7000/- 83972
3rd Prize Rs.3500/-
15620 15843 31582 35888 41973
43275 66302 66474 69142 84989
4th Prize Rs.200/-
0838 0917 1001 1373 1736 2881 3785
8236 9165 9958
5th Prize Rs.100/-
2138 4077 5367 6180 6268 6522 6654
6943 7256 9215
6th Prize Rs.50/-
0053 1289 3091 5113 6605 7976 9293
0226 1315 3122 5115 6652 8080 9385
0248 1413 3176 5126 6697 8227 9528
0438 1882 3262 5286 6837 8275 9533
0564 1915 3265 5479 6838 8276 9570
0605 2085 3385 5495 7217 8293 9637
0614 2096 3399 5543 7224 8446 9753
0794 2097 3603 5582 7345 8509 9785
0814 2270 3651 5661 7410 8595 9866
0852 2322 3969 5834 7443 8926 9910
1115 2359 4029 5862 7559 8939
1125 2453 4128 6080 7570 8944
1126 2526 4530 6220 7705 8958
1135 2884 4594 6350 7764 8994
1208 2943 4646 6441 7792 9282

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 833449
2nd Prize Rs.7000/- 43648
3rd Prize Rs.3500/-
21410 24214 27750 28672 37863
45869 50649 58547 60560 94219
4th Prize Rs.200/-
0303 0417 0565 2037 2824 4273 5964
7210 8731 8760
5th Prize Rs.100/-
0620 1997 2435 2741 3044 3230 3463
4473 5131 6870
6th Prize Rs.50/-
0339 2234 3402 4690 6406 8022 9448
0519 2296 3417 4722 6426 8176 9636
0567 2356 3471 4737 6452 8231 9790
0655 2496 3750 4746 6609 8357 9823
0778 2510 3819 4900 6882 8469 9884
0939 2511 3855 4923 7083 8568 9922
0957 2561 3880 5159 7094 8758 9926
1050 2585 3907 5307 7214 8836 9946
1116 2587 3999 5454 7465 8937 9985
1120 3105 4010 6014 7500 9044 9997
1232 3123 4181 6048 7565 9088
1444 3133 4403 6236 7593 9286
1582 3248 4515 6288 7631 9290
1967 3298 4630 6303 7794 9304
1988 3372 4663 6350 7918 9417

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 145678
2nd Prize Rs.7000/- 37461
3rd Prize Rs.3500/-
08979 11251 12774 15727 17412
26226 26334 28060 65663 90635
4th Prize Rs.200/-
2576 2966 3427 3768 4283 5006 5186
5534 6638 6919
5th Prize Rs.100/-
0426 1050 1117 2451 2503 3641 5488
6800 6922 8049
6th Prize Rs.50/-
0121 1593 2771 3851 5635 6749 8994
0357 1621 2800 4019 5669 6759 9442
0540 1622 2939 4021 5796 6860 9468
0678 1894 2991 4113 5799 7000 9727
0685 1925 2994 4238 5981 7032 9768
0699 1974 3072 4291 6054 7322 9789
0704 2291 3144 4382 6065 7347 9818
0820 2429 3237 4389 6067 7592 9864
0886 2504 3247 4658 6108 7896 9976
0989 2561 3280 5088 6128 8217 9992
1049 2572 3316 5136 6179 8513
1062 2591 3387 5288 6243 8680
1146 2597 3409 5390 6323 8705
1389 2675 3614 5514 6389 8770
1502 2761 3804 5618 6510 8958

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 436941
2nd Prize Rs.7000/- 71312
3rd Prize Rs.3500/-
14461 14769 25331 25799 36364
47663 58297 69513 82529 93287
4th Prize Rs.200/-
0742 1120 4425 5424 5707 5896 6880
7078 7429 8962
5th Prize Rs.100/-
3006 3209 3426 3729 3839 6105 6106
6640 6680 9252
6th Prize Rs.50/-
0338 1755 3268 4893 6153 7369 8944
0369 2012 3270 4918 6198 7372 9024
0417 2072 3394 4925 6215 7425 9110
0504 2079 3408 4981 6279 7555 9180
0602 2222 3573 5101 6410 7564 9402
0651 2247 3620 5334 6441 7726 9433
0715 2292 3899 5363 6535 7776 9580
0757 2333 4117 5402 6677 7864 9648
0967 2380 4126 5446 6845 8064 9718
0972 2428 4398 5632 7062 8144 9780
1219 2521 4581 5674 7160 8279
1263 2866 4661 5683 7185 8392
1609 2869 4670 5774 7215 8559
1640 2878 4780 5847 7247 8878
1753 2922 4880 5900 7259 8910

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 824783
2nd Prize Rs.7000/- 79975
3rd Prize Rs.3500/-
13473 24388 35598 46400 46823
57797 68885 79450 81655 92407
4th Prize Rs.200/-
0256 1499 3759 3962 4945 5344 5883
6431 7871 8938
5th Prize Rs.100/-
0160 0408 2426 3725 5426 6135 6424
8914 9036 9875
6th Prize Rs.50/-
0067 1796 3593 4767 5728 7547 9190
0163 1811 3686 4795 5812 7624 9208
0214 1921 3755 4901 5974 7673 9209
0814 1939 3848 5176 6302 7682 9376
0827 2238 3959 5251 6349 8099 9414
1169 2281 4179 5342 6507 8241 9546
1268 2351 4192 5345 6582 8245 9647
1276 2446 4235 5351 6725 8386 9707
1417 2541 4344 5442 6759 8401 9740
1639 2583 4449 5457 6848 8571 9764
1647 2673 4530 5565 6883 8620
1674 2724 4554 5625 6947 8671
1687 3051 4568 5641 7072 8817
1712 3285 4576 5648 7131 8940
1737 3543 4638 5710 7465 9019

## రాష్ట్రంలో టిడిపి- జనసేన- బిజెపి పొత్తుల పంచాయితీ

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి -జనసేన- బిజెపి సీట్ల సర్దుబాటు అంశం కీలకదశకు చేరుకుంది. నిన్న బిజెపి పెద్దలతో చంద్రబాబు జరిపిన చర్చల ప్రతిపాదనలను ఆపార్టీ నేతలు పవన్ కల్యాణ్ ముందు ఉంచే అవకాశం ఉంది.పొత్తులో భాగంగా బిజెపికి,జనసేనకు కలిపి తాను 30 అసెంబ్లీ సీట్లు,6 పార్లమెంటు సీట్లు ఇవ్వగలనని కమలనాథులకు చంద్రబాబు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనం,బిజెపి రాష్ట్రచీఫ్ పురందేశ్వరి ఈ విషయం తమకు తెలియనట్లు వ్యాఖ్యానించారు.మాజీ సుజనా చౌదరి పొత్తు ఒక్క పట్టాన తెలే అంశం కాదని పరోక్షంగా స్పష్టం చేసారు.ఈ ప్రతిపాదనలపైనే పవన్ కల్యాణ్‌తో బిజెపి హైకమాండ్ చర్చించే అవకాశం ఉంది.

# సభ్యుల ఆందోళన

>> నిరుద్యోగం, మహిళల భద్రత ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. 27వేల ఖాళీలతో మెగా డిఎస్సీ ఇస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు.కౌరవ సభను మళ్లీ గౌరవ సభగా మారుస్తామని చెప్పారు.శాసనసభను సైతం గత అయిదేళ్లుగా వైఎస్సార్సీ కార్యాలయంగా నడిపారన్నారు.భారతీయ జనతా పార్టీ కాళ్లపై పడటం, మొక్కడం వైఎస్సార్సీ సంస్కృతి అన్నారు. తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అచ్చెన్నాయుడు అన్నారు. అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగనే అలా చేస్తారంటూ దుయ్యబట్టారు.వైకాంగ్రెస్ చంద్రబాబు,అమిత్‌షాలపై పెట్టిన ఫేక్‌పోస్టులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపు మేరకే తమ అధినేత చంద్రబాబు ఢిల్లీ వెళ్లారని స్పష్టం చేసారు. చంద్రబాబు దేనిపైన ఏకపక్ష నిర్ణయం తీసుకోరన్నారు. అక్కడి పరిణామాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా,అది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనన్నారు. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అసెంబ్లీ చివరిరోజు సమావేశాలను బ్లాక్‌డేగా అభివర్ణించారు. అందుకే బహిష్కరించామన్నారు.

# వైఎస్సార్సీ అభ్యర్థులు

>> అనంతరం సిఎం జగన్ వీరిని ఎంపిక చేసారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డిలను రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులుగా వైకాంగ్రెస్‌పార్టీ అధికారికంగా వెల్లడించింది.ఈ నెల 27న రాజ్యసభ ఎంపీలకు పోలింగ్ జరుగుతుంది. నేటి నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తారు.ఇక రాజ్యసభకు అభ్యర్థులుగా ఎన్నికయిన ముగ్గురు వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు.మేడా రఘునాథ్ రెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.వారు గురువారం మధ్యాహ్నం జగన్‌ను కలుసుకుని తమను అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ముగ్గురు విజయం ఖాయమని సిఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభలో ప్రస్తుతంఉన్న సంఖ్యాబలంతో మూడుస్థానాలను అధికార వైఎస్సార్సీ గెలుచుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా భంగపాటు తప్పదు అన్నారు. రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయింది.నేటి నుంచి నామినేషన్‌ను స్వీకరిస్తారు. వీటిని అసెంబ్లీ కార్యదర్శికి అందించాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీలో అధికారికంగా వైకాంగ్రెస్‌కు 151,తెలుగుదేశంకు 22,జనసేనకు1,ఖాళీగా 1 ఉన్నాయి.

# కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్

**విజయవాడ,ఫి బ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ లభించింది.అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ..25వేల పూచీకత్తుతో రెండూ ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పిఎస్‌లో హాజరు కావాలని స్పష్టంచేసింది. కేసుగురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను హైకోర్టు ఆదేశించింది.2018 అక్టోబర్25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న నేటి సీఎం జగన్‌పై దాడికేసులో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు,దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైలులోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉంచడం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది,ఇక ఇప్పుడు కోడి కత్తి శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## సిఎం పాలనలో దేవాదాయ, ధర్మాదాయ శాఖలో

# విప్లవాత్మక మార్పులు

## ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఫి బ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దేవదాయ,ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వచ్చారు.,ఇవి దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రికొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు.వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.గడిచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని,అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు.ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం భాదాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు.శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు.విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞ ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు.2018 వరకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్యాల సౌకర్యం ఉండేదని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేధ్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 09-02-2024, శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**పుష్య మాసం, ఉత్తరాయనం**
**హేమంత ఋతువు, బహుళపక్షం**
**చతుర్దశి** ఉ.8.03, అమావాస్య తె.4.28
శ్రవణం రా.11.28, వ.రా.2.59- తె.4.24
దు.ఉ.9.04-9.50
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన డాక్యుమెంట్స్ వస్తువులు భద్రపరిచే విషయంలో మెళకువలు అవసరం.

**వృషభం :** నూతనమైన స్థలం లేక గృహం కొనుగోలు దాదాపుగా ఖాయమవుతుంది.

**మిథునం :** వాయిదా చెల్లింపులను క్రమపద్ధతిలో సక్రమంగా చెల్లించగలుగుతారు.

**కర్కాటకం :** కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరు. నూతన ఋణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం :** వృత్తి ఉద్యోగాల పరంగా అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు.

**కన్య :** ప్రణాళికలను అమలు చేయడంలో పూర్తి స్థాయి విజయాన్ని సాధిస్తారు.

**తుల :** విదేశాలకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడతాయి. ఆదాయపరంగా లోటు ఉండదు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులు మీకు అండగా నిలుస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది.

**ధనుస్సు :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు మాత్రం ఏర్పడవు.

**మకరం :** వెన్ను నొప్పి బాధించే సూచనలున్నాయి. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తారు.

**కుంభం :** సంతాన క్షేమము మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొత్తకొత్త ఆలోచనలు చేస్తారు.

**మీనం :** ఆదాయానికిచ్చిన ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఇవ్వరు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాస్వామ్య వ్యతిరేక చీకటి జిఓలు

- సినిమా కోసం సభ వాయిదా సిగ్గుచేటు
- అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ తంతు అపహాస్యం
- ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ
- టిడిపి సభ్యుల ధ్వజం
- అసెంబ్లీ ఆవరణలో పలు జిఓల నకళ్లు దహనం



ఉదయం 9.10 గంటల సమయంలో కూడ అధికార పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాలేదని చెబుతున్న అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేవలం సినిమా కోసం సభను వాయిదా వేయటం సరైన పద్ధతికాదని నిరసిస్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం శాసను సభను బహిష్కరించారు.. వైకాపాప్రభుత్వం అయిదేళ్లలో తీసుకొచ్చిన జీవోలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోలంటూ దుయ్యబట్టారు, ఈసందర్భంగా ప్రభుత్వం చేసిన పలు జీవో నకళ్లను అసెంబ్లీ ప్రాంగణంలో టిడిపి సభ్యులు దహనం చేశారు.. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పి,. చివరకు సరిపడా సభ్యుల కోరం లేక సభను వాయిదా వేశారని అన్నారు. యాత్ర 2 సినిమా కోసం శాసనసభను వాయిదా వేయించటం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాలను, బడ్జెట్ తతంగాన్ని వైకాపా ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. ఉదయం టిడిపి చేసిన నిరసనలో ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు బట్టామన్నారు. శాసన సభ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందనిచెప్పారని, కానీ 9.15 వరకు సభలో కోరం లేకపోవటంతో సభను వాయిదా వేశారన్నారు. నేడుయాత్ర2 సినిమా విడుదల అవుతోందని చెప్పి, జగన్‌రెడ్డి కోరిక మేరకు స్పీకర్ సభను వాయిదా వేశారన్నారు. తిరిగి 11 గంటల వరకు సభను సమావేశ పర్చలేదన్నారు. అందుకే టిడిపి శాసన సభాపక్షం ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ సభ్యులందరం బయటకు రావటం జరిగిందని తెలిపారు. పేదల బతుకులు బాగు చేయటం గురించి, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల గురించి, మహిళలు, యువత, రైతుల సంక్షేమం గురించి ఒక్కచట్టం కూడ ఈ ప్రభుత్వం తీసుకురాలేదన్నారు. అందుకే బడ్జెట్ సమాశాల చివరి రోజున ఈప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చీకటి జీవోల కాపీలను దహనం చేశామని తెలిపారు.

ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ: టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు.

బూతులు తిట్టటం, దాడులు చేయటం, మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరచటం, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కటం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శానసభను వైకాపా ప్రభుత్వం నిలిపిందని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచినేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలోగానీ, విభజనానంతర రాష్ట్రంలో కానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తయితే, 4ఏళ్ల 10 నెలల జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తని అన్నారు. జగన్ పాలనలో శాససభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్‌డేస్ అనేచెప్పాలన్నారు. నిండు సభ సాక్షిగా వైకాపా సభ్యులతో ప్రతిపక్ష సభ్యులపై దాడులుచేయించిందన్నారు. ఈసభలోనే , వైకాపా ఎమ్మెల్యేలు మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరిచుకుపడ్డారన్నారు.. ఈసభలోనే ప్రజస్వామ్యంలో అధికారపక్షానికి, ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్ష సభ్యులు నోరెతనతకుండా వారి గొంతులు నొక్కే సింద న్నా రు.. ఈసభలోనే మహిళ ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చిందన్నారు. ఇలాంటి అనేక దుశ్చర్యలకు ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈసభలో చేసిన అనేక ప్రజావ్యతిరేక చట్టాలకు సంబంధించిన జీవోలను తగలబెట్టామన్నారు. జీఓనెంబర్లు 2430, 217, 159, 98, 99, 96, 22, 464, 90, 512కు సంబంధించి కాపీలను దహనం చేశామన్నారు. ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 240కు పైగా తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర శాసనసభను జగన్‌రెడ్డి కౌరవ సభగా మార్చారని నిలదీశారు.. చంద్రబాబు -పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో గౌరవసభగా మారాకే తిరిగి టిడిపి సభ్యులందరం, సభలో అడుగుపెడతామని రామానాయుడు పేర్కొన్నారు వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయి: ఎమ్మెల్యే డోలా

**బాలవీరాంజనేయస్వామి:** తెలుగు మహిళల్ని కించపరిచి, వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని రోడ్డున పడేసిన ఈ శాసనసభ కార్యకలాపాలు నేటితో ముగిశాయని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి అన్నారు.. సభలోనిసభ్యులపై చరిత్రలో మొదటిసారి భౌతిక దాడులు జరిగాయన్నారు.. ఈసభలోనే స్పీకర్‌కు మైక్ ఇవ్వకుండా సభానిర్వహణకు స్పీకర్‌కు అధికారం లేకుండా చేసిందన్నారు.

ఈసభలోనే చివరకు కోరం లేక ఆలస్యంగా సభ ప్రారంభమైంది కూడ ఇక్కడే అన్నారు. సభకు రాకుండా వైకాపా సభ్యులు సినిమాలకు వెళ్లటాన్ని ఏమనాలి? అని నిలదీశారు.. ప్రజల బాధలు, రాష్ట్ర సమస్యల కంటే ఈసీఎంకు ,వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయని అన్నారు.

## రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు: ఎంపి సిఎం రమేష్

- టిడిపి, బిజెపి పొత్తుపై సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి :**కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో టీడీపీ అధినేత చంద్రబాబు భేటీ కావడంతో ఏపీ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. పాత మిత్రులు మళ్లీ ఒకటి కాబోతున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ స్పందిస్తూ. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అన్నారు. త్వరలోనే ఏపీలో పొత్తులపై పూర్తి క్లారిటీ వస్తుందని చెప్పారు. అమిత్ షాను తాను కలిసినప్పుడు కూడా ఏపీ రాజకీయాలు చర్చకు వచ్చాయని సీఎం రమేశ్ తెలిపారు. ఏపీలో సీఎం జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఏపీకి మేలు జరగాలంటే. బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలకు మేలు చేసే చట్టాలు చేసేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ మద్దతుగా నిలిచందని మోదీ ప్రభుత్వం మంచి పనులు చేసిందని,పార్టీ ఆదేశిస్తే లోక్ సభ కు పోటీ చేసేందుకు తాను సిద్ధమని చెప్పారు.

## సమస్యకు సమ్మె పరిష్కారం కాదు : హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం, అనుబంధ పిటిషన్లపై అతికించేందుకు తెచ్చిన రూ.20 వెల్ఫేర్ స్టాంప్, తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మె చేయడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని, న్యాయస్థానాల్లో పోరాడాలని వ్యాఖ్యానించింది. సమ్మె విరమింపజేసేందుకు ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ను ప్రశ్నించింది. చర్చలు జరిపి సమ్మె విరమింపచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అప్పటికి విరమించకపోతే సంబంధిత న్యాయవాదులపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంది. సమ్మె పేరుతో వ్యవస్థను స్తంభింపజేయడం సరికాదంది. వ్యవస్థను నడిపించాల్సిన బాధ్యత తమపై ఉందని. వ్యాఖ్యానించింది. టైటిలింగ్ చట్టం విషయంలో న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడుతూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులిచ్చామని గుర్తుచేసింది. వివరాలతో కౌంటర్ వేసేందుకు విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు విధులు బహిష్కరించడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్లు విధులకు దూరంగా ఉండాలంటూ తీర్మానం చేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది తాండవ యోగేశ్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో వాదనలు వినిపిస్తూ నాలుగు నెలలుగా దిగువ కోర్టుల్లో న్యాయవాదులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. వివిధ కోర్టుల్లో 8.64లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని. సమ్మె వల్ల కొంతమంది న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గుదవుతన్నారని తెలిపారు. ధర్మాసనం స్పందిసూనత సమ్మెను విరమింపచేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ తరపు న్యాయవాది జి వెంకటరెడ్డిని ప్రశ్నించింది. పలుమార్లు సర్క్యులర్ పంపి సమ్మెను విరమించాలని కోరినట్లు ఆయన బదులిచ్చారు. చర్చలు జరపగా ఏకాభిప్రాయం కుదరలేదన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున న్యాయవాది కుంచెం మహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ. సమ్మె విరమించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఏపీ బార్ కౌన్సిల్‌పై ఉందని. అక్కడ చర్యలు తీసుకోకపోతే తాము తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది (జీపీ) మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిసూనత రూ.20 వెల్ఫేర్ స్టాంప్ విషయంలో ప్రభుత్వం చట్ట సవరణ చేసి జీవో ఇచ్చిందని తెలిపారు. టైటిలింగ్ యాక్ట వ్యవహారం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు.

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడంపై వ్యాజ్యం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :**తమ పార్టీ దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యూలర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజమండ్రికి చెందిన ఎం శ్రీనివాస్ బుధవారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈసీ కార్యదర్శి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ అధ్యక్ష/కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. గురువారం హైకోర్టు ఈ వ్యాజ్యంపై విచారణ జరపనుంది. గాజు గ్లాసును ఫ్రీ సింబల్‌గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాసునత చేశానని పిటిషనర్ పేర్కొన్నారు. దానిని పట్టించుకోకుండా జనసేనకు పార్టీ గుర్తు కేటాయిస్తూ 2023 ఆగస్టు 18, ఈ ఏడాది జనవరి 24న ఈసీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తమ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించేలా ఆదేశించాలని కోరారు.

## తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:**స్పీకరు తమ్మినేని సీతారామ్ జన్మదిన శుభాకాంక్షలను సీఎం జగన్ స్వయంగా తెలిపారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని సీఎం జగన్ స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు. శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు విపక్షనేత అచ్చెన్నాయుడు, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మంత్రులు ఆర్కే రోజా,ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ఉషాశ్రీచరణ్,జోగి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## సమాచార కమిషనర్లు, లోకాయుక్త పోస్టులపై రాని స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖాళీగా ఉన్న మూడు సమాచార కమిషనర్లు పోస్టులు,ఉపలోకాయుత పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం నిర్దేశించిన సమావేశంపై ఒక స్పష్టత రాలేదు.ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగాల్సివుండగా ఎంపిక కమిటీలో ఉన్న సీఎం జగన్‌గాని,విపక్షనేత చంద్రబాబుగాని ఈ సమావేశానికి హాజరుకాలేదు.నిర్దేశిత కమిటీ సమావేశాలకు రావాలంటూ పంపిన లేఖ తనకు ఒక రోజు ముందు మాత్రము అందిందని, ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల్లో బీజీగా ఉన్నందున ఈ సమావేశాలకు రాలేనని చంద్రబాబు నిర్దేశిత ఎంపిక కమిటీకి స్పష్టం చేసారు.సాధారణ పరిపాలనశాఖకు ఆయన లేఖ పంపారు..కనీసం రెండు వారాల ముందు సమాచారం ఇస్తేనే అర్ధవంతమైన చర్చలకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

# 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం

## దేవాలయం లాంటి అసెంబ్లిని పార్టీ కార్యాలయంగా మార్చేశారు

## టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే వైఎస్సార్సీ సోషల్‌మీడియా ఆట కట్టిస్తాం

అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు




గురువారం ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ప్లకార్డులతో పాదయాత్రగా సభకు వస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ ఎమ్మెల్యేలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** శాసన సభలో బడ్జెట్ సమావేశాల చివరి రోజైన గురువారం ఉభయ సభలకు వెళ్లే ముందు సచివాలయ అగ్నిమాపక కేంద్రం వద్ద తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.. నిరసనలో భాగంగా 'ఉపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు', 'రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు', 'అసమర్థ సిఎం : అధోగతి పాలైన రాష్ట్రం' అని పేర్కొంటూ బ్యానర్లు, ప్లకార్డులతో పాదయాత్రగా అసెంబ్లీ హాలులోకి చేరుకున్నారు. తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 5 ఏళ్లపాటు 5 కోట్ల ప్రజల తరపున ప్రధాన ప్రతిపక్షం విన్పించే గొంతుని జగన్‌రెడ్డి ప్రభుత్వం తొక్కేసిందన్నారు. మరో 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు.. రాష్ట్ర శాసన సభ అయిదు కోట్ల ప్రజలకు దేవాలయం వంటిదన్నారు. అలాంటి సభలో పాలకులు తీసుకునే ప్రతినిర్ణయం ప్రజలకు ఉపయోగపడలా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేయటానికి శాసనసభ వేదికగా, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కానీ పవిత్రమైన సభను జగన్‌రెడ్డి తన సొంత పార్టీ కార్యాలయంగా మార్చారన్నారు. వైకాపా ప్రభుత్వం , జగన్‌రెడ్డి తీసుకొచ్చిన ప్రతిచట్టం రాష్ట్ర వినాశనానికి పాటుపడిందన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడింది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రబుత్వం ఎంత అవసరమో, ప్రజల పక్షాన మాట్లాడటానికి ప్రతిపక్షం కూడ అంతే ముఖ్యమన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో శాసనసభలో ప్రతిపక్షం గొంతును దారుణంగా నొక్కేశారన్నారు.. ఇవాళ బడ్జెటన సమావేశాల్లో నాలుగో రోజు సభ నిర్వహణకు చివరి రోజని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటూ, వారి తరుఫున టిడిపి రోజుకో అంశంపై వాయిదా తీర్మానం ఇస్తుంటే మా గోడు అంటే ప్రజల గోడు పట్టించుకోకుండా ప్రభుత్వం దారుణాతి దారుణంగా టిడిపి సభ్యుల్ని సస్పెండన చేయటం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు సిఎం యువతకు అనేక హామీలిచ్చారని, అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ ప్రకటిస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు యువతకు అబద్ధాలు చెబుతున్నారన్నారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకం మరింత పెరిగింది

-'కోడికత్తి' శ్రీనుకు బెయిల్ మంజూరుపట్ల అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కోడికత్తి శ్రీనుకి బెయిల్ మంజూరు చేయటం నిజంగా అభినందనీయమని, చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం వ్యాఖ్యానించారు. శ్రీనివాస్‌కు బెయిల్ రావటంతో న్యాయవ్యవస్థపై ప్రజలకున్న గౌరవం మరింత పెరిగిందన్నారు. తొలినుంచీ జగన్‌రెడ్డి తన స్వార్ధానికి దళిత యువకుడు శ్రీనివాస్‌ను, అతని కుటుంబాన్ని బలిచేశాడని మేం చెబుతూనే ఉన్నామన్నారు. మూర్ఖుడైన జగన్‌రెడ్డి అన్యాయంగా దళితబిడ్డను జైల్లో మగ్గిపోయేలా చేశారన్నారు. కోడికత్తితో చంద్రబాబే తను పొడిపించాడని ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేశారన్నారు.. జగన్ కోరితేనే,, ఎన్ఐఏ కోడికత్తి కేసుపై విచారణ జరిపిందన్నారు.. తర్వాత ఆ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని తేల్చిందన్నారు. చట్టంలోని లొసుగుల్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి కోడికత్తి శ్రీనివాస్‌ను దారుణంగా జైల్లో మగ్గిపోయేలా చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం

## టిటిడి జెఇఒ సదాభార్గవి బదిలీ

- రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా నియామకం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిది:** తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి జెఇఒ (విద్య,వైద్యవిభాగాలు)సదాభార్గవి బదిలీ అనివార్యమైంది. ఆమె పదవి గత ఏడాది ఏడాదికాలం పొడిగింపు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడించింది. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (గురుకులాల) కార్యదర్శిగా నియమించారు. 2015 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన సదాభార్గవి టిటిడి జెఇఒగా 3సంవత్సరాలు 8నెలలుపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆమెను టిటిడిలో విద్య,వైద్యవిభాగాల జెఇఒగా తన పాలన అందరికీ ఆమోదయోగ్యంగా పనిచేసి ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకున్నారు. విద్యాసంస్థలకు ఏ గ్రేడ్ రావడం, మెరుగైన ఫలితాలు, విద్యార్థుల్లో మేథోశక్తి వెలికితీతకు ఎంతగానో ఆమె చేసిన కృషి అభినందనీయంగా మారింది. శుక్రవారం ఆమె టిటిడి జెఇఒ పోస్టు నుండి రిలీవ్ కానున్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు.

## 11న అయోధ్యకాండ 7వ విడత అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలోని నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఆదివారం ఉదయం 7వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 22నుండి 25వ సర్గవరకు నాలుగు సర్గాల్లో 155 శ్లోకాలు, యోగవాశిష్టం.ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్వీ వేదవిజ్ఞానపీఠం,ఎస్వి వేదవిశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## నామసంకీర్తన భగవంతునికి ప్రీతికరం

-విద్యాప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** మానవ జీవితం సమస్యల వలయమని, వీటి నుండి బయటపడాలంటే నవవిధ భక్తిమార్గాల్లో నామసంకీర్తనకు విశేష ప్రాధాన్యం ఉందని బెంగుళూరు కుక్కేసుబ్రమణ్య మఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామి ఉద్ఘాటించారు. శ్రీవారి పరమభక్తుడు, కర్నాటక సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలులో భాగంగా గురువారం తిరుమల ఆస్థానమండపంలో కార్యక్రమం జరిగింది. విద్యాప్రసన్నతీర్థస్వామి మంగళశాసనాలు అందిస్తూ భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమభక్తుడు పురందరదాసు అన్నారు. నేడు వేలాదిమందిభక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారన్నారు. కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యం గొప్పదన్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ 4.75లక్షల సంకీర్తనలు రచించడం దైవాంశ సంభూతుడు ,సాక్షాత్తు నారదస్వరూపులైన పురందరదాసుకే సాధ్యమైందన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం విద్యాప్రసన్నతీర్థస్వామిని దుశ్శాలువ, శ్రీవారి ప్రసాదంతో సన్మానించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. దాస సంకీర్తనలను భజనమండళ్ళ దాససాహిత్యకళాకారులు ఆలపించారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి మంత్రి చెల్లుబోయిన తులాభారం మొక్కు



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార,బిసి సంక్షేమశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గురువారం సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి తులాభారం మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం తిరుచానూరు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణకు తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ సూపరింటెండెంట్ వాణి, శేషగిరి అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న మంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆలయంలోపల తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి తిరుమలకు చేరుకున్నారు. నేటి తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## 5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్‌లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** వెనుకబడిన ఉత్తరాంధ్ర మన్యం జిల్లా పార్వతిపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు ముందడుగు పడింది. 419.47 కోట్లు నిధుల కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యసేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ గురువారం పార్వతిపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే ఏలూరు జిల్లాలో న్యూజివీడు ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 3.09 కోట్లు నిధులు కేటాయించింది. ఈ పనులకు కూడా టెండర్లు పిలిచింది. ఇదిలా ఉండగా నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో క్యాన్సర్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా వైద్య పరికరాలు అనుమతులు మంజూరు చేసింది.

వార్త

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పొంచి ఉన్న మంచినీటి సమస్య!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడతెగక పారుయేరు...' ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. బఱ్ఱెపోతే కానీ పాడిసంగతి తెలియదంటారు. అలాగే బావి ఎండిపోతేకానీ నీటి విలువ సంగతి తెలియదంటారు. వేసవి కాలం వస్తుందంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళనచెందడం సర్వసాధారణమైపోతున్నది.పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణ తోడుకావడంతో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం పడరానిపాట్లు పడకతప్పడం లేదు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దాదాపు ముప్పైఆరు రకాల రోగాలు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు మంచినీటి సమస్య దేశవ్యాప్తంగా తీవ్రంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అది సాధించాం, ఇది సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లోనే ఉన్నాం. అలాని మంచినీటి కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పడంలేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు పనిచేస్తున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధులు ఏమేరకు కింది స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనేకాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. బోరుబావులపై ఆధారపడాల్సిన పరిస్థితులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. యేటా తెలుగు రాష్ట్రాల్లోనే పరిశీలించినా వేలాదిబావులు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. భూగర్భజలాల వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. అదేస్థాయిలో నీటి వృధా పెరిగిపోతున్నది.ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచితవిద్యుత్ కూడా ఈ నీటివృధాను పెంచుతున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా 250ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపైఏదో నామ మాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిల్లో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భజలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బోరుబావులసంఖ్య యాభైయేళ్లలో 120 రెట్లు పెరిగి దాదాపు మూడు కోట్లకుపైగా బోరుబావులు చేరుకున్నాయి.ఇటీవల సన్నకారు,చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాటవాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే ఇది అనేక అనర్థాలకు దారితీస్తుంది.దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరగడం నీటినియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవసాక్ష్యాలుగా పేర్కొనవచ్చు.పంజాబ్‌లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం,కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు అనధికార అంచనాలే చెబుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో యేటా యాభైనాలుగు లక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేకప్రాంతాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో ప్రకటించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలోని 250 జిల్లాల్లో ఇనుము, 228 జిల్లాల్లో ఫ్లోరైడ్, 169 జిల్లాల్లో క్షారత, 39 జిల్లాల్లో భూగర్భజలాలు పాషాణ స్థాయికి అధికంగా ఉన్నాయని కేంద్రమే అంగీకరించింది. ముఖ్యంగారాజస్థాన్, గుజరాత్, కర్ణాటక పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంది. పాతాళం లోతులోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్‌కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచినీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నీటి వ్యాపారం కోట్లల్లోకి చేరుకున్నది. వేసవి వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారానికి అదుపు లేకుండాపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల, కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారుతున్నది. భూగర్భజల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. పాలకులు చిత్తశుద్ధితో నీటి దుర్వినియోగాన్ని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టాలి.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు, గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

# సామాన్యుడి విశ్వాసం నాయకుడికి ముఖ్యం

***కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు.అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచే రీతిలో ఒక్కొక్కప్పుడు ఓటు ఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు.తెలంగాణాలో అదేచేసి రేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండా వుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందేకాకుండా, గెలిచిన తర్వాత కూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా!***



రావులపాటి సీతారాం రావు

జార్ఖండ్ ఉదంతం మరో రాజకీయ డ్రామాకు తెరతీసింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించి అరెస్టు చేయటంతో, ఆయనకు రాజీనామా చేయక తప్పిందికాదు.ఆయన స్థానంలో జె.ఎంఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) చాంపై సోరెన్‌ను విశ్వాస పరీక్షలో నెగ్గి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. జంప్ జిలానీల రాజు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ ప్రక్రియలో తన ప్రజ్ఞాపాటవాలను మరోసారి ప్రదర్శించారు. ఈ విధమైన సిద్ధాంత మార్పిడి ఆయనకు ఎన్నోసారో చెప్పలేం! బిజెపికి ఆయన పరమ మిత్రుడు-పరమ శత్రువుగా, ఆయన అవసరాలూ, బిజెపి అవసరాలను బట్టి మారుతుంటారు! అధికార దాహం నితీష్ కుమార్ ప్రదర్శించిన ప్రతిసారీ కన్నార్పకుండా తన నిజాయితీని పదేపదే ప్రజలకు వివరిస్తూ,ఆవిధంగా చేయటం ఎంత అనివార్యమో తెలియజెప్పి తనను తానేసంతృప్తి పర్చుకుంటూ ప్రజలను సంతృప్తి పరిచాననుకుంటారు! 'ఛస్తే బిజెపి నితీష్‌తో జత కట్టదు అని అమిత్‌షా లాంటి వారు చెబుతూనేవుంటారు కానీ కావాల్సిన కార్యం ప్రతిసారి గంధర్వుల్లా-ఇరుపక్షలవారూ తీర్చుకుంటూనే వుంటారు. కొత్తపార్టీ పేరుతో విజయ్ అనే ప్రసిద్ధ నటుడు తమిళనాడులో రాజకీయాల్లోకి ప్రవేశిస్తాననిప్రకటన ఇవ్వటంతో 2026లో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికల హడావిడి అప్పుడే అక్కడ మొదలయింది. ఈ ప్రసిద్ధ నటుడు తాడో పేడో తేల్చుకునే ఉంటారా (రాజకీయాల్లో)తేల్చాల్సిన విషయం.నిస్సదేహంగా ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్‌ను బలహీనపర్చటానికి వేసిన ఎత్తుగడగానే భావించవచ్చు. కర్ణాటకలో లౌకిక సిద్ధాంతానికి చాలా సంవత్సరాలు కట్టుబడి అదృష్టవశాత్తు ప్రధానమంత్రిగా కొన్నాళ్లు వున్న దేవగౌడ ఇప్పుడు మోడీపంచన చేరటంతో కర్ణాటక రాజకీయాలు రంజును పుంజుకున్నాయి. వ్యక్తులూ, సిద్ధాంతాల కంటే 'అధికారం' ముఖ్యమన్న విషయం సర్వత్రా రాజకీయాల్లో అంటూజాఢ్యంలా ప్రబలింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజాస్వామ్యవాదులున్న పార్టీలే ఈ వలలో పడుతుంటే ఎవరైనా చేసేది చాలా తక్కువ అన్న భావన ఎవరికైనా కలగటం సహజం! కానీ ప్రజాస్వామ్యం బలహీనపడినా, ఏదోవిధంగా బలోపేతం చేయటం, లొసుగులు తొలగించటం తక్షణ కర్తవ్యంగా భావించినప్పుడే పక్కదేశాల ఒరవడిలోకి పోకుండా మనదేశం ప్రత్యేకతను నిలబెట్టుకొనే అవకాశం కోల్పోదు. రానున్న సార్వత్రిక ఎన్నికలు భారతదేశ ఎన్నికల చరిత్రలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయే అవకాశం వుందని చాలామంది భావిస్తున్నారు.దానికి కారణాలు అనేకమున్నా ముఖ్యంగా రెండు మూడు కొట్టొచ్చేట్లు కనపడుతున్నాయి. మతపరమైన విభజన అత్యంత స్పష్టంగా ఏర్పడుతుందేమోనన్నది ఒక ముఖ్యకారణంగా దేశ పరిస్థితుల మీద నిశిత పరిశీలన చేసేవారు భావిస్తున్నారు. రెండవది- ఉత్తర -దక్షిణ భాగాలుగా ఈ దేశం భౌగోళికంగా గుర్తించబడుతున్నప్పటికినీ, ఉత్తర ప్రాంతాల రాజకీయాలు దక్షిణ ప్రాంతాల రాజకీయాలలో కొట్టొచ్చే తేడాలు చోటు చేసుకొని ఎన్నికల ఫలితాలను ఆ విధంగా ప్రభావితం చేయొచ్చు అన్నది మరోకారణం.ఏక పార్టీ పాలన సంభవించి, స్వాతంత్య్రం తదుపరి కొన్నేళ్ల ఏకపక్ష పాలన పునరావృతం అవుతుందేమోనన్నది మరో కారణంగా పరిశీలకులకు




కనబడుతున్నది.అయితే అప్పటి కాలంనాటి పరిస్థితులకూ ఇప్పటి కాలంనాటి పరిస్థితులకూ పొంతన లేకపోగా,సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సిద్ధాంత పరంగా, వైవిధ్యాలు స్పష్టంగా కనపడుతున్నాయి.ఆలోచనాపరులు ఎక్కువయ్యారు. కానీ సామజిక బాధ్యతలను ఇంతకు మునుపు మాదిరి భుజాన వేసుకోవటం లేదు. సాంఘిక సంస్కర్తలు దేశంలో,రాష్ట్రాలలో జరుగుతున్న మార్పులు, ప్రభావాలూ, పరిణామాలు గమనిస్తున్నా సమాజం మీద ప్రభావం పడేంతగా మంచి చెడులు విశ్లేషించి మార్గదర్శకంగా నిలవటం లేదని ఒకఅభిప్రాయం. ఎన్నికలనేవి అయిదు సంవత్సరాల పాటు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజారంజకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలి! కానీ ఆ అయిదు సంవత్సరాల కాలాన్ని మరోఅయిదు సంవత్సరాల పాటు అధికారంలో వుండటానికి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం అంటూ ఊదరగొట్టూ, సంపదను సృష్టించకుండా అప్పుల మీదనే కాలక్షేపం చేస్తాం అన్నవిధానంతో కులమతాల పేరిట ప్రజలను విభజించి పాలించటం అనేది దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ పార్టీలకు అతీతంగా జరుగుతున్న తంతును ఎంతకాలం ప్రజలు సహించాలి? వెస్ట్ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఎన్.డి.ఏ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తారు.కానీ అదేపని ఆమెప్రభుత్వం కూడా చేస్తున్నదంటే ఒప్పుకోరు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే ఎన్.డి.ఏ తీవ్ర ఒత్తిడి ఇ.డి లాంటి సంస్థల వల్ల ఎదుర్కొంటున్నారు. ప్రధాన మంత్రే దానికికారణం అని బాహాటంగా విమర్శిస్తున్నారు. కానీ ఇండియా ప్రయోగ ఫలితాలుపొందటానికి సహకరించే దాఖలాలు చేతల ద్వారా వ్యక్తపర్చటం లేదు. మాయా మంత్ర జాలం యు.పిలోనే కాదు ఇతర రాష్ట్రాలలో(అంతకు మునుపు కొంత పట్టు ప్రదర్శించిన )కూడా కనుమరుగయింది. ఆమె మేనల్లుడు వారసుడని ప్రకటించినా పెద్దగా ప్రభావం కనబపడటంలేదు. ఒరిస్సాలోని నవీన్‌పట్నాయక్‌ఎప్పుడూ ఒంటరిగానే పోటీ చేస్తారు-గెలుస్తారు-జతకట్టే ఆలోచన లేదు- ఇకముందు కూడా వుండకపోవచ్చు! అయితే 'నొప్పింపక, తానొవ్వక' రీతిలోఒరిస్సాలో ప్రభుత్వాన్ని నడపటంలో విజయాన్ని సాధిస్తునేవున్నారు. బలాన్ని పెంచుకుంటున్న మోడీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆయన ప్రకటించినట్లుగానే 370 సీట్లపైనే బిజెపి గెల్చుకోవచ్చు! 400పైనే ఎన్‌డియే సాధించి విజయ దుందుభిమ్రోగించవచ్చు! కానీ దేశంలో సామరస్య పూరిత వాతావరణం క్రమేపీతగ్గిపోతున్నది ఎన్.డి.యే హర్షాతిరేకాలా మధ్య గమనంలోకి తీసుకోపోకపోవచ్చు! ప్రజలు మాత్రం చోవాలాగా తమను ఆకట్టుకున్న మోడీ ఎప్పుడు ఒకప్పుడు దేశాన్ని, ప్రజలనూ సంఘటిత ధోరణిలో ప్రగతిపథంలోకి తీసుకొని పోగలరని బలంగా నమ్ము తున్నారు.వారి ఆశలు అడియాసలుకాకుండా వుండాలంటే కనీసం మళ్లీ 2024లో కేంద్రప్రభుత్వ పీఠాన్ని అధిష్ఠించిన తర్వాతనైనా కొన్నాళ్లయినా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు,డీజిల్ లాంటి ఆయిల్ ధరలను అదుపులోకి తేవటం(ఎన్నికల కోసం చేసేవిధానం వదలేసి) సామరస్య మత వాతావరణాన్ని పెంపొందించటం చేయగలుగుతే పదిహేను ఏళ్లవున్నా,అంతకుమించి ఎన్ని సంవత్సరాలు పదవిలో వున్నా ఆమోదం సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా పేరున్నదని- చెప్పుకోవటం విదేశీ పర్యటనలకోసం ఎవరైనా చేయొచ్చు కనీసం పక్కనన్న దేశాల స్వచ్ఛంద సహకారం లభ్యమయినప్పుడే దౌత్యపరంగా విజయాలు సాధించిన వారవుతాము! కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు.అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచేరీతిలో ఒక్కొక్కప్పుడు ఓటుఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు.తెలంగాణాలో అదేచేసిరేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండావుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందే కాకుండా, గెలిచిన తర్వాత గూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా! ●

# 'వాక్ స్వాతంత్య్రం' అంటే తిట్ల దండకమా?

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

సృష్టిలో ఏ జీవరాశికి లేనివరం మనిషికి ఉంది. అదే ఇతరులకు అర్థమయ్యే భాష.మాట్లాడే వరం. ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించకుండా మాట్లాడాలి.ఎదుటివారు అర్థం చేసుకోకుండా అదేపనిగా మాట్లాడుతూ, మొండివాదనకు దిగుతూ ఉంటేవారిపట్ల మౌనంవహించడం మంచిది.మౌనం కూడా భాషే.మౌనం అనేది ఎదుటి మనిషిపై నిరసనతెలిపే పదునైన ఆయుధం.కొన్నిసార్లు అనేకమాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌనవ్రతంతో కనుచూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు. మనిషి సమాజంలో బతుకుతున్నప్పుడు అనునిత్యం ఎదురయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించడం. ప్రియంగా సంభాషించడం నిజంగా కత్తిమీద సామే. ఇక్కడ ఈ ప్రస్తావన ఎందుకంటే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు మాటల విలువల గురించి ఒక సభలో చెప్పారు.శాసనసభల్లోనూ,బయటా ప్రజాజీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలని చెప్పారు. ఇప్పుడు ప్రతిచోటా అధికార,ప్రతిపక్షాల వారు మాట్లాడవలసిన విషయాన్ని వదిలేసి, అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగతదూషణలకు దిగుతున్నారని చెప్పారు.ఇది నిజంగా శోచనీయం. మన వెనుకటితరం ప్రజాప్రతినిధులు శాసనసభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు. గణాంక వివరాలతో, బలంగా తమ వాదన వినిపించేవారు. మాట్లాడవలసిన విషయంపై 'హోంవర్క్' చేసి సభకువచ్చేవారు. చెప్పవలసినవిషయాన్ని సూటిగా, స్పష్టంగా ఆసక్తిదాయకంగా చెప్పేవారు. వారిమాటల్లో పొదుపు అదుపు ఉండేది.విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగించడంఒక కళ.వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీదు' పొందారు.జనరంజకంగా ప్రసంగించేవారు.చట్టసభల్లో వారుమాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులోత, సరస సంభాషణలతో సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించేవారు. ఇప్పుడు శాసనసభలోనూ, బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలవుతుంది. ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి. చట్టసభల్లో కూడా నువ్వెంత? అంటే నువ్వెంత అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను తివ్వితీస్తూ దూషణ పర్వం మొదలైంది. చెప్పులు చూపిస్తూ ముఖ్యమంత్రిని నిందించే స్థాయికి యువ నాయకులు తయారయ్యారు. సభాగౌరవం, విలువలు దారుణంగా పడిపోయాయి. అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీ ముఖ్యమంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిదికాదు. ఆ సీటు గౌరవం కాపాడాలి. ఒకరిని చూసి మరొకరు రెచ్చిపోవడం మంచిదికాదు. నేడు మనం ఉన్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచిపోరాదు. ప్రతిమాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆ విషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా రచ్చరచ్చ అవుతుంది. సీనియర్ శాసనసభ సభ్యులు, మంత్రులు నూతనంగా ఎన్నికై శాసనసభ్యులుగా వచ్చిన వారికి తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడి ఇవ్వాలి. తిరిగి పూర్వ వైభవంతో మన శాసనసభలు, పార్టీ అంతర్గత సభలు, బహిరంగ సభలు గౌరవపదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో, పార్టీ సిద్ధాంతాల పూనికతో, అర్థవంతమైన విమర్శలతో పరిధి దాటకుండా వారి ప్రవర్తన ఉండాలి. సభల్లో మర్యాదక పూర్వకంగా ప్రవర్తించాలి. ●

# ప్రజావాక్కు



## ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు

**తల్లిదండ్రులు** అమృత హృదయులు. మన పుట్టుకకు తల్లిదండ్రులే సృష్టికర్తలు. వారు మనల్ని ఎంత చక్కగా సంరక్షించారో అంతకంటే ఎక్కువగా వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యంచేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. జన్మనిచ్చిన వారు ప్రత్యక్ష దైవాలు. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మన ధర్మం. వారు జీవించినంత కాలం కంటతడిపెట్టే పరిస్థితి కల్పించకూడదు. వారిని బాధపెట్టడం ఇంటికి అంత క్షేమం కాదు. మన జీవితం వారిచ్చిన భిక్షేనని మరవద్దు. మనం ఇలా జీవిస్తున్నామంటే అది వారి దయవల్లనే.ఇప్పుడు మనంఅనుభవిస్తున్న సిరిసంపదలు వారి పుణ్యఫలాలేనని గుర్తుంచుకోవాలి. వారి రుణం తీర్చుకోవడానికి ఈ జన్మ సరిపోదు. తల్లిదండ్రులను పుజ్యనీయులుగా చూడలేని వారు దైవారాధన చేయడం శుద్ధ దండగ.వృద్ధులు ఉన్న ఇల్లు వృద్ధి చెందును అన్న సూక్తిని మరవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి.కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.చలికాలాలు మనుషులను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి. అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. అంటే పరిస్థితి ఎలాతయారు అయిందో ఊహించుకోవచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.

-బి. మధుపాళి, బేతంచెర్ల

## ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు!

కొత్త ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్నిదుర్వినియోగం చేయడమే.

-ఎం. సాగర్, సిద్ధిపేట జిల్లా

## ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని, సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయి నుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలలా విస్తరించిపోయింది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద,అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈపరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫాను లాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్న స్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు. ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

## చరిత్ర సృష్టించిన బుమ్రా

**టీం ఇండియా** స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ క్రికెట్లో చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానాన్ని చేరుకోవడం యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తోంది. భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్లు కపిల్ దేవ్, జవగళ్ శ్రీనాథ్, జహీర్‌ఖాన్‌లకు కూడా అగ్రస్థానంఅందని ద్రాక్షలా మిగిలిపోయింది. బుమ్రా 881 పాయింట్లతో అగ్రస్థానం చేరుకొని ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించడం విశేషంగా చెప్పవచ్చు. టెస్ట్‌క్రికెట్ ప్రారంభం నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల ఫాస్ట్ బౌలర్లు తమ సత్తా చాటేవారు. స్వదేశంలో స్పిన్‌కు అనుకూలించే మైదానాలలో సైతంబుమ్రా విశేషంగారాణిస్తూవికెట్లు పడగొడుతున్నాడు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఉపాధి కల్పించడమే మంచిది

**అర్హులైన** నిరుద్యోగులకు వారి ప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండి తింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పని చేయకుండా ఫలితం ఆశించడం సరికాదు. ఆర్థికంగా కుంటుపడిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి కొత్త ప్రభుత్వం ప్రయత్నిస్తూనే నిరుద్యోగభృతిఇవ్వడం శుభపరిమాణం. ఉపాధి కల్పిస్తే వారికాళ్లపైవారేనిలబడతారు. ఖర్చులు తగ్గుతాయి.

-పి.నారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్లాస్టిక్‌తో పెరుగుతున్న కాలుష్యం



యోగి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ మానవాళిని వదిలివెళ్లడం లేదు.ఏదో ఒక రూపంలో అంటిపెట్టుకూనే ఉంటోంది. ఓ పక్క భయం, ఆందోళన ఉన్నప్పటికీ వాడకం తప్పడం లేదు. అత్యంత చౌక, సులువుగా జేబులోనో, చేతిలోనో మడత పెట్టుకోగలమన్న ఆలోచనతో ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ఎదురులేకుండాపోయింది. ఎటు చూసినా వ్యర్థ పదార్థాలతో కూడిన కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటి కారణంగా కాలువలు మూసుకుపోతున్నాయి. మురుగునీరు పారే అవకాశం లేక నిల్వ ఉండిపోయి దుర్వాసన తప్పడంలేదు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసి మళ్లీ ఆ పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. దీనివల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. చిన్నచిన్న కుప్పలు కొన్నాళ్లకు పెద్దవిగా మారి, కొన్నిచోట్ల కొండల మాదిరిగా తయారవుతున్నాయి. వాటిని ఎత్తి వేరే చోటికి తరలించే అవకాశం లేక ఎక్కడికక్కడ కాల్చే పని మొదలు పెట్టారు. పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వాస్తవానికి ప్లాస్టిక్ అద్భుత రసాయన మిశ్రమ పదార్థం. అందమైన వస్తువులు తయారు చేసే అవకాశం ఉంది. దీంతో అతివేగంగా ప్రచారంలోకి వచ్చేసింది. పాల ప్యాకెట్‌తో మొదలయ్యే రోజువారీ అనుబంధం జీవనవిధానంలో భాగమైపోయింది. విచక్షణ లేకుండా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడంవల్లపర్యావరణ సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. అనారోగ్యం చుట్టుముడుతుందని తెలిసినా వినియోగం నానాటికీ పెరుగుతోంది తప్ప తగ్గుతున్న ఆనవాళ్లు కనిపించడం లేదు. చివరికి కేన్సర్‌వంటి ప్రమాదం పొంచి ఉందన్న హెచ్చరికను కూడా పట్టించుకోవడం లేదు. మిగిలిపోయిన ఆహారాన్ని మూటకట్టి దాన్ని మరో ప్లాస్టిక్ కవర్లో ఉంచి ఎక్కడో ఓ చోట విసిరికొట్టి చేతులుదులుపుకుంటున్న సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. రహదారుల పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లు తిని మూగజీవులు వాటిని జీర్ణం చేసుకోలేక పడుతున్న ఇబ్బందులు కోకొల్లలు. భూగర్భజలాల సమస్య తీవ్రతరం అవుతుందని నిపుణులు చెబుతున్న మాట నీటి మూటగానే మిగిలిపోతోంది. ఓ పక్క ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదు. ప్లాస్టిక్ లేకపోతే కాలుష్యంలేదు.భూమిని రక్షించాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని వాడకాన్ని పరిమితం చేసి భూమిని ఎక్కువ ప్రేమించాలని, ఇంకా ఇలాంటి ఎన్నోనినాదాలు వినడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదు. మందులేనివ్యాధిగా వ్యాపితం అవుతున్న ప్లాస్టిక్ వినియోగాన్నివీలైనంతమేరకు తగ్గించవలసిన సమయం దగ్గరపడింది. మానవాళి మీదపడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గ్రహించకపోతే ముప్పు తప్పదు. మానవ జాతిని, వన్యప్రాణులు,



జలచరాలతో సహామొత్తం భూమిని ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ వైరస్‌ను అరికడితే తప్ప ఉపయోగం ఉండదు. ప్రపంచ సమస్యగా మారిన ఈప్లాస్టిక్ సహజంగా విచ్ఛిన్నం అయ్యే అవకాశాలు లేవు. నదులు, మహాసముద్ర తీరాలు కలుషితం అయిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యతపరంగా అత్యంత ఆందోళనకర పరిణామ అంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా యేటా బిలియన్ల కొద్దీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం యధేచ్ఛగా సాగుతోంది. పర్యావరణం దెబ్బతినడానికి ఇంతకన్నా మరో రుజువు అవసరం లేదన్నమాట అక్షర సత్యం. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం దేశంలో పది నుంచి పదిహేను వేలయూనిట్ల పాలిథిన్ ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు ఇది మూడు నుంచి నాలుగు లక్షల యూనిట్లకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవిష్యత్తుకు అరిష్ట సంకేతంగా మారినప్లాస్టిక్ వినియోగానికి చరమగీతం పాడకపోతే మానవాళి చివరి అంకానికి చేరక తప్పదు. అందుకే ప్రపంచదేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యకారక సమస్యలపైపోరాటం చేస్తున్నాయి. దీని వ్యర్థపదార్థాలు విష వాయువులు ఉత్పత్తికి దారితీయడాన్ని గమనించి నిషేధంవైపు దృష్టిపెట్టాయి. అయితే ఆధునిక నాగరికతలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గకపోగా పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. పాలిథిన్ కారణంగా ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టి సాధారణ జీవన విధానం తీసుకురావడం ప్రభుత్వాల వల్ల అయ్యేపనికాదు.ప్రజలే ముందుకు రావాలి. ప్లాస్టిక్ నివారణలో భాగం కావాలి. భూమిమీద ప్లాస్టిక్ ఎంతతగ్గితే సముద్రంలో అంత తక్కువగా చేరుతుంది. ఇందులో సందేహం ఇసుమంతయినా లేదు. ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే కనిపించిన ప్లాస్టిక్ వస్తువులు రానురానూ మారుమూల ప్రాంతాలమధ్య తిరుగాడుతూ ప్రజలను బానిసల మాదిరిగా చేశాయి. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌వ్యర్థాల ఉత్పత్తిలో తొలిమూడు స్థానాల్లో సింగపూర్, ఆస్ట్రేలియా, ఒమన్ దేశాలు ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే మనం కొంతదిగువన ఉన్నా,చుట్టూ ఉన్న పరిసరాలను చూస్తే సమస్య పెనుభూతంలా కనిపించకమానదు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని భావిస్తే ఉత్పత్తి తగ్గించాలి. అందుకు ప్రభుత్వాలు ధైర్యం చేయవు. దానికి కారణాలు అనేకం. ఇప్పటి ఆంక్షలు ప్లాస్టిక్ వినియోగానికి అడ్డువచ్చినట్టు కనిపిస్తాయే తప్ప ఆ పని చేయలేవు. చేష్టలుడిగి చూస్తున్న వ్యక్తులు, సంస్థలు,ప్రభుత్వాలు భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం వస్తుంది. ఎంతకాలమైనా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం ఆజ్ఞలు నీరుకారిపోతున్నాయి. ప్లాస్టిక్ వాడకం మీద విమర్శలు ఎదుర్కొంటున్న వేళ వాడిపారబోసిన వ్యర్థ పదార్థాలకు అర్థాన్ని, ప్రయోజనాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రరాష్ట్ర అధికారులు. ప్లాస్టిక్ రహదారుల నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న దశ కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ తరహా పనులు మొదలుపెట్టింది. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ తయారు చేయడం మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్లను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణహిత టైల్స్ తయారు చేస్తున్నట్లు సదరు సంస్థ ప్రకటించింది. చట్టం చేసినా ప్రయోజనం అంతంత మాత్రం. అవగాహన ఫలితం కూడా అంతే. దాని ప్రభావం అతిస్వల్పంగానే ఉంటోంది. అందరూ పూర్తి భాగస్వాములైతే తప్ప ప్రయోజనం ఉండదు. అయితే ప్లాస్టిక్ నిషేధం చుట్టూ రాజకీయ కాలుష్యం ఉన్నంతవరకూ ఈ పీడ పోదు. భయాందోళన కూడా పోదు. ప్లాస్టిక్ భూతం మానవాళిని మింగేసే పనిలో ఉంది. ఆదమరిస్తే అమాంతం నోట్లో వేసుకోడానికి, మింగేయడానికి సిద్ధంగా ఉంది. ●

# అంతరిక్షంలో సరికొత్త విప్లవం



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ అనుసంధానం

## • మరో శక్తిమంతమైన ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్ • కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం • 17న శ్రీహరికోటనుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మకమైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 17న కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఇండియన్ నేషనల్ శాటిలైట్ సిస్టం (ఇన్‌శాట్) సిరీస్‌లో ఇది ఎంతో శక్తివంతమైనదిగా భావిస్తున్నారు. ఇన్‌శాట్ సిరీస్‌లో భారత్ ఇప్పటిదాకా 23 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. అందులో కొన్ని కాలంతీరాయి. మరికొన్ని పనిచేస్తున్నాయి.

ప్రస్తుతం ఇన్‌శాట్ 3డి, ఇన్ శాట్ 3డిఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని రూపొందించారు. 2275 కిలోల బరువు ఉన్న ఈ ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ నెల 17న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఈ మేరకు గురువారం అధికారికంగా ప్రయోగ సమయాన్ని నిర్ధారించింది. 6 ఛానల్ ఇమేజర్, 19 ఛానల్ సౌండర్స్‌తో పాటు మెట్రోలాజికల్ పేలోడ్లు, కమ్యూనికేషన్ పేలోడ్లను ఈఉపగ్రహంలో పొందుపరిచారు.

వాతావరణ అంచనా, విపత్తుల హెచ్చరికల కోసం మాత్రమేకాకుండా భూమి మరియు సముద్ర ఉపరితల పర్యవేక్షణ కోసం ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యా లను పసిగట్టగల దిట్టగా ఇన్‌శాట్ 3డిఎస్‌ను పేర్కొంటున్నారు. ఎన్నో ఆధునిక శక్తివంతమైన పేలోడ్లను ఈ శాటిలైట్‌లో అమర్చారు. ఇప్పటికే ఉపగ్రహం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించబడి షార్‌ను చేరుకొని ఇక్కడ కొన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత రాకెట్‌లోని ఉష్ణకవచం మధ్య చేరిపోయింది. జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయబడి ప్రస్తుతం అనుసంధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికవద్ద ఈ 16వ జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి మరోసారి అంతరిక్ష ప్రయోగాలలో తమ సత్తా చాటాలని భారత శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలావుంటే ఈ రాకెట్ నిర్మాణంలో దేశంలోని పలు ప్రైవేటు కంపెనీలు కూడా భాగం పంచుకున్నట్లు తెలుస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (ఎంఒఇఎస్) ఈ మిషన్‌కు సహకారం అందిస్తోంది.



గురువారం న్యూఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీని పరామర్శించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్

# శరద్ పవార్ వర్గానికి కొత్త పేరు



## మూడు ఛాయిస్‌లలో ఒకటి ఎంపిక

**ముంబయి, ఫిబ్రవరి 8:** అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించడంతో శరద్‌పవార్ పార్టీ పేరు, గుర్తును కోల్పోయారు. దీంతో శరద్ పవార్ వర్గానికి ఇసి కొత్త పేరును ఖరారు చేసింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శరదచంద్రపవార్ అనే పేరుకు ఇసి ఆమోదం తెలిపింది. ఇకపై ఎన్నికల్లో ఎన్సీపి, శరద్ చంద్ర పవార్ పేరుతో పోటీ చేయనుంది. ఈ పేరుతోనే శరద్ పవార్ వర్గం మహారాష్ట్రలో ఫిబ్రవరి 27న జరిగే 6 రాజ్యసభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇసి సూచనల మేరకు మూడు పేర్లను శరద్‌పవార్ వర్గం అందచేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శరద్ చంద్రపవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్‌రావ్ పవార్, ఎన్‌సిపి , శరద్ పవార్ పేర్లను ప్రతిపాదించింది. వీటిలో మొదటి దానికే కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఇసి నిర్ణయంతో ఎన్నికల గుర్తు గడియారం కోల్పోయిన శరద్ పవార్ తమ వర్గానికి వెదురు చెట్టు కేటాయించాలని కోరారు. మరోవైపు, ఇసి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తోంది. గతేడాది జులైలో ఎన్సీపిలో చీలిక తీసుకొచ్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో ఎన్డీఎలో చేరి బాబాయి శరద్ పవార్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పార్టీపై పట్టుకోసం బాబాయి, అబ్బాయిలు ఇసిని ఆశ్రయించారు. దీంతో అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపి పేరు, గుర్తు కేటాయిస్తూ ఇసి సంచలన నిర్ణయం వెలువరించింది. మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారనే వారిదే అసలైన ఎన్సీపి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శరద్ పవార్ వర్గాన్ని మూడు పేర్లు సూచించాల్సిందిగా ఇసి కోరింది.



## లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట ఇండియా కూటమి క్లీన్‌స్వీప్! -ఇండియాటుడే సర్వే

**చెన్నై, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అంశాలపై దృష్టి సారించాయి. అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడయింది. 39 లోక్‌సభ స్థానాలకుగాను అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఎతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీయె కూటమికి 15శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావచ్చని తెలిపింది.

## చెన్నై వ్యాప్తంగా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**చెన్నై, ఫిబ్రవరి 8:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. నగరవ్యాప్తంగా ఐదు పాఠశాలలకు గురువారం బెదిరింపు ఇ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇంటికి పంపించి పాఠశాలలను మూసివేశారు. రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. గోపాలపురం, జేజేనగర్, ఆర్ఎ పురం, అన్నానగర్, పరిముణా ప్రాంతాల్లోని ఐదు ప్రముఖ పాఠశాలలకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఇ-మెయిల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆయా స్కూళ్లలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలుస్తోంది. ఘటనపై దర్యాప్తు చేపట్టామని, ఇ-మెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీని కనుగొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## గోవా స్పీకర్ మంచి మనసు ఇద్దరు పిల్లలకు ఇల్లు!

**పనాజీ, ఫిబ్రవరి 8:** గోవా అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవాడ్కర్ మంచి మనసును చాటుకున్నారు. ఇద్దరు అనాథ పిల్లల కోసం ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని మిరాజ్ తాలుకా అరాగ్ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు 2018లో తండ్రిని కోల్పోయారు. ఆ తర్వాత కొంతకాలానికే తల్లి కూడా మరణించింది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారింది. ప్రస్తుతం వారు తలదాచుకుంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరింది. తమకు కొత్త ఇంటిని నిర్మించి ఇవ్వాలని స్థానిక పంచాయతీలో అర్జీ పెట్టుకున్నారు. ఇది గోవా స్పీకర్ రమేశ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆ చిన్నారుల కోసం తన నియోజకవర్గంలో ఓ ఇంటిని సిద్ధం చేస్తున్నారు.

'శ్రమ్ ధామ్' పేరిట రమేశ్ గతంలోనే ఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణ గోవాలోని కెనకోనా నియోజకవర్గంలో నిరుపేదల కోసం ఈ కార్యక్రమంల కింద 20 ఇళ్ల నిర్మిస్తున్నారు. ఆ చిన్నారుల సమస్యను అరాగ్ పంచాయతీ ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. 'పేదలకు ఇళ్లు నిర్మించే ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనుకున్నా. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల సమస్య నా దృష్టికి వచ్చింది. వారికి సాయం చేయడం నా కర్తవ్యం' అని రమేశ్ అన్నారు.

# ప్రధాని మోడీ ఒబిసి కులంలో పుట్టలేదు




## రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 8:** ప్రధాని మోడీ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తాను ఒక ఒబిసిని అని చెప్పుకుంటారని పేర్కొన్న రాహుల్ గాంధీ అసలు ఆయన ఒబిసి కులంలోనే పుట్టలేదని పేర్కొనడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కులంవిషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిశాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ జనరల్ కేటగిరీ వర్గానికి చెందినవారని, ఒబిసి కాదని పేర్కొన్నారు. తాను ఒబిసి కులంలో పుట్టానని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఒడిశాలోని ఝార్సుగూడలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఒబిసి కేటగిరిలో పుట్టలేదని, గుజరాత్‌లోని తెలీ అనే కులంలో జన్మించారని తెలిపారు. అయితే తెలీ అనే కులం ఒబిసి కేటగిరిలో లేదని ఒసి కేటగిరిలో ఉందని రాహుల్ ఆరోపించారు. అయితే తెలీ కులాన్ని 2000 సంవత్సరంలో ఒసి నుంచి ఒబిసిలోకి మార్చుతూ అప్పటి బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒబిసిలో పుట్టలేదు కాబట్టే కులగణన చేయటంలేదని, కులగణనకు ప్రధాని మోడీ వ్యతిరేకం అని రాహుల్ గాంధీ తెలిపారు. నరేంద్ర మోడీ తన కులం గురించి ఎప్పుడూ అబద్ధాలే చెబుతారని ఆయన పుట్టింది తెలీ కులంలోఅని రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఇక మణిపూర్ నుంచి ముంబై వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర ప్రస్తుతం ఒడిశా నుంచి గురువారం చత్తీస్‌గఢ్ లోకి ప్రవేశించనుంది. ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ రాష్ట్రంలో రాహుల్‌గాంధీ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14వ తేదీన మణిపూర్ నుంచి ప్రారంభమైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఈ నెల 14న బలరాంపూర్‌లో యాత్ర కొనసాగనుంది.

# పాక్ ఎన్నికల్లో చెలరేగిన హింస



## బాంబు పేలుళ్లు, కాల్పుల్లో ఐదుగురు పోలీసులు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా.. ముష్కరులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్ లోనూ నేడు మరోసారి బాంబుపేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు.

పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా.. నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెంట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్ల తీవ్ర కలకలం సృష్టించాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. దేశవ్యాప్తంగా 90 వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్!**

ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసిపుచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటేసిన ఇమ్రాన్..**

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియి కథనాలు వెల్లడించాయి. కాగ.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

# లండన్ అంటేే భయపడుతున్న భారత్ సిఇఒలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** బ్రిటన్ రాజధాని లండన్‌లో పెరుగుతున్న నేరాలపై వ్యాపారలవేత్తలు హడలెత్తిపోతున్నారు. తమ విలువైన వస్తువులుచోరీకి గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలపై చర్చల వేళ పలువురు భారతీయ సిఇవోలు అక్కడ పరిస్థితులపై యుకె విదేశాంగ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రిటన్ షాడో విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో సమావేశమైనట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. ఈ భేటీలోలండన్‌లో జరుగుతున్న రోలెక్స్ వాచ్‌ల దొంగతనాలపై ఫిర్యాదుచేసినట్లు వెల్లడయింది. సమావేశాలు, వ్యాపారపనులకోసం లండన్‌కు వచ్చినప్పుడు తమవద్ద ఉండే ఖరీదైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు భారతీయ సిఇఒలు ఆరోపించారు. దీనిపై ఢిల్లీకి చెందిన సన్‌దేవ్ రీన్యూబుల్స్ కంపెనీ సిఇఒ దేవిన్ నారంగ్ మాట్లాడుతూ ఇటీవల లండన్ పర్యటకువెళ్లిన భారతీయ సిఇఒలలో చాలా మంది దోపిడీకి గురయ్యారు. వారి వద్ద ఉండే ఖరీదైన వాచ్‌లు, మొబైల్‌ఫోన్లు, ఇతర వస్తువులే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై లండన్ పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ఆందోళనకలిగించే విషయం. మాకు సౌకర్యంగా లేని ప్రాంతానికి ఎందుకు వెళ్లాలి? అని బ్రిటన్ ప్రభుత్వానికి మా ఆందోళన తెలియజేశామన్నారు. వీధుల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న నగరానికి వెళ్లాలని మనం కోరుకోం. ఇది మీకు సుఖంగా ఉండదు. మీరు ఢిల్లీలో ఎక్కడికైనా నడిచి వెళ్లవచ్చు. ఎటువంటి చోరీలు జరగవు అని దేవిన్ వ్యాఖ్యానించారు.

# భారత్-మయన్మార్ మధ్య ఇక యథేచ్ఛగా రాకపోకలు కుదరవు: అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పొరుగుదేశం మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలు పెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నాం'అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి.



ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటివీసాలేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరికట్టేందుకు సరిహద్దులో 1,643 కిలో మీటర్ల పొడవునా కంచను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల వెల్లడించారు. ఇప్పటికే మణిపూర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.



# 56 రాజ్యసభ ఎంపిస్థానాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజ్యసభలో ఖాళీ అయిన 58 స్థానాలకు నోటిఫికేషన్ విడుదలఅయింది. 15 రాష్ట్రాలపరిధిలో మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులుపదవీకాలం పూర్తికావడంతో బాటిని భర్తీచేసేందుకు నిర్ణయించింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 15వ తేదీ వరకూ దాఖలుచేసుకోవచ్చు. ఎన్నికల పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పదిస్థానాలు ఉత్తరప్రదేశ్; మహారాష్ట్రలో ఆరు, బీహార్‌లో ఆరు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలో ఐదేసి స్థానాలు, గుజరాత్; కర్ణాటకల్లో నాలుగేసి స్థానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఒడిశాల్లో మూడేసిస్థానాలు ఖాళీ అయ్యాయి. ఇక ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానం కూడా ఈసారి ఎన్నికలకు వెళుతోంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్; బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు ధర్మేంద్రప్రధాన్, అశ్విని వైష్ణవ్, భూపేందర్‌యాదవ్, పురుషోత్తం రూపాలా, మన్సుక్ మాండవీయ, డా.ఎల్ మురుగన్, రాజీవ్‌చంద్రశేఖర్ వంటిప్రముఖుల పదవీకాలం ఏప్రిల్‌నెలతో పూర్తవుతోంది. ఈస్థానాలన్నింటికీ కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. వీరుకాకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి మరికొందరు రిటైర్ అవుతుంటారు. రాష్ట్ర శాసనసభలనుంచి నేరుగా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్యేల ఓట్లు ఆధారంగా లెక్కిస్తారు. మొదటి రెండుప్రాధాన్యతల ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఒక అభ్యర్థికి తక్కువ ఓట్లు వేస్తే వాటిని తొలగిస్తారు. వాటి ఓట్లను ఆ ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యతలకు అనుగుణంగా బదలీచేస్తారు.

# నాకు స్ఫూర్తిప్రదాత మన్మోహన్‌జీ!

## పార్లమెంటులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కేంద్రం ఆనాటి పాలకుల పదేళ్ల కాలంపై విమర్శలు గుప్పిస్తే ప్రధానిమోడీ మాత్రం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన తనకు స్ఫూరి ప్రధాత అని మనకు మార్గదర్శకులుగా ఆయన చిరకాలం జీవించి ఉండాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కొన్ని గంటలకే ప్రధానిమోడీ మన్మోహన్‌ను ప్రశంసించడం ఆయన్ను ఆకాశానికెత్తేసినఅంశాలు ఇపుడు మోడీ వ్యూహం అంతుబట్టకుండా ఉంది. ఎన్డీయే,యుపీఎ ప్రభుత్వ దశాబ్దపాలనలను బేరీజువేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలంటూ ఎండగట్టిన ఎన్డీయే కూటమి ప్రధాని మోడీ ఆనాటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశంసించారు. ఆర్థికమంత్రిగాను, ప్రధానిగాను విశేషసేవలందించిన మన్మోహన్‌ను మెచ్చుకుం టూనే అమలులో లోపాలంటూ ఎన్డీయే ప్రభుత్వం ఎండగట్టింది.

అయితే గత హయాంలో నాయకత్వలోపమే ఎక్కువ ఉందని, ఒక ఆర్డినెన్స్ ప్రతులను చట్టసభలో చింపి వేస్తే పట్టించుకున్నవారులేరని ఆరోపించారు.

2013లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఆర్డినెన్స్ ప్రతు లను చించివేసి నిరసన ప్రకటించారు. శిక్షపడిన ఎంపిలు, ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేసేందుకే ఈ ఆర్డినెన్స్ ను తెచ్చారు.

# ఆర్థికవ్యవస్థను నిర్వీర్యంచేసిన యుపిఎ

## పార్లమెంటులో శ్వేతపత్రం విడుదలచేసిన ఎన్డీయే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశాన్ని యుపిఎ పాలించిన పదేళ్లకాలంలో ఆర్థికవ్యవస్థను నిరర్థకంగా మార్చివేసిందని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేసింది. ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలకారణంగా ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచిందని కేంద్రం 50 పేజీల శ్వేతపత్రంలో వివరించింది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రాథమిక సూత్రాలను అమలుపరచలేకపోయిందని విమర్శించింది. యుపిఎ పదేళ్లపాలన తీరుతెన్నులను ఎన్డీయే పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజువేస్తూ శ్వేతపత్రంలో గణాంకాలను పొందుపరిచింది. ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టిని నిర్వీర్యంచేసిందని, లోపభూయిష్ట విధానాలవల్లనే 2014లో అధికారంపోగొట్టుకున్నదని ఎన్డీయే తన శ్వేతపత్రంలో వెల్లడించింది.

సరళీకృత ఆర్థికవిధానాల మౌలికసూత్రాలను పూర్తిగా విస్మరించిందని, దీనివల్లఅంతేలేని అవినీతిపెరిగిందని కేంద్రం ధనుమాడింది. యుపిఎ హయాంలో రెండుసార్లు ప్రధానిగాపనిచేసిన మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తి అయిన రోజుననే ఎన్డీయే ఈ శ్వేతపత్రం విడుదలచేయడం రాజకీయ కోణం నుంచే ఈ వ్యూహం అమలుచేసిందని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రపంచస్థాయిలో ఆర్థిక వాతావరణం మెరుగు పడుతున్న తరుణంలో ఆర్థికవేత్తలు, ఆర్థికనిపుణులు ఎందరో ఉన్న తరుణంలో కూడా ఆర్థికవ్య వస్థను అస్తవ్యస్తం చేసారని శ్వేతపత్రంలో పొందుపరిచింది. శ్వేతపత్రం వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిందిపోయి యుపిఎ కేవలం ఆర్థిక వృద్ధి గణాంకాలతోనే సరిపెట్టిందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో ఆర్థికలోటు పెరిగిందని, బయటి నుంచి ఎక్కువ రుణాలను సమీకరించిందని, పునరుత్పాదకతలేని రంగాలపై ఎక్కువ నిధులను వెచ్చించిందని, మౌలిక వనరులను నిర్లక్ష్యంచేసిందని అందువల్లనే అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీయే ప్రభుత్వం ఆరోపించింది.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
09 శుక్రవారం ఫిబ్రవరి 2024 6

# ఆదిత్య ప్రొఫెసర్ మురళీకృష్ణ కి డాక్టరేట్

**గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎం.వి.బి.మురళీకృష్ణ అన్నామలై యూనివర్సిటీ తమిళనాడు నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అన్నామలై యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా.సి.అంబు అనంత్ నేతృత్వంలో "ఎవల్యూషన్ ఆఫ్ ప్రైవసీ - ప్రేజర్వింగ్ డేటా ట్రాన్స్మిషన్ ఇన్ క్లస్టర్ బేస్డ్ వానెట్ యూజింగ్ మెటా హేరిస్టిక్ ఆప్టిమైజేషన్ అల్గోరిథం" అనే అంశంపై ఆమె సమర్పించిన థీసిస్ కు గాను ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి,విభాగాధిపతి డాక్టర్ వానతి , వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, తదితరులు డాక్టర్ ఎం.వి.బి.మురళీకృష్ణ ని అభినందించారు.

# విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు

**-జగ్గంపేటలో పి.డి.ఎస్ బియ్యం తరలిస్తున్న రెండు వాహనాలు సీజ్**

**-5,450 కేజీల పి.డి.ఎస్ బియ్యం సీజ్**

**జగ్గంపేట గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**



కాకినాడ జిల్లాలోని జగ్గంపేట మండల పరిధిలో పి.డి.ఎస్(రేషన్ బియ్యం)తో వెళుతున్న రెండు వాహనములను విజిలెన్స్, రెవెన్యూ,సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 56 బస్తాలలో సుమారు 2800 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించారు. పి.డి.ఎస్ బియ్యంను పెద్దాపురం మండలం గొరంట్ల గ్రామమునకు చెందిన బావిశెట్టి కనకరాజు పెద్దాపురం పరిసర ప్రాంత గ్రామ కార్డుదారుల నుండి కేజీ రూ.20 కు కొనుగోలు చేసి రూ.22 కు జగ్గంపేట లోని ఇటుకబట్టి కార్మికులకు అమ్మకము చేయుచున్నారు. పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 7,27,400 విలువ గల 2800 కేజీల రేషన్ బియ్యం వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ కేసు నమోదు చేసి బావిశెట్టి కనకరాజు సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మహీంద్ర బోలెరో పికప్ వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా 53 బస్తాలలో సుమారు 2650 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించారు. పి.డి.ఎస్ బియ్యంను కిర్లంపూడి మండలం సోమరాయునిపేట గ్రామమునకు చెందిన నల్లంశెట్టి లక్ష్మినారాయణ కిర్లంపూడి పరిసర ప్రాంత గ్రామ కార్డుదారుల నుండి కేజీ రూ.18 కు కొనుగోలు చేసి రూ.21 కు గోకవరంలోని ఇటుకబట్టి కార్మికులకు అమ్మకము చేయుచున్నారని పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుటతో సుమారు రూ 4,20,575/- లు విలువ గల 2650 కేజీల రేషన్ బియ్యంను వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి నల్లంశెట్టి లక్ష్మినారాయణ సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖిలలో కార్యాలయ సబ్ ఇన్స్పెక్టర్ జగన్నాధరెడ్డి, జగ్గంపేట సి.ఎస్.డి.టి కృష్ణ, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.



# కోనసీమ రైల్వే లైన్ కు రూ.300 కోట్లు కేటాయించడం పై హర్షం

**- కోనసీమ రైల్వేలైన్ పై మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్ ను కలిసిన హరీష్ బాలయోగి**

**- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు..**

**టీడీపీ-జనసేన ప్రభుత్వంలో పూర్తి చేస్తామని హామీ**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులు చిరకాల డిమాండ్ కోనసీమ రైల్వేలైన్ కు ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర రైల్వేమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్ ను కలిసి, కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా రైల్వేలైన్ కు సంబంధించి కేంద్రం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనంతో అవసరమైన స్థలాన్ని సేకరించలేక పోయిందని ఆయన విమర్శించారు. మౌలిక వసతులు సమకూర్చాల్సిన వారే ఏమీ పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అమలాపురం, రాష్ట్రం నుంచి ఎన్నికైన అధికార పార్టీ ఎంపీలెవరూ వైసీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రాకపోవడం వారి చిత్తశుద్ధి నిదర్శనమని ఆక్షేపించారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. రానున్న తెలుగుదేశం-జనసేన ప్రభుత్వంలో రైల్వేలైన్ పై పూర్తి బాధ్యత వహిస్తామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి, కోనసీమ వాసులకు కానుకగా అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్పీకర్ తో ప్రత్యేక భేటీ...**

ఢిల్లీ పర్యటనలో భాగంగా హరీష్ బాలయోగి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను,శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తో కలిసి ప్రత్యేక భేటీ అయ్యారు, వివిధ అంశాలపై



ఆయనతో చర్చించారు. లోక్‌సభ దివంగత స్పీకర్, తన తండ్రి జీఎంసీ బాలయోగికి సంబంధించిన అంశాలను ఓం బిర్లా ఆసక్తికరంగా అడిగి తెలుసుకున్నారని హరీష్ తెలియజేశారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి శ్రీకారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో రూ.13.42 కోట్ల ఖర్చుతో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. ఆయా అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, మాజీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఆవుల సుబ్బారావు కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు ను స్థానిక 38వ డివిజన్ గొల్లపేటలో ప్రారంభించారు. అనంతరం 15వ డివిజన్ ఎర్ర రోడ్డులో కమ్యూనిటీహాలుకు టాయ్‌లెట్స్ సదుపాయం, 15వ డివిజన్ ముల్లారమ్మ ఆలయం వద్ద పార్కు అభివృద్ధి పనులను 19వ డివిజన్‌లో గోళీలపేట, ముత్తానగర్‌లలో సీసీ రోడ్లు, కల్వర్ట్ 22,23,వ డివిజన్‌లో దోబీఖానాకు అత్యాధునికవసతులు, అలాగే 20, 22 డివిజన్‌లలో కూడా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాకినాడ సిటీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. స్మార్ట్‌సిటీ కాకినాడను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దగలిగామన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారని , స్థానికంగా అన్ని డివిజన్లలో మౌళిక వసతులు కల్పించామన్నారు. ఏటిమొగ ప్రాంతం నుంచి నగరంలోకి వచ్చేందుకు ముత్తానగర్ ప్రాంతం నుంచి రెండో అంతర్గత రహదారికి నిర్మాణాన్ని కూడా చేపడుతున్నామన్నారు. మున్నెదూలేనంతగా గడచిన నాలుగున్నరేళ్ళలో అభివృద్ధి పనులు పూర్తి చేసి సంతృప్తికరమైన సేవలు అందించగలిగామన్నారు. నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, పలువురు డిఈలు, ఏఈలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.



# ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షునిగా కృష్ణ మోహన్

**అల్లవరం, ఫిబ్రవరి8 (ప్రభాతవార్త) :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షునిగా అల్లవరం ఎంపీడీవో బి కృష్ణమోహన్ ఎన్నికయ్యారు ఇటీవల ఎన్నికల బదిలీలు కారణంగా కొందరు ఎంపిడిఓ లు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు అదేవిధంగా ఇతర జిల్లాల నుండి ఎంపిడిఓలు కోనసీమ జిల్లాకు వచ్చారు. దీంతో జిల్లా ఎంపిడిఓల సంఘం ఇంతవరకు లేనందున ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా బి కృష్ణ మోహన్ (అల్లవరం), ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వర రావు (ఆత్రేయపురం), జె వెంకటేశ్వరరావు (అమలాపురం), త్రిశూల పాని(పి.గన్నవరం), టి ఎస్ ఎస్ మూర్తి(అయినవిల్లి), కార్యదర్శులుగా కె. వాణి (కోత్తపేట), కె.శ్రీదేవి (కాట్రేనికోన), కె వి లక్ష్మి(రాయవరం),కె.వి.ఎన్.రావు(ముమ్మిడివరం), కోశాధకారిగా ఎ శ్రీనివాస్ (రావులపాలెం)లును ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడ్డ ఎంపిడిఓల సంఘం కార్యవర్గం మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిలను కలిశారు.

# సమిష్టి పోరాటంతోనే విజయం సాధ్యం..

**నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జి సత్యనారాయణ**

**వేడుకను తలపించిన ఇన్చార్జి పరిచయ కార్యక్రమం..**

**జనసేనపార్టీలో పలువురు చేరిక..**

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08, ప్రభాతవార్త..**

సమిష్టి పోరాటంతోనే విజయం సాధ్యమవుతుందని, జనసేన, తెలుగుదేశం పార్టీల సారధ్యంలో పి.గన్నవరం నియోజకవర్గంలో ఇరుపార్టీల జెండాలను రెపరెపలాడించేందుకు గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు కష్టించి పని చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జి గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన గిడ్డి సత్యనారాయణ పరిచయ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పి.గన్నవరం జనసేన పార్టీ మండలశాఖ అధ్యక్షుడు సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన పరిచయ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. అనంతరం ఇన్చార్జి గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం మండలం ఊడమూడి లంకలో జన్మించి ప్రాధమిక, ఉన్నతపాఠశాల విద్యతో పాటు జూనియర్ కళాశాల విద్యను పి.గన్నవరం, అంబాజీపేట మండలాలలో పూర్తిచేసానని, అక్కడ నుండి వేరే ప్రాంతాలలో 'లా' కోర్సు పూర్తిచేసి, తదనంతరం పోలీస్ శాఖలో ఉద్యోగంలో చేరానన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఊడమూడిలంక ఏడాదికి రెండుసార్లు వర్షం, వరదనీటితో నీట మునిగి భాహ్య ప్రపంచంలో రాకపోకలు లేక ఇబ్బందులు పడేవాళ్ళమన్నారు. ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత సొంత గ్రామానికి, మండలానికి ఏదో చేయాలని తపన పెరిగిందన్నారు. వారానికి రెండు రోజులు సొంత గ్రామానికి వచ్చి జనసేన పార్టీ అభిమానిగా ఐదు నెలలుగా సేవా కార్యక్రమాలు చేస్తూవచ్చానన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తుండడంతో సంఘసేవకు ఉద్యోగ బాధ్యతలు అడ్డురావడంతో రాజకీయాల ద్వారా ప్రజాసేవ చేయాలని నిర్ణయానికొచ్చానని ఆయన తెలిపారు. సమాజానికి తనవంతుగా ఏదో చేయాలనే తపనతో ఆడంబరమైన జీవితాన్ని,కోట్ల రూపాయల సంపాదనను పక్కనపెట్టి జనసేనపార్టీని స్థాపించిన పవన్ కల్యాణ్ ను ఆదర్శంగా తీసుకున్నానన్నారు. ఈ ఏడాది జనవరి 31న ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి జనసేన పార్టీ తీర్థ%శీ% పుచ్చుకున్నానని సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 5న జనసేనాని పవన్ కల్యాణ్ పిలిచి పి. గన్నవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారన్నారు. నాలుగున్నరేళ్ళుగా నియోజవర్గానికి ఇన్చార్జి లేకపోయినా జనసైనికులు ఎంతో కష్టించి పార్టీని అభివృద్ధి బాటలో



పయనింపజేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ తో పాటు గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులను గెలిపించుకుని పార్టీ గౌరవాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లారని అభినందించారు. ఇప్పటి నుండి నిర్విరామంగా పనిచేస్తూ, ఉమ్మడి పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికల సమరానికి వెళదామన్నారు. అనంతరం అంబాజీపేట మండలం చిరతపూడి గ్రామానికి చెందిన నక్కా నరేష్, కోట వీర వెంకట సత్యనారాయణల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 దళిత కుటుంబాలు, పి.గన్నవరంకు చెందిన మల్లాడి గోపి ఆధ్వర్యంలో 40 మంది అగ్నికుల క్షత్రియులు జనసేన పార్టీ కండువాలను వేసుకున్నారు. అంతకుముందు పి. గన్నవరం మూడు రోడ్ల సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, పరిచయ వేదిక వద్దకు వందలాది మంది జనసైనికులతో పాదయాత్రగా వచ్చారు. బాణా సంచా కాల్పులు, తీన్మార్ డప్పుల మోతలతో సభా ప్రాంగణం ఉత్సవ వేడుకను తలపించింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసంశెట్టి కుమార్, ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ గ్రామ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, అంబాజీపేట, అయినవిల్లి,మామిడికుదురు మండల శాఖ అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ, పోలిశెట్టి రాజేష్, జాలెం శ్రీనివాసరాజా, నాయకుడు కొమ్ముల కొండలరావు, గుర్రాల రమాదేవి, సిరి సతీష్, జల్లి బాలరాజు, బొడ్డు రాంబాబు, పెనుమాల లక్ష్మి, సలాది బుచ్చిరాజు, కంకిపాటి నరసింహారావు, నందెపు వెంకటేశ్వరరావు, కుడిపూడి శ్రీనివాస్, యన్నాబత్తుల నాగరాజు, షేక్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు

# వార్తకు స్పందన.

**ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన ఆర్టీసీ**

**సీతానగరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.**



వార్తదిన పత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా వార్తదిన పత్రికలో కదనంపై చర్యలు చేపట్టాలని సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాజమహేంద్రవరం డిపో మేనేజర్ సూచనలతో గోకవరం డిపో మేనేజర్ రామన్నదొర సీతానగరం బస్ స్టాండ్ ను పరిశీలించారు. రామన్నదొర మాట్లాడుతూ బస్టాండ్ లో సౌకర్యాలు, బస్ వేళలు బాత్రూం లు పరిశీలించడం జరిగిందని ఫ్యాన్ లు, లైట్, మంచినీరు పారిశుద్యం ఇతర ఏర్పాటు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రయాణీకులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులపై వార్తలో కదనం ప్రచురితం కావడం ఎమ్మెల్యే ఆదేశించడం ఆర్టీసీ అధికారులు స్పందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ ఈవోగా బి కిషోర్

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 8( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా డిప్యూటీ కమిషనర్ స్థాయి ఈవోగా బి కిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈవోగా పని చేసిన ముదునూరి సత్యనారాయణ రాజు అయినవల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయ ఈవోగా పూర్తి బాధ్యతలు గా కొనసాగుతారు. ప్రస్తుత బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ బి కిషోర్ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించనున్నారు. ఆయన గురువారం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు అనంతరం ఆల ఈవో గా బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి నేతలు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ నేతలు కోరారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై వికసిత్‌భారత్ సంకల్పయాత్ర పేరుతో గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక దుమ్ములపేట, గైగోలుపాడు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. వీటిని అవగాహన చేసుకుని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వికసిత్‌భారత్ కేలండర్‌ను కార్యదర్శి ఏసుబాబు, బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. అభివృద్ధికి పునరంకితమవుతామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కేంద్ర పథకాలపై ప్రజలకు చైతన్యం కలిగించేందుకు మొబైల్ వాహనం నుంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నాయన్నారు. ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల వీటిని ఉపయోగించుకోలేకపోతున్నారన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, గట్టి సత్యనారాయణ, వేటుకూరి సూర్యనారాయణరాజు, పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# 10వ తేదీన రూరల్ డివిజన్ లో పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త):**

కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది రూరల్ డివిజన్లకు సంబంధించి నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్లు పథకంలో సుమారు 2812 మందికి ఈ నెల 10వ తేదీన ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయనున్నట్లు నగరపాక సంస్థ కమిషర్ జె.వెంకటరావు చెప్పారు. పట్టాలు పంపిణీ ఏర్పాట్లు కొరకు గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జేఎన్‌టీయుకే ఎదురుగా ఉన్న సేలరీడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రాంగణంలో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 1,2,3, 42,47,48,49,50 డివిజన్ల పరిధిలోని లబ్ధిదారులకు ఈ పంపిణీ జరుగుతుందన్నారు. గురజనాపల్లిలోని స్థలాన్ని వీరికి పంపిణీ చేస్తారన్నారు. పట్టాల పంపిణీ ప్రక్రియకు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగశాస్త్రులు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, డిఈలు, ఏఈలు, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




# ఎస్బిఐ బ్యాంకులో చోరీ.

రూ 75 లక్షల పైగా నగదు, బంగారం అపహరణ....

హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్పీ సతీష్ కుమార్, డి.ఎస్.పి. లతా కుమారి.

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో గత రాత్రి చోరీ జరిగింది.మేనేజర్ తమ సిబ్బందితో బ్యాంక్ ఓపెన్ చేసే క్రమంలో దొంగతనం జరిగినట్టు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచార అందించారు.బ్యాంక్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పోలీసులు విచారణ చేపట్టారు.సంఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పెద్దాపురం డిఎస్పి లతాకుమారితో పాటు క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్,బృందాలు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరకంచి %ాదీ×% బ్రాంచ్ లో గత రాత్రి చోరీ జరిగిందని,కొంతమంది వెనుక భాగం నుంచి లోపలికి వెళ్లి గ్యాస్ కట్టర్లతో చోరీకి పాల్పడ్డారని నగదుతో పాటు బంగారం దొంగిలించారని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారంగా సుమారు 75 లక్షలు విలువచేసే సొత్తు చోరీ జరిగిందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తించి అదుపులో తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు..




# చంద్రబాబు తోనే భవిష్యత్తు గ్యారెంటీ

:కటకం శెట్టి వెంకట ప్రభాకర్

**కాకినాడ రూరల్, కరప, ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త ):**

రాష్ట్రంలో ప్రజలకు సంపూర్ణ భవిష్యత్తు గ్యారెంటీ చంద్రబాబు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం శెట్టి వెంకట ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం రూరల్ నియోజకవర్గం కరప మండలం కరప గ్రామంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కి గ్యారంటీ కార్యక్రమంలో కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న తో కలిసి కటకంశెట్టి ప్రభాకర్ ఇంటింటికీ వెళ్లి కరపత్రలు పంచి పెట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపు ఇచ్చారు. రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు



# జగ్గంపేట ముంపు నివారణకు చర్యలు

-ఒమ్మి బిందుమాధవీ రఘురామ్

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ముంపుకు ప్రధాన కారణం అయిన వీరమ్మ చెరువు కాలువ డీ సిల్టింగ్ పనులు,కల్వర్టు నిర్మాణం నిమిత్తం జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చౌదరి కలెక్టర్ ఆదేశానుసారం వీరమ్మ చెరువు కాలువను పరిశీలించి అంచనాలు రూపొందించారని జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ తెలియజేసారు. జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఈ కాలువ పనులు చేపట్టి జగ్గంపేట ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ని వ్రాత పూర్వకంగా కోరడం జరిగిందని దానికి స్పందనగా జిల్లా స్థాయి అధికారులు కాలువను పరిశీలించి అంచాలను తయారు చేస్తున్నారని తెలియజేసారు, సుమారు 20 లక్షలతో డీ సిల్టింగ్ పనులు, మారిశెట్టి వారి వీధి వద్ద ఒక కల్వర్టు నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నట్టు తెలియజేసారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన లో రాష్ట్ర స్థాయి నాయకులు ఒమ్మి రఘురామ్,ఆర్ డబ్ల్యు యస్ జె ఈ రాంజీ, పంచాయితీ కార్యదర్శి గణేష్ బాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సింధు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల వారిని నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్

- టీడీపీ రాష్ట ఉపాధ్యక్షుడు బండారు

**కొత్తపేట ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)**

పన్నుల బాదుడే తప్ప జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేది ఏం లేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట శివారు రామారావుపేటలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి ప్రజల నెత్తిన అప్పుల కుంపటి పెట్టారని ఆరోపించారు. ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారిని నిరాశ పరించిందని అన్నారు. అంచనాలు కోటలు దాటాయని ఖర్చులు మాత్రం గేటు కూడా దాటలేని అన్నారు. గతంలో రూ.13 వేల కోట్లు ఉండే ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ లోటును జగన్ ప్రభుత్వం రూ.44 వేల కోట్లకు పెంచిందని, రూ.35 వేల కోట్లు ఉండే ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లక పెంచి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రతీ స్కీమ్ ని స్కామ్ గా మార్చుకున్న ఘనత వైసీపికే దక్కుతుందని ఎద్దేవా చేసారు. విద్యుత్, రిజిస్ట్రేషన్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి జనాలపై అధిక భారం మోపారని దుయ్యబట్టారు. నాడు నేడు ట్యాబ్ లు వంటి వాటిని అడ్డం పెట్టుకుని విద్యా వ్యవస్థలోనూ అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. మద్య నిషేధం చేసి మళ్ళీ ఓటు అడుగుతానని చెప్పిన జగన్ మాట తప్పి నేడు అధిక ధరలు పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని, ఓటు అడిగే నైతిక విలువ జగన్ కి లేదని అన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గించిందని, సున్నా వడ్డీ పంట రుణాలను రూ.5 లక్షల నుంచి 3 లక్షలకు కుదించి రైతుల పాలిట జగన్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. బీసీలకే కాకుండా రూ.75 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిందే కాక 30 పథకాలను జగన్ సర్కార్ రద్దు చేసిందని సత్యానందరావు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మీ, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, కముజు శ్రీను, కముజు గంగాధర్, యల్లమిల్లి చంద్ర కుమారి, రాయుడు రాజేశ్వరి, బూసి మరియమ్మ, చిట్టూరి శ్రీను, కొంబత్తుల వేణు, ములగలేటి రాము తదితరులు పాల్గొన్నారు.




**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం. డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, వివిపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అమలాపురం)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ సంసాని లక్ష్మి రమణరావు,** వారు తేదీ. **11-02-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం. 998200NC00001152 & 998200990000525కు రూ.21,40,878.38 పై** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-02-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.08-02-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.11-02-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,40,878.38 పై** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ సంసాని లక్ష్మి రమణరావు, తండ్రి : సూర్యనారాయణ గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, దుడ్డువారి అగ్రహారం, సవరం మూలపల్లి ఏరియా, ఆర్.ఎస్.నెం.180/1 లోని ఎ.3.16 సెంట్ల మొత్తంలో, ఎ.1.00 సెంట్లు, దీనిలో 221 చ॥గ॥ల విస్తీర్ణంలో ప్లాట్ నెం.8, డి.నెం.1-4-33/3 గల భవనంతో కూడిన భూమి యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు : తూర్పు :** అరిపాక సుశీల గారికి చెందిన స్థలం, **పడమర :** పొలిశెట్టి సత్యనారాయణ మూర్తి గారికి చెందిన స్థలం, **దక్షిణం:** పొలిశెట్టి సత్యనారాయణ మూర్తి గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** రోడ్డు.

తేది : 08-02-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

(Rule 4 & 8(1)) **స్వాధీనతా ప్రకటన** (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **మెస్సర్స్ నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీ చిరునామా :** డి.నెం.68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా . **మెస్సర్స్ నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : యల్లా సందీప్,** తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **మెస్సర్స్ నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి,** భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం. 68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా . **హామీదారులు : 1) యల్లా సందీప్,** తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **2) శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి,** భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం.8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **3) శ్రీ తులా మహేష్,** తండ్రి : శ్రీ తులా శేషారావు, డి.నెం. 8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341 వారు **తేది.12-07-2023** నాటికి చెల్లించవలసిన బకాయి **EB-MSME-CC-USUAL CREDIT DISPEN A/c No.40712983368 నకు రూ.1,02,62,592/-** (అక్షరాల ఒక కోటి రెండు లక్షల అరవై రెండు వేల ఐదు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మరియు **EB-MSME-TL-USUAL CR DISPEN A/c No.40548359821 నకు రూ.1,86,69,015/-** (అక్షరాల ఒక కోటి ఎనభై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల పదిహేను రూపాయలు మాత్రమే) **సరాసరి మొత్తం కలిపి రూ.2,89,31,607/-** (అక్షరాల రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.13.07.2023** నుండి ఒప్పంద రేటు ప్రకారం భవిష్య వడ్డీ, సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.14-07-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది అది బట్వాటా కాక తిరిగి వచ్చినందున సదరు డిమాండ్ నోటీసు **తేది.29.07.2023న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో** ప్రచురించబడినది.

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002 నందలి రూల్సు 4 & 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.06-02-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.12-07-2023** నాటికి **రూ.2,89,31,607/-** (అక్షరాల రెండు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**చర మరియు స్థిరాస్తుల వివరములు**

**పార్ట్ -1 :** హైపోథికేషన్‌లో ఉన్న మెస్సర్స్ నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బ్యాంక్ ఫైనాన్స్‌తో కొనుగోలు చేసిన హైపోథికేటెడ్ చరాస్తి మరియు ఇతర ఇన్వెంటరీ వస్తువులు. **రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **ఫ్యాక్టరీ చిరునామా :** డి.నెం.68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా వద్ద కలవు.

**పార్ట్ -2 : 1) రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.5047/2017, తేది.23.09.2017 ప్రకారం శ్రీ యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు గారి ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం సబ్-రిజిస్ట్రార్, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామ పంచాయితీ, చేబ్రోలు గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల పాత ఆర్.ఎస్.నెం.155 లోని మొత్తం ఎ.15.51 సెంట్ల విస్తీర్ణంలో ఎ.2.82 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ప్రభుత్వం ద్వారా పొందిన ఎ.0.08 సెంట్లు విస్తీర్ణం, కొత్త ఆర్.ఎస్.నెం.155/1 లోని ఎ.15.51 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో, ఎ.2.74 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ఎ.0.70 సెంట్లులో తూర్పు వైపు, ఎ.0.50 సెంట్లు ఉత్తరం వైపుగా గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్రభుత్వ పుష్కర కాలువ కొంతమేర , పుంత కొంతమేర, **పడమర :** ఇదే ఆర్.ఎస్.నెం.లోని అల్లాడ ప్రసాద్ మరియు బుర్రా రామం గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** యర్రబంద పుంత, **దక్షిణం :** ఇదే ఆర్.ఎస్.నెం.లోని పలివేల ఎస్.వి. గణేశ్వర రావు గారికి చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దుల విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.**

**2) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2501/2020, తేది.29.10.2020 ప్రకారం నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక ఉత్తరం వైపు విస్తీర్ణం ఎ.0.14 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.66 సెంట్ల ఉత్తరం వైపు విస్తీర్ణం కలిపి ఎ.0.80 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, **పడమర :** నేచర్, ప్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమి, **ఉత్తరం :** వట్టికూటి సత్యనారాయణ మరియు వట్టికూటి భూరయ్య గార్లకు చెందిన భూమి, **దక్షిణం :** నేచర్ ప్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దుల విస్తీర్ణం ఎ.0.80 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.**

**3) రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2686/2020, తేది.16.11.2020 ప్రకారం నూత్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక దక్షిణం వైపు విస్తీర్ణం ఎ.0.34 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.61 సెంట్ల దక్షిణం వైపు విస్తీర్ణం కలిపి ఎ.0.95 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, **పడమర :** హరిదాసు వెంకట రామారావు మరియు మిరియాల శ్రీను గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** పసల వీర వెంకట సత్య ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం :** సలాది అనంతలక్ష్మి, తోట వెంకటేశులు గార్లకు చెందిన భూమి.

**పైన తెలిపిన హద్దుల విస్తీర్ణం ఎ.0.95 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.**

**4) రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.4829/2013, తేది.12.07.2013 ప్రకారం శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ గారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు : షెడ్యూలు-ఎ:** తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రాజమండ్రి, వెంకటేశ్వర నగర్ వద్ద సాధారణ నీటి సదుపాయాలు మరియు నడక మార్గాలు, అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో గల ప్రస్తుత డి.నెం.81-9-5/4, ఆర్.ఎస్.నెం.208/1, వెంకటేశ్వర నగర్ లోని డైరెక్టర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కంట్రీ మరియు టౌన్ ప్లానింగ్ వారి ద్వారా ఆమోదం పొందిన ఎల్‌పి.నెం.184/87 ప్రకారం ఆమోదం పొందిన ప్లాన్ ప్లాట్స్ లోని ప్లాట్ నెం.ఎల్‌పి1/ఎ-278 లోని 497.77 చ॥గ॥లు లేదా 416.19 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 62.22 చ॥గ॥లు లేదా 52.02 చ॥మీ॥ల అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు అనుపాత ఉమ్మడి హక్కుల వాటా విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పు గల రోడ్డు - 56.00 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.ఎ-273 లోని స్థలం - 56.00 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.ఎ-277 లోని స్థలం - 80.00 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.ఎ-279 లోని స్థలం - 80.00 అ॥లు.,

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 497.77 చ॥గ॥లు లేదా 416.19 చ॥మీ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 62.22 చ॥గ॥లు లేదా 52.02 చ॥మీ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు, అనిర్దేశ్యపు మరియు అనుపాత ఉమ్మడి హక్కుల వాటాతో గల స్థలం సాధారణ నీటి సదుపాయాలు మరియు నడక మార్గాలు, అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.**

**షెడ్యూలు-బి:** రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, పైన తెలిపిన ఎ షెడ్యూలు ఆస్తి వద్ద డాఫోడిల్ అను పేరుతో G+3 బహుళ అంతస్తులతో కూడిన భవనం రెండవ అంతస్తు నందు 1500 చ॥అ॥లు (కామన్ ఏరియా, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.301. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా మరియు ప్రవేశం, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై

**పైన తెలిపిన హద్దులలోని రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 అన్నీ ఉమ్మడి మెట్లు మరియు ఉమ్మడి వరండాలు మరియు ఉమ్మడి దారులు లిఫ్ట్, కార్ పార్కింగ్ ఏరియా మరియు నీటి సదుపాయాలు, అన్నీ కార్పొరియల్ మరియు ఇన్‌కార్పొరియల్ హక్కులతో కలదు.**

తేది : 06-02-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆశ వర్కర్ల నిర్బంధం అన్యాయం

## సిఐటియు భగత్

**దేవరపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలపై చలో విజయవాడ వెళుతున్న ఆశ వర్కర్లను అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయటాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ భగత్ దేవరపల్లి మండలం సిఐటియు అధ్యక్షురాలు టి పి లక్ష్మి తీవ్రంగా ఖండించారు. దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన ఆశ వర్కర్లను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద ఆశలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించటం చేతకాక ముందస్తుగా నిర్బంధించడం దారుణమన్నారు. పాదయాత్రల పేరుతో అధికార%శీ% లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన నిరసన హక్కును కాలరాయటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి ఆశాలు చేస్తున్న వెట్టి చాకిరి ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ఉద్యమాల్ని అనగదొక్కాలని చూస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నమనేని సత్యనారాయణ, కే రత్నాజీ, ఆయినపర్తి శ్రీనివాస్, మరపట్ల మోహన్ కళ్యాణ్, ఆశా యూనియన్ నాయకులు ఎం వెంకటలక్ష్మి, కే బుజ్జమ్మ, టి భారతి, ఎం సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.



# కాండ్రేగుల వైసీపీ నుండి టిడిపి కి

## -నెహ్రూ సమక్షంలో చేరిక

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం కాండ్రేగుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.గురువారం కాండ్రేగుల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు రామిశెట్టి చంద్రరావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బోదిరెడ్డి సూరిబాబు, నాగిరెడ్డి చెల్లారావు, కంపిరి సత్తిబాబు, అడపా చిన్నోడు, నిమ్మల వెంకట దుర్గ, తోటదుర్గ, తదితరులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుంకవిల్లి రాజు, యల్లపు దొరబాబు, రామిశెట్టి పాపారావు,కామన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం.

**మామిడికుదురు.ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

జాతీయ నులి పురుగు నిర్మూలన కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించాలని ఎంపీడీఓ ఎస్.వేణుగోపాల్ రెడ్డి సూచించారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నులి పురుగుల నిర్మూలనపై ఏఎన్ఎం లు,పంచాయతీ కార్యదర్శిలు, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహనా కార్యక్రమం జరిగింది.జాతీయ నులి పురుగు నిర్మూలన కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని దీనిలో భాగంగా ఐదేళ్లు దాటిన వారికి డీ వార్మింగ్ మాత్రలు మింగించాలన్నారు. మండలం లోని 22 సచివాలయాల పరిధిలో సుమారు 14 వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఆందరికీ విధిగా మాత్రలు అందించే విధంగా ఏఎన్ఎం లు బాధ్యత తీసుకోవాలని ఎంపీడీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలి..

## -ఆశ వర్కర్లు.

**మామిడికుదురు.ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధనలక్ష్మీ ని రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి మంగళగిరిలో అక్రమం గా అరెస్ట్ చేయించడాన్ని సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఆశాలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తలపెట్టిన ధర్నాను నిర్వహించకుండా వందలాది మంది ఆశాలను, జిల్లా నాయకులను అరెస్టులు,గృహ నిర్బందాలు చేయడం సరి కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేసిన వారిని, వెంటనే విడుదల చేసి, ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించా లని డిమాండ్ చేశారు.ఈ మేరకు వినతిపత్రాన్ని గురువారం మామిడికుదురు మండల తహశీల్దార్ మేరీ కమ్మ కు అందించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఆదిత్య లో డిజిటల్ డైలమా పై అవగాహన

**గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో మానవ శ్రేయస్సు పై సోషల్ మీడియా, మొబైల్ వినియోగం యొక్క ప్రభావాన్ని ఆవిష్కరించే డిజిటల్ డైలామా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విశ్రాంత అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్, ప్రముఖ ఇంద్రజాలికుడు,మనస్తత్వవేత్త డాక్టర్ మనోహర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మనోహర రావు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రాముఖ్యత విద్య లో సోషల్ మీడియా సానుకూల, ప్రతికూల అంశాల పై విద్యార్థులతో కూలంకషంగా చర్చించారు. ప్రతి విషయంలో సత్ఫలితాలు దుష్ఫలితాలు ఉంటాయని విద్యార్థి దశలో విజ్ఞతతో ఆలోచించి మీకు అవసరమైన విషయాల గురించి తెలుసుకోవాలని అవసరం చెత్త విషయాల జోలికి పోకూడదని సూచించారు. కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా విజయవంతంగా జరిగింది. ఆదిత్య యాజమాన్య తరుపున డా. మనోహర రావు ను ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డీన్. డా. ఎస్. రమాశ్రీ, డీన్ ప్రో. వి. సత్యనారాయణ తదితరులు దుశ్శాలువతో సత్కరించారు. డా. కె. స్వరూప నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రో. వి. సునీత, గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# రౌతులపూడి ఎం డి ఓ గా ప్రేమ్ సాగర్ బాధ్యతల సేకరణ

**రౌతులపూడి, ఫిబ్రవరి 8( ప్రభాతవార్త ):**

రౌతులపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం ప్రేమ్ సాగర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఏలేశ్వరం నుండి రౌతులపూడి కి బదిలీపై విచ్చేశారు. ఆయనకు కార్యాలయ సూపరెంటెంట్ జగదీశ్వరరావు, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు.

# అశా వర్కర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

**సీతానగరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త.**

చలో విజయవాడ విజయవంతం చేయడానికి ప్రయత్నించిన ఆశ వర్కర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలో 52మంది ఆశ వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం సీఐటియు ఆధ్వర్యంలో ఇటీవల చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పలు భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు విజయవాడ వెళ్లకుండా వారిని నిలిపివేసి సీతానగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు ఎం కుమారి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తూంటే ఈ విధంగా అడ్డుకోవడం సరికాదని కనీస వేతనం అందించాలని, ప్రభుత్వ పదకాలలో అర్హులుగా చేయాలని, అర్హుల కు ప్రమోషన్ లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రధాన డిమాండ్ల తో నిరసన తెలుపుతూన్నామని, ఇప్పటికే కొందరు విజయవాడ తరలి వెళ్లారని తమ యూనియన్ నాయకులు ఆదేశాలు ఇచ్చే వరకూ నిరసన విరమించేదిలేదని కుమారి తెలిపారు. ఎస్సై టి రామకృష్ణ చర్చలు జరిపి అనంతరం అశాలను వేరేచోటకి తరలించారు.



# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ

## -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**



ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో వైసిపి ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయడానికి మరొక అంకెల గారడి బడ్జెట్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని జగ్గంపేట మండలం ఇర్రి పాక శివాలయం వద్ద రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండంత బడ్జెట్ అంచనాతో కేటాయించేది గోరంత అని 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు, 35వేల కోట్ల ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని ఆయన ఎద్దేవా చేశారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు లేవని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పు 11.58లక్షల కోట్లకు చేరిందని అన్నారు. మద్యం బ్రాండ్ల ద్వారా 16000 కోట్లు రూపాయలు, కార్పొరేషన్ హామీలు 1,10,603 కోట్లు అని, కార్పొరేషన్ తనకాలు94,928 కోట్లు అని కాంట్రాక్టర్ లకు పెండింగ్ బిల్లులు 95,400 కోట్లు అని ఈ ప్రభుత్వ పాలనలో ఇవన్నీ రెట్టింపు అయ్యాయని నెహ్రూ అన్నారు. 2019 టిడిపి ప్రభుత్వం తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ అప్పులు చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా జగన్ అండ్ కో మార్చిందన్నారు.ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఒక స్కామ్ గా మారిందని అన్నారు. ఈ ప్రభుత్వంలో ధరలు పెరిగాయని, ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పడిందని రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా విపరీతంగా పెరిగినవన్నారు. విద్యార్థులకు అందించిన ట్యాబుల్లో కూడా 1000 కోట్ల అవినీతి జరిగిందనన్నారు. నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేసి మూడు వేల కోట్లు దోచేసారన్నారు. మద్యం పై వస్తున్న ఆదాయంతో ఈ జగన్ ప్రభుత్వం నడుస్తుందని, అదే నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న ఈ వైసీపీ సర్కార్ ఆరోగ్యశ్రీకి 25 లక్షల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి నిధులు అంతంత మాత్రమే కేటాయిస్తుందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ను సైతం రద్దుచేసిందని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దుచేసిందని, 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్లో మొండి చేయి చూపిందని, రైతు భరోసా ఇచ్చే లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గించిందని, సున్నా వడ్డీ పంట రుణాలను ఐదు లక్షల నుండి మూడు లక్షల కుదించిన ప్రభుత్వం, కులవృత్తుల వారిని మరిచిపోయి వారికి పూర్తిగా మొండి చేయి చూపించిందని అంకెల గారడీతో ఎన్నికల్లో లబ్ధి పొందుదామని చూస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో కోర్పు సాయి తేజ, కన్నబాబు,అడపా భరత్, ఏలేటి బాబి, జాస్తి వసంత్, ముత్యాల వీరభద్రరావు, బొండా శ్రీను బాబు, గొల్లవిల్లిఅప్పలరాజు, గల్లా రాము విజయ్, ముత్యాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పార్టీ సీనియర్ నాయకులు, మనస్థాపానికి గురై పార్టీకి గుడ్ బై.

**గోపాలపురం, ఫిబ్రవరి 8. (ప్రభాతవార్త)**



వైకాపా పార్టీ సీనియర్ నాయకులు కాంట్రేకుల శ్రీహరి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గురువారం మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కాంట్రాకుల శ్రీహరి పాత్రికేయులతో మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీలో సేవ చేశారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి 2014లో గెలుపుకు కృషిచేసినట్లు తెలిపారు. 2019లో రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కృషి చేశానని గోపాలపురం నియోజకవర్గ పరిధిలో వర్గపో రులు ఎక్కువగా ఉన్నాయని,ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కొంతమంది సీనియర్ నాయకులను పక్కనపెట్టి, పట్టించుకోకపోవడంపై,మనస్థాపానికి గురై వైకాపా పార్టీని వీడనాడుతున్నామని ఆయన తెలిపారు.

# వెంకటేశ్వర సీతారామదేవస్థానం భూములు వేలంపాట.

**గోపాలపురం, ఫిబ్రవరి 8: ప్రభాతవార్త**

గోపాలపురంశ్రీ వెంకటేశ్వర సీతారామ స్వామి దేవస్థానం భూములు వేలంపాటలో ఎనిమిది లక్షల 75 వేల ఐదువందల రూపాయలు ఆదాయం వచ్చి నట్లు, కార్య నిర్వహణ అధికారి మీసాల నాగరాజు తెలిపారు. గురువారం శ్రీ వెంకటేశ్వర సీతారామ స్వామి దేవస్థానం లో ఆవరణలో దేవస్థానం భూములు వేలంపాట నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి మీసాల నాగరాజు పాత్రికేయులతో మాట్లాడుతూఈ వేలం పాటలో 35 మంది పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర సీతారామ స్వామి దేవస్థానానికి 54 ఎకరాల 12 సెంట్లు భూమికి గత ఏడాది 7 లక్షల75వేల500 ఈ ఏడాది 8,75,500, పెరుమాళ్ళ దేవస్థానమునకు 20 ఎకరాల 92 సెంట్లు, గత ఏడాదివేలం పాట లక్షా39వేల 500, ఈ ఏడాది రెండు లక్షల 38,500, శ్రీ వల్లి సుబ్రహ్మణ్యం దేవస్థానమునకు 10 ఎకరాల 77 సెంట్లు, గత ఏడాది వేలం పాట 94,000, ఈ ఏడాది లక్ష 12,000 వేలంపాట జరిగినట్లు 14. మంది రైతులు వేలంపాట పడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర సీతారామ దేవస్థానం చైర్మన్ పడమటి సత్యనారాయణ, పెరుమాళ్ళ సత్రం చైర్మన్ కృష్ణంరాజు, శివ ఆలయం చైర్మన్, కాళ్లపు. శేషగిరిరావు, ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ పలువురు రైతులు పాల్గొన్నారు.,



# ఆర్టీసీ బస్ ప్రయాణికులకు బహుమతులు అందజేత

**గోకవరం ఫిబ్రవరి 8ప్రభాత వార్త**

గోకవరం డిపో బస్ లలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన వారికి ,గోకవరం శ్రీలక్ష్మి సాయి జ్యూయలర్స్ అధినేత పి.నాగేంద్ర ఆధ్వర్యంలో చేసిన గడియారం లేడీస్ కు సంభందించిన బహుమతులను నాగేంద్ర, డిపో మేనేజర్ యు. రామన్న చేతులు మీదుగా .మొదట బహుమతి ని వేటుకురు గ్రామానికి చెందిన డి.రోశయ్య కుఅందజేసారు. రెండవ బహుమతి ఏమ్. రామారావు చోడవరం, మూడవ బహుమతి పి.సుమంగళి కొత్తపల్లి బహుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు. డిపో మేనేజర్ రామన్న మాట్లాడుతూ..ప్రయాణికులు బస్ లలో ప్రయాణం చేసి , బస్ దిగేటప్పుడు టికెట్ పై మీ పేరు, ఊరుపేరు, ఫోన్ నంబర్ వ్రాసి బస్ లో పెట్టిన బాక్స్ లో వేయాలని తెలిపారు. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ప్రయాణికులు కోరారు . ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ అడ్డాల అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ మంగ రాజు, యూనియన్ నాయకులు పైడిమళ్ళ లక్ష్మణ్, మేడా మురళి శ్రీనివాస్, డిపో క్లర్క్ లు సత్యం,నారాయణ,దొర,మరియు డిపోనాయకులు, సిబ్బంది,ప్రయాణికులు పాల్గొన్నారు



# ఆర్బీకే ఉద్యోగులకు వేతనాలు.


**మామిడికుదురు.ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి పిఏసీఎస్ పరిధిలో గల పాశర్లపూడి,లూటుకుర్రు రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన ఉద్యోగులకు పాశర్లపూడి పిఏసీఎస్ చైర్మన్ యు.వి.వి. సత్యనారాయణ,డైరెక్టర్ల సమక్షంలో సీఈఓ వై.యేసురావు వేతనాల చెక్కులను సంబంధిత రైతు భరోసా కేంద్రం ఉద్యోగులకు గురువారం అందించారు.



# త్రిమేన్ కమిటీ నూతన ఛైర్మన్ గా పర్వత సత్యనారాయణమూర్తి

**శంఖవరం ఫిబ్రవరి 8,ప్రభాత వార్త**



శంఖవరం వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం నూతన త్రీమేన్ కమిటీ ఛైర్మన్ గా పర్వత సత్యనారాయణమూర్తి నియమితులయ్యారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి సొసైటీ పాలక మండలి ఎన్నికలు నిర్వహించకుండా ఆరు నెలల పదవీ కాలంతో త్రీమేన్ కమిటీలను నియమిస్తూ వస్తుంది. ఇందులో భాగంగానే శంఖవరం సొసైటీ త్రీమేన్ కమిటీ పదవీ కాలం ముగియడంతో నూతన త్రీమేన్ కమిటీ ఛైర్మన్ గా పర్వత సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లుగా శంఖవరం మాజీ ఉప సర్పంచ్ గుద్దాటి నాగేశ్వరరావు, జి కొత్తపల్లికి చెందిన వైసిపి నేత ఈగల గంగా సతీష్ లను నియమించారు. నూతన ఛైర్మన్ సత్యనారాయణమూర్తి గతంలో శంఖవరం సర్పంచ్ గానూ, నీటి సంఘం అధ్యక్షునిగానూ పనిచేసి, సీనియర్ రాజకీయవేత్తగా కొనసాగుచున్నారు. వీరు తండ్రిగారైన పర్వత గుర్రాజు 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. నూతన త్రీమేన్ కమిటీ ఈ నెల 10న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సొసైటీ ప్రతినిధులు వెల్లడించారు.

# క్షేత్రస్థాయి అధికారులు రెవెన్యూ అంశాలపై దృష్టి సారించాలి

## -జేసీ ప్రవీణ్ఆదిత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

జిల్లాలో రెవెన్యూ అంశాలపై క్షేత్రస్థాయి అధికారులు అవగాహన పెంపొందించుకుని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరే దిశగా అధికారులు పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య క్షేత్రస్థాయి అధికారులతో వివిధ రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగనన్న భూ హక్కు, భూ రక్ష, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం గృహాల రిజిస్ట్రేషన్, అసైన్డ్ భూముల వివరాలు, నిత్యవసర సరుకుల పంపిణీ వంటి ఇతర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లతో జేసీ చర్చించి, ప్రస్తుత ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లాలో అన్ని మండలాలకు నూతన తహసీల్దార్లను నియమించడం జరిగిందన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారందరికీ జేసీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లాలో రెవెన్యూ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అధికారులు అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే దిశగా అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రాముఖ్యంగా భూ రికార్డుల స్వచ్చీకరణలో భాగంగా చేపట్టిన రీ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. ఫైనల్ ఆర్ఓఆర్ పనులు పూర్తి చేసి భూ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జేసీ తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముమ్మరం చేయాలన్నారు. కాకినాడ జిల్లాకు 1.17 లక్షల రిజిస్ట్రేషన్లు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు ఎనిమిది వేల రిజిస్ట్రేషన్ లు జరుగుతుండగా క్షేత్రస్థాయి అధికారులు రోజువారి లక్ష్యం నిర్దేశించుకుని ఈ సంఖ్యను మరింత పెంచాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్లు తక్కువగా జరుగుతున్న సామర్లకోట, యు. కొత్తపల్లి, తాళ్లరేవు మండలాల తహసీల్దార్లు ఈ అంశంపై మరింత దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రతినెల పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులను సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రగతి కనపరిచేలా రెవెన్యూ డివిజన్ అధికారులు పర్యవేక్షణ చేయాలని జేసీ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ. ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ ఇన్చార్జి డీఎం బాల సరస్వతి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

## ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త..**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ స్వగృహం వద్ద ఆయన అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తల అత్యవసర సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేలా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు పార్టీ మండల శాఖ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా ప్రజలందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డితో మరో వారం రోజుల్లో నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. అనంతరం నూతనముగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా నియమితులైన శేఖర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచి దొంగ నాగేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు,రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పి.కె.రావు,పేరి శ్రీను, ఎంపీటీసీల సమైఖ్య అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్,ఎం.ఎం.శెట్టి, కొర్లపాటి కోటబాబు, కుడుపూడి సత్తిబాబు, మైలే ఆనందరావు, మట్టా వెంకటేశ్వరావు,ఉందుర్తి నాగబాబు, వాసంశెట్టి పెదబాబు, రాయుడు షణ్ముఖ్, వాకపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి అనుమానాస్పద మృతి

**పిఠాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

పిఠాపురం పట్టణం అగ్రహారం ప్రాంతంలో నివాసం ఉంటున్న అనుపోజు శివ (35) ఉరి వేసుకుని మృతి చెందాడు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భార్యాభర్తలు ఇద్దరు గత నాలుగు రోజుల నుండి కుటుంబ విషయాల్లో తగదాపడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం భర్త అనుపోజు శివ, భార్య సుధారాణి లు రోజులానే కేకలు వేసుకుని గొడవ పెట్టుకున్నారు. ఇదిలా ఉండగా అదే రోజు మృతుడు శివ తమ్ముడు దత్తకి ఫోన్ చేసి బయటికి వెళ్దాం రా అని బయటకు వెళ్లిన వారిలో శివ ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికి వెళ్లిన అన్నయ్య గంటల వ్యవధిలోనే మృతి చెందినట్లు స్థానికుల నుండి తమ్ముడికి సమాచారం వచ్చింది. సమాచారం అందుకున్న మృతుడు సోదరుడు దత్తు ఇంటికి వచ్చేసరికి ఉరివేసుకొని మృతి చెందిన శివను స్థానికులు చూసి మృతదేహాన్ని బయట వేశారు. తన అన్నయ్య ఉరి వేసుకునే సమయానికి శివ భార్య సుధారాణి ఇంటి దగ్గర లేదు. దాంతో కుటుంబ సభ్యులు మృతి పై అనుమానం వ్యక్తం చేస్తు మృతుడు శివ అక్కలు ,తమ్ముడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సమాచారం అందుకున్న పోలీసులు హటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని వైద్య పరీక్షలు నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి:

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8, ప్రభాతవార్త,**



సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించే ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ , పోలింగ్ మెటీరియల్ భద్ర పరిచి, సామాగ్రి పంపిణి కి సమగ్ర కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత స్పష్టం చేశారు గురువారం ఉదయం స్థానిక శ్రీ రామారెడ్డి జెడ్పీపి బాలుర ఉన్నత పాఠశాలలో అనపర్తి నియోజక వర్గం కోసం ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని , స్ట్రాంగ్ రూమ్ ను రిటర్నింగ్ అధికారి ఎమ్. మాధురీ , ఇతర అధికారులతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ , ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాల లో భాగంగా అనపర్తి నియోజక వర్గం పరిధిలోని స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలనీ పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచి నియోజక వర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు ఈవిఎమ్ పరికరాలు, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపడం జరుగుతుందనీ అన్నారు . ఇందుకోసం అనువైన భవనాన్ని ఎంపిక చేయటం, అదే ఆవరణలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియ చేశారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టర్ల ను ఏర్పాటు చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకి వాటినీ అప్పగించడం జరుగుతుందనీ అన్నారు. ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

### పోలింగ్ కేంద్రం పరిశీలన :

అనపర్తి నియోజక వర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ మాధవీలత పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వివరాలూ, బి ఎల్ వో పేరు, ఫోన్ నెంబర్ పోలింగ్ కేంద్రం రూమ్ వద్ద, అదేవిధంగా స్కూల్ ఆవరణ లోనికి ప్రవేశించే గోడమీద ఆ కేంద్రం లోని మొత్తం పి ఏస్ వారీగా బీఎల్ వో వివరాలు, ఫోన్ నెంబర్ లను ఓటర్ల కోసం అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అనపర్తి ఆర్ వో ఎమ్. మాధురీ, సహయ ఈ ఆర్ వో లు అనపర్తి బి. నాగరాజు నాయక్, బిక్కవోలు డి. సునీల్ బాబు, రంగంపేట లతీఫ్ బాషా, పెదపూడి ఇంఛార్జి డి టి రామచంద్రా రెడ్డి , కళాశాల అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈవిఎమ్ లపై అవగాహన సదస్సు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

విద్యార్థులు ఈవిఎం లను ఉపయోగించడం తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ లో భాగంగా ఈవిఎం ల పై విద్యార్థుల కు అవగహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ విం ఎం మిషన్ ద్వారా ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. మనోహర్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహ రావు, విద్యార్థి జె ఏ సి చైర్మన్ కరాటం ప్రవీణ్, కె శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, డా. కె. హేమవిజిత, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో డీఎస్సీ మెటీరియల్

**పిఠాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ ప్రకటించిన సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులు శిక్షణ పొందుటకు శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో డీఎస్సీ మెటీరియల్ అందుబాటులో ఉందని గ్రంథాలయం నిర్వాహక కార్యవర్గం సభ్యులు కొండేపూడి శంఖరరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల విభాగంలో డీఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన మెటీరియల్ స్థానిక గ్రంథాలయం వద్ద అందుబాటులో ఉందని నిర్వాహకులు తెలిపారు. సంబంధిత స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తీర్ణత సాధించి అత్యున్నత ర్యాంకులు పొందాలన్నారు. ప్రతిరోజు గ్రంథాలయం ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుందని సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు పొందాలని గ్రంథాలయ కార్యవర్గం శుభాకాంక్షలు తో ఆహ్వానం పలుకుతుందన్నారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి

**దేవరపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):**



యాదవోలు గోపాలపురం రోడ్డులో సబ్ స్టేషన్ రోడ్డు లోపల గల జీడి మామిడి తోటలోకి యాదవోలు చెందిన చిలకా వెంకటేశ్వరరావు(48) క్యారేజీ తీసుకుని వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో మృతుని కుమారుడు సాయిరాం తోటలోకి వెళ్లి చూడగా అనుమానస్పదం గా మృతి చెందడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ కె. రామకృష్ణ ఎస్ ఐ కె. శ్రీహరి రావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బైక్ దొంగల అరెస్ట్

## - నాలుగు లక్షల విలువగల మోటార్ సైకిళ్ళు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :**

గత కొంతకాలంగా వాహనచోదకుల కళ్లుగప్పి వరుస మోటారుసైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న బైక్ దొంగలను ప్రకాష్ నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మోటార్ సైకిళ్ళ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశాలజారీచేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం, సెంట్రల్ జోన్ డిఎస్పీ కె విజయ్ పాల్ స్వీయ పర్యవేక్షణలో గురువారం పటిష్టమైన నిఘా ఏర్పాటుచేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు మోటార్ సైకిళ్ళ దొంగలను గత రాత్రి ప్రకాష్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నాలుగు, బొమ్మూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి. సుమారు నాలుగు లక్షలు విలువ గల ఐదు మోటార్ సైకిళ్లను వారి వద్దనుండి స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మోటారు సైకిళ్ళు చోరీలకు పాల్పడుతున్న నిందితులు తూర్పు గోదావరి జిల్లా, గోకవరం మండలం, తిరుమలాయపాలెంకు చెందిన అన్నదమ్ములు తోట రాజు, తోట నాగభూషణంలు సుమారు రెండు సంవత్సరాల క్రితం రాజమండ్రి విఎల్ పురం కు వచ్చారని, అక్కడ పలువురితో కలసి చెడు వ్యసనాలకు బానిసలై ఖర్చులకు, వ్యసనాలకు అలవాటు పడి డబ్బులు లేక మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తూ, వచ్చిన డబ్బులతో వీరు జల్సాలు చేస్తూ ఉండేవారన్నారు. ఈ క్రమంలో వీరి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి వీరిని అరెస్టు చేసి నట్లు అధికారులు తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి ముద్దయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చోరీ చేసిన మోటార్ సైకిల్స్ ను స్వాధీనము చేయడంలో ప్రతిభ కనబరిచిన ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.వి.ఎస్ సత్యనారాయణను సిబ్బంది ఎస్సైలు పి. ప్రేమ రాజు, బి. హరిబాబు, కానిస్టేబుల్స్ వి. నాగరాజు, పి. పోసిరాజు, సిహెచ్.శేషు, హోం గార్డ్ ఎన్.సూరిబాబులను జిల్లా ఎస్పీ అభినందించారు.



# వైయస్సార్ జగనన్న శాశ్వత భూ రక్షణ డేటాను సక్రమంగా భద్రపరచాలి

## : జాయింట్ కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథక సమగ్ర రీసర్వే కార్యక్రమాల ద్వారా సేకరించిన డేటాను భూమి యొక్క డిజిటల్ రికార్డులలో భద్రపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రీసర్వే మూడో దశ, గృహ నిర్మాణాలలో పురోగతి అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎవరూ రికార్డులను తారుమారు చేయకుండా. కోడ్ ఆధారిత స్మార్ట్ టైటిల్ కార్డ్ల పత్రాలు భూ యజమానికి జారీ చేయాలన్నారు. హక్కు పత్రాలలో ఆస్తి యజమాని పేరు ప్రత్యేక గుర్తింపు, ఫోటో మరియు కోడ్తో పాటు భవిష్యత్తులో జరిగే అన్ని లావాదే వీలు సురక్షితంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. భూమిపై హక్కుకు సంబంధించి భూ యజ మానికి హార్డ్ కాపీ కూడా జారీ చేయాలన్నారు.ఈ పథకం ద్వారా భూమి యొక్క నకిలీ రిజిస్ట్రేషన్ తనిఖీ చేయబడుతుందన్నారు.. భవిష్యత్తులో భూమి, ఆస్తులకు రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా ప్రజలకు అవగాహన పెంపొందించాలన్నారు.రోవర్లను అత్యాధు నిక సాంకేతిక పరిజ్ఞానా న్ని ఉప యోగించి భూమి సర్వే ఆధునిక పద్ధతిలో నిర్వహించాల న్నారు. గ్రామాల్లో గ్రామ కార్యదర్శి వద్ద ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేపట్టడం జరుగుతో%శీ%దన్నారు ప్రతి గ్రామం, వార్డుల వారీగా పట్టాదారుల వివరాలతోపాటు డిజిటల్ మ్యాప్ లు కూడా సిద్ధం చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారుల సొంతింటి కలను సాకారం చేయాలని ఇంజనీర్లను ఆదే శించారు. వివిధ రకాల పథకాలు మూలంగా మంజూరు కాబడిన గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవ డంతో పాటుగా లబ్ధిదారులకు మేలు చేకూర్చాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి శ్రీనివాసరావు, డిపిఓ వీ కృష్ణకు మారి, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూ ఎఫ్ ఎస్ ఇ కే చంటిబాబు, సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పథక సంచాల కులు ఎస్ మధుసూదన్, డి ఆర్ డి ఎ పి డి వి శివశంకర్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎం దుర్గారావు దొర, సిహెచ్వి భరత లక్ష్మి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కే భీమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# సమష్టి పోరాటంతోనే విజయం సాధ్యం

## నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి సత్యనారాయణ ఇన్‌ఛార్జి పరిచయ కార్యక్రమంలో జనసేనపార్టీలో పలువురు చేరిక



పి.గన్నవరంలో జనసేనపార్టీ ఇన్‌ఛార్జి గిడ్డి సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరిన వైసిపిశ్రేణులు

**వి.గన్నవరం(అంబాజీపేట), ఫిబ్రవరి 08,ప్రభాతవార్త..** సమిష్టి పోరాటంతోనే విజయం సాధ్యమవుతుందని,జనసేన,తెలుగుదేశం పార్టీల సారధ్యంలో పి.గన్నవరం నియోజకవర్గంలో ఇరుపార్టీల జెండాలను రెపరెపలాడించేందుకు గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలు కష్టించి పని చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన గిడ్డి సత్యనారాయణ పరిచయ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.పి.గన్నవరం జనసేనపార్టీ మండలశాఖ అధ్యక్షుడు సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన పరిచయ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు.అనంతరం గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం మండలం ఊడిమూడి లంకలో జన్మించి ప్రాథమి,ఉన్నతపాఠశాల విద్యతో పాటు జూనియర్ కళాశాల విద్యను పి.గన్నవరం,అంబాజీపేట మండలాలలో పూర్తిచేసానని,అక్కడ నుండి వేరే ప్రాంతాలలో 'లా' కోర్సు పూర్తిచేసి,తదనంతరం పోలీస్‌శాఖలో ఉద్యోగం చేసానన్నారు.నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఊడిమూడిలంక ఏడాదికి రెండుసార్లు వర్షం,వరదనీటితో నీట మునిగి భాహ్య ప్రపంచంతో రాకపోకలు లేక ఇబ్బందులు పడేవాళ్ళమన్నారు.ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత సొంత గ్రామానికి,మండలానికి ఏదో చేయాలని తపన పెరగిందన్నారు.వారానికి రెండు రోజులు సొంత గ్రామానికి వచ్చి జనసేన పార్టీ అభిమానిగా ఐదు నెలలుగా సేవా కార్యక్రమాలు చేస్తూవచ్చానన్నారు.తెలంగాణా రాష్ట్రంలో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తుండడంతో సంఘసేవకు ఉద్యోగ బాధ్యతలు అడ్డురావడంతో రాజకీయాల ద్వారా ప్రజాసేవ చేయాలని నిర్ణయానికొచ్చానని ఆయన తెలిపారు.సమాజానికి తనవంతుగా ఏదో చేయాలనే తపనతో ఆడంబరమైన జీవితాన్ని,కోట్ల రూపాయల సంపాదనను పక్కనపెట్టి జనసేనపార్టీని స్థాపించిన పవన్‌కల్యాణ్‌ను ఆదర్శంగా తీసుకున్నానన్నారు.ఈ ఏడాది జనవరి 31న ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి జనసేనపార్టీ తీర్థ పుచ్చుకున్నానని సత్యనారాయణ తెలిపారు.ఈ నెల 5న జనసేనాని పవన్‌కల్యాణ్ పిలిచి పి.గన్నవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారన్నారు. నాలుగునకనరేళ్ళుగా నియోజకవర్గానికి ఇన్‌చార్జి లేకపోయినా జనసైనికులు ఎంతో కష్టించి పార్టీని అభివృద్ధి బాటలో పయణింపజేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీతో పాటు,గ్రామ సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,వార్డు సభ్యులను గెలుపించుకుని పాఈర్ట గౌరవాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళారని అభినందించారు.

ఇప్పటి నుండి నిర్విరామంగా పని చేస్తూ,ఉమ్మడి పొత్తులో బాగంగా తెలుగుదేశం పార్టీతో పార్టీ కలిసి ఎన్నికల రణరంగంలోకి వెళదామన్నారు.

అనంతరం అంబాజీపేట మండలం చిరతపూడి గ్రామానికి చెందిన నక్కా నరేష్,కోట వీర వెంకట సత్యనారాయణల ఆద్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 దళిత కుటుంబాలు, పి.గన్నవరంనకు చెందిన మల్లాడి గోపి ఆద్వర్యంలో 40 మంది అగ్నికుల క్షత్రియులు జనసేనపార్టీ కండువాలును వేసుకున్నారు.

# రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధే ప్రధాన అజెండా కావాలి

## - భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) అనంతపురం జిల్లా కమిటీ

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో** రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన అజెండాగా మారాలని పలువురు ప్రముఖులు అభిప్రాయ పడ్డారు. సిపిఎం జిల్లా కమిటీ ప్రచురించిన అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు పుస్తకావిష్కరణ సభ నేడు స్థానిక ఎన్జిఓ హోమ్లో జరిగింది. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎం.చంద్రశేఖర్, నీటి రంగ నిపుణులు ఎస్.ఎం.బాషా, సామాజిక హక్కుల నాయకులు సత్యబోస్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్, మాజీ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, లలిత కళాపరిషత్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ ప్రసూన, మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు షేకన్న, రిటైర్డ్ తహశీల్దార్ జయరామప్ప, ఆర్టిసి ఉద్యోగుల సంఘం నాయకులు టిజిఎన్బరావు, రచయిత నానీల నాగేంద్ర, రాహుల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, వి.సావిత్రి, ఎస్.నాగేంద్రకుమార్, ఎం.బాలరంగయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా.గేయానంద్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలు కీలకమైనవి. ఈ రంగాలన్నింటిలో అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడి ఉన్నది. ప్రభుత్వాల విధానాలు, ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన కొన్ని అవకాశాలు కొద్ది మ ందిని సంపన్నులుగా మార్చగా, అత్యధికమందిని తీవ్ర పేదరికంలోకి నెట్టాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధికి దూరమైన గొంతులను, వారి బాధలను రానున్న ఎన్నికల అజెండాగా చేయడానికి సిపిఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎం.చంద్రశేఖర్ మాటా్లడుతూ.. అభివృద్ధి అంటే రోడ్లు, బ్రిడ్జిలు మాత్రమే కాదని మనిషజ అభివృద్ధి చెందేందుకు ఏమి చేశామన్నదే నిజమైన అభివృద్ధి అని ఆ దిశగా పాలకులు ఆలోచించడం లేదన్నారు. ఎస్ఎం బాషా మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి వనరులు అభివృద్ధి చేయకుండా ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికే పాలకులను నిలదీయాలన్నారు. సత్యబోస్ మాట్లాడుతూ.. ప్రభుత్వాల విధానాల ద్వారా దళితులు విద్య, వైద్య, ఉపాధికి దూరమవుతున్నారన్నారు. వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఖనిజవనరులు విస్తారంగా ఉన్న వాటి ఆధారంగా పరిశ్రమలు నిర్మించలేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, వారి పార్టీ నాయకులకు ఈ పుస్తకాన్ని అందజేస్తామన్నారు. దీనిపై వారి విధానం ప్రకటించాలని ప్రజల ద్వారా డిమాండ్ చేసే కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిలు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట నారాయణ, ముష్కిన్, కృష్ణమూర్తి, తరిమెల నాగరాజు, పోతులయ్య, రామాంజి నమ్మ, మసూద్, ప్రకాష్, వలి, ముత్తుజా, ఇర్ఫాన్, సురేష్, పరమేష్, బద్రీష్ పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ సభలో మాట్లాడుతున్న మానవ హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ చంద్రశేఖర్

# ముఖ్యమంత్రి జగన్ మహిళాపక్షపాతి : మంత్రి జోగి రమేష్



మహిళలకు ఆసరాచెక్కులు అందచేస్తున్న మంత్రి జోగి రమేష్

**గన్నవరం (కృష్ణాజిల్లా) ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి మహిళా పక్షపాతి అని రాష్ట్రగృహనిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ కొనియాడారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలోని సెయింట్‌ఆన్స్ ఇంగ్లీషుమీడియం పాఠశాల ఆవరణలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రమేష్ ఐదు గ్రామాలకు చెందిన 310 గ్రూపుల్లోని 3104మంది సభ్యులకు రూ.2.98కోట్ల రూపాయల నమూనా చెక్కును అందచేసారు. కంకిపాడు మండలంలోని 1209 సంఘాల్లోని 1295మంది సభ్యులకు రూ.11.29కోట్ల చెక్కును మంత్రి చెతులమీదుగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ మహిళల పేరిట ఎక్కువ సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రిగా దేశంలోనే జగన్‌మోహన్‌రెడ్డి ఒకటవస్థానంలో నిలిచారని చెప్పారు. మహిళలకు అమ్మఒడి, 45సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు సంవత్సరానికి రూ.18750లు చొప్పున ఐదుసంవత్సరాలలో రూ.75వేలు అందించామన్నారు. పేదపిల్లలు ఆంగ్లమాధ్యమంలో చదువకునేందుకు ప్రభుత్వపాఠశాలల్లో ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టిన సంగతి గుర్తుచేసారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అందిస్తున్నామని వివరించారు. గతంలో ఆరోగ్యశ్రీకార్డు ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందించగా నేడు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచినట్లు జోగి రమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు, మహిళాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమరావతిలో 'నిజం గెలవాలి'

## - తాడికొండ నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
## -ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం



బండారుపల్లి గ్రామంలోతూమాటి బాలయ్య కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందజేసిన భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా భువనేశ్వరి గురువారం తాడికొండ నియోజకవర్గంలో పర్యటించారు. ఈమేరకు ఐదుగురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. తొలుత ఉండవల్లిలోని తననివాసం నుంచి బయలుదేరిన భువనేశ్వరి ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామంలోని ' షిర్డీసాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రేగులగడ్డ గ్రామంలో కార్యకర్తల నల్లజర్ల చెన్నకేశవరావు కుటుంబాన్ని పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలే గత ఏడాది సెప్టెంబర్9న చెన్నకేశవరావు మృతిచెందారు.కాగా మృతుని కుటుంబ సభ్యులను కలిసి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆ కుటుంబాన్ని ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.అనంతరం తాడికొండ మండలం బండారుపల్లి గ్రామంలో కార్యకర్త తూమాటి బాలయ్య కుటుంబానికి వెళ్లి పరామర్శించారు. బాలయ్య గత సెప్టెంబర్ 9న చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో కన్నుమూశారు. బాలయ్య కుటుంసభ్యులను ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా భువనేశ్వరి అందజేశారు. అనంతరం తుళ్లూరు గ్రామంలో కార్యకర్త మోరం సాంబశివరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక సాంబశివరావుగత ఏడాది సెప్టెంబర్10న గుండెపోటుతో మృతిచెందారు. సాంబశివరావు కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందించారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన ఆశా వర్కర్ల చలో విజయవాడ



వడ్డేశ్వర సమీపంలో రాస్తారోకో చేస్తున్న ఆశావర్కర్లను చెదరగొడుతున్న పోలీసులు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల సంఘం(సీఐటీయు)ఇచ్చిన చలో విజయవాడ కార్యక్రమం గురువారం ఉద్రిక్తతకు దారి తీసింది.ఈ ఆందోళనకు రాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఆశా వర్కర్లను ఎక్కడిక్కడ ముందుగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..నాయకులను గృహనిర్భంధంలో ఉంచారు.ఈ పరిణామాల నడుమ కొందరు ఆశావర్కర్లు పోలీసులు కళ్ళుగప్పి విజయవాడ, మంగళగిరి చేరుకున్నారు. విజయవాడలో ఆశావర్కర్లు ఆందోళను ఉపక్రమిస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు,ఆశావర్కర్లు వాగ్వాదం తోపులాట జరిగింది. మేము ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని ఆందోళన చేస్తున్నాం,శాంతియుతంగా ఈ ఆందోళన చేస్తున్నాం,అడ్డుకోవడం న్యాయ,చట్ట సమ్మతం కాదని వారు పోలీసులతో వాదించారు. అయితే పోలీసులు వారిని బలవంతంగా లాక్కొని వెళ్ళి వాహనాల్లో ఎక్కించుకుని వెళ్ళారు. ప్రతిఘటించిన కొందరిపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని సీఐటియు నాయకులు ఆరోపిస్తున్నారు,పోలీసులు దౌర్జన్యకర దాడిలో తమకు పలువురికి గాయాలయ్యాయని వారు ఆరోపించారు.వడ్డేశ్వరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుమారు 100మంది ఆశావర్కర్లును నిర్బందించారు.ఈ కార్యాలయానికి సమీపంలో జాతీయ రహదారిపై రాస్తారోకో ఆందోళనకు ఉపక్రమించిన ఆశావర్కర్లును పోలీసులు అక్కడ నుంచి చెదరగొట్టారు.కాజా టోల్‌గేట్ వద్ద 15మందిని అరెస్ట్ చేసారు.పోలీసుల వైఖరిని సీపీఎం.సీఐటీయు నేతలు ఖండించారు.. ఆశావర్కర్లు మహిళలన్నది చూడకుండా వారి పట్ల అరాచక రీతిలో పోలీసులు ప్రవర్తించారని ఇందుకు సీఎం జగన్ బాధ్యుడని ఆరోపించారు.

# బాల్క సుమన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాల సంఘాల ఫోరం డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, తీవ్రమైన విమర్శలు చేస్తూ చెప్పులు చూపించడంపై తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల ఫోరం తీవ్రంగా ఖండించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలతో పూర్తిగా విఫలమైనందున తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశ్వసించి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తుచేసింది. ప్రజల విశ్వాసాన్ని పొందిన సిఎం రేవంత్‌రెడ్డిపై ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అహంకార బుద్ధితో, కెసిఆర్ మెప్పు పొందడానికి అర్థరహితమైన ఆరోపణలు బాల్కా సుమన్ చేశారని ఫోరం ఛైర్మన్ కె.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు నియోజకవర్గం ప్రజలు చెప్పులతో పరుగెత్తించి చిత్తు చిత్తుగా ఓడించినా బాల్కా సుమన్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.ఇసుక మాఫియా, భూదందాలు చేసి అక్రమంగా కోట్లకొద్ది ఆర్జించారని తెలిపారు.దళితుల సమాజిక న్యాయం కోసం పోరాటం చేయని దౌర్భాగ్యుడు బాల్కా సుమన్ అని, తన స్వప్రయోజనాల కోసం కెసిఆర్, కెటిఆర్‌లను పొగుడుతాడని తెలిపారు. బాల్కా సుమన్ చేష్టల ద్వారా దళిత సమాజం తలదించుకొని సిగ్గుపడేలా చేశారని, ఆయనను దళిత సమాజం నుండి వెలివేస్తున్నట్లు తీర్మానించి ప్రకటిస్తున్నామని తెలిపారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితులకు చెందకుండా దారి మళ్లించారని ఆరోపించారు.

# కోరుట్లలో ఒకరి దారుణహత్య

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని అర్భన్‌కాలనీ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల పక్క గల్లీలో గురువారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల ప్రకారం పట్టణంలోని మార్కండేయ టెంపుల్ వెనుక భాగంలో నివాసం ఉంటున్న అనుమల్ల వెంకట రమణ (50) పట్టణ శివారులోని అర్భన్‌కాలనీకి పనినిమిత్తం వచ్చాడు.

ఈక్రమంలో అదే కాలనీకి చెందిన వాసాల రఘు అనే యువకుడు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి పారిపోయినట్లు సమాచారం, ఈ దాడిలో రమణ తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. రమణ హత్యకు అక్రమ సంబంధమే కారణమా..? లేదా మరేదైనా కారణం ఉందా అన్న పూర్తి వివరాలి ్స తెలియాల్సి ఉంది.

# శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై జాతీయ సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (నిమ్స్మే)హైదరాబాద్ క్యాంపస్‌లో ఈనెల 15,16తేదీల్లో శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై 2రోజుల జాతీయ సదస్సును ఎనిర్వహించనున్నట్లు ఫ్యాకల్టీ వి.బి రాజేంద్రప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్ వర్మ, కులకర్ణిలు తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తేనేకు అంతర్జాతీయ స్థాయిలో విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో రాయల్ జెల్లీ, పోలెన్ బాల్స్, వ్యాక్స్,ప్రొపోలీస్, వెనమ్ వంటి హనీబీ ఉత్పత్తులను పెంచేందుకు గాను ఔత్సాహిక రైతులను ప్రోత్సహించేందుకు ఈసదస్సును నిర్వహిస్తున్నామన్నారు.దీనికి నేషనల్ బీబోర్డు అధికారులు, సైంటిస్టులు, తేనెటీగల పెంపకంపై అనుభవం ఉన్నవారు పాల్గొని భవిష్యత్‌లో తేనే ఇతర ఉత్పత్తులోని పెట్టుబడి అంశాలపై సమగ్రంగా చర్చిస్తారని తెలిపారు. ఈసదస్సులో అగ్రికల్చర్ ,ఆర్టికల్చర్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, అగ్రికల్చర్ యూనివర్సిటీ గ్రాడ్యూయేట్ విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

# మల్లారెడ్డి కళాశాలలో విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అనుమాస్పదస్థితిలో బీటెక్ చదువు తున్న విద్యార్థి హాస్టల్‌లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెబ్బరి మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఎండి మహ్మద్ (21) నగరంలో మేడ్చల్ మైసమ్మగూడ మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతూ అక్కడే హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా గత కన్ని రోజుల నుండి ఒంటరిగా ఉంటూ తోటి స్నేహితులతో ఏమి మాట్లాడకుండా ఉండేవాడు. బుధవారం తన రూమ్‌లో ఒంటరిగా ఉన్నాడు.

# పాలమూరు రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య



సింగోటం రాము (ఫైల్)

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దారుణం చోటుచేసుకుంది. యూసుఫ్‌గూడలోని లక్ష్మీనరసింహనగర్‌లో అర్ధరాత్రి హత్య జరిగింది. పాలమూరుకు చెందిన సింగోటం రాము అనే వ్యక్తి మర్మాంగాలతోపాటు గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేశారు. రాత్రి 11గంటల సమయంలో పదిమంది వరకు గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై దాడిచేసి హత్య చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. సింగోటం రాము నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. రాము రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, రాజకీయాలలోను ఆయన చురుకుగా పాల్గొనేవారు. గత శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈహత్య వెనుక రాజకీయ కోనాలు ఉన్నాయా, అనే ఉద్దేశ్యంతోనే ఎంక్వైరీ చేస్తున్నారు. ప్రస్తుతం బోరబండ ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్‌తో సహ ఐదుగురు నిందుతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం. అయితే ఈమర్డర్ కేసులో హనీట్రాప్ కోణం వెలుగులోకి వచ్చింది. హత్యకు ముందు యువతితో ఫోన్ చేయించి సింగోటం రామును యూసుఫ్‌గూడకు మనీగ్యాంగ్ పిలిపించింది. అతను రాగానే వలపన్ని హత్య చేశారు. అయితే గత కొంత కాలం నుంచి యువతితో రాముకు పరిచయం ఉన్నట్లు తెలుస్తుంది. రాముని చంపి ఫ్లాట్‌లో పెట్టామని కుటుంబ సభ్యులకు రౌడీ షీటర్లు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లిహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని రాము మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఇప్పటికే మనీగ్యాంగ్ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## అధికారంలో ఉన్నప్పడు బిసి, ఎస్సీ, ఎస్టీలు

# ఎమ్మెల్సీ కవితకు ఎందుకు గుర్తుకు రాలేదు?

## మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు


**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నప్పుడు మీకు బిసి, ఎస్సీ, ఎస్టీలు ఎందుకు గుర్తుకు రాలేదని ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితన మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఏ సంఘం దగ్గరికి వెళ్లకుండా ఫాంహౌజ్ దగ్గరికి వెళ్లి కెసిఆర్‌ను నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ నుంచి రాజ్యసభ సీటను మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఉద్యమకారుడు శ్రీకాంతచారి తల్లికి ఇవ్వాలని అడగాలన్నారు.

అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకాంతచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ సీటు ఇస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేయించి అవమానపరిచారన్నారు. దుబాయ్, అమెరికా, సింగపూర్‌లలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడంలో బిఆర్ఎస్ పార్టీ ప్రసిడెంట్ కెటిఆర్ బిజిగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు ఒప్పుకుని కెసిఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాసి క్షమాపణ అడగాలని, వారు చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసుకోవాలన్నారు.

# ప్రతిపక్ష నేతకు చిన్నఛాంబర్ అవమానకరం :బిఆర్ఎస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్ (ఎల్‌వోపి) కార్యాలయం మార్పుపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్ష నేతకు చిన్న రూమ్ కేటాయించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌లతో కలిసి మాట్లాడుతూ "ప్రతిపక్ష నేతలకు చిన్నఛాంబర్ కేటాయించడం అవమానకరం. ఎల్‌ఓపి ఛాంబర్ స్పీకర్ కావాలని అడిగితే ఆయనపై గౌరవంతో ఇచ్చాం. ఆసందర్భంలోనే మాఎల్‌వోపికి పెద్ద ఛాంబర్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ చిన్నగది కేటాయించారు అదికరెక్ట్ కాదు. మేం అధికారంలో ఉన్నప్పుడు 5గురు సభ్యులున్నప్పుడు కూడా కాంగ్రెస్‌కు ఎల్‌వోపి రూమ్ ఇచ్చాం.కావున పెద్దఛాంబర్ కేటాయించాలని స్పీకర్‌ను కోరాము "అని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన దగ్గర ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతన్నాయని సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే అన్న విషయం మరిచిపోతున్నారన్నారు. సంగారెడ్డిలో ఓడిపోయిన ఎమ్మెల్యే భార్యకు ప్రోటోకాల్ ఇస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఆర్డీవో కూడా ఆలానే చేస్తున్నారన్నారు. దీంతో ఆర్డీవోపై ఫిర్యాదు చేశామని చెప్పారు. ఓడిపోయిన కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలకు పోలీస్ ఎస్కాట్ వెయికిల్స్ ఇస్తున్నారన్నారు. దీనిపై డిజిపి ఆలోచించాలని ప్రభుత్వాలు వస్తాయి పోతాయి ,ముఖ్య మంత్రులు వస్తారు పోతారని ప్రజాస్వామ్యాని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలైన ఆరుగ్యాంరెంటీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేక పోయింద న్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతలక్ష్మారెడ్డిలతో కలిసి మాట్లాడారు. మహలక్ష్మీ పథకం కింద మహిళలకు 2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాట లేదని.. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్కమాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇచ్చే విషయాన్ని ప్రస్తావించలేదన్న హరీష్‌రావు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారన్నారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదని, కాంగ్రెష్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్టను దిగదార్చిందన్నారు. 'ప్రజావాణి' కార్యక్రమం ప్రభావం చూపించలేకపోయిందని రోజూ విజ్ఞప్తులు స్వీకరిస్తామని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క రోజు మాత్రమే వెళ్లారన్నారు. అలాగే ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని ప్రభుత్వం చెబుతుందని వాటిని పాక్షికంగానే అమలు చేశారన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఆరోగ్యశ్రీ ప్రస్తావన లేదంటే దాని అమలు సరిగ్గా లేదని చెప్పకనే చెప్పారని విమర్శించారు.

# మహిళలకు బలాన్నిచ్చే బాదం !



ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందామా !

✦. బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి.

✦ ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

✦. ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

✦ బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది.

✦ శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. □

# పెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది..

ఆస్తిపాస్తుల అమ్మకాలు, కొనుగోళ్ల విషయాల్లో పురుషులే ముందుంటారనుకుంటారు చాలామంది. వీటిపై వాళ్లకే పూర్తి అవగాహన ఉంటుందనుకుంటారు. కానీ ఈ భావన తప్పని రుజువు చేశారు ముంబయికి చెందిన ప్రతికా గుప్తా. ప్రముఖ ఫ్యాషనర్, ఇంటీరియర్ డిజైనర్ అయిన ఆమె. లక్షలు, కోట్లు కాదు.. ఏకంగా వందల కోట్లకుపైగా విలువ చేసే అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు. ఆకాశాన్ని ముద్దాడేలా అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఉన్న ఈ ఫ్లాట్ విలువ అక్షరాలా రూ.116.42 కోట్లు. గతేడాది చివర్లో జరిగిన ఈ డీల్.. ఆ ఏడాది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది తొలి వారంలో ఈ ఫ్లాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో.. దీని యజమానురాలు ప్రతికా పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

ఖరీదైన భవన సముదాయాల్ని, ఎత్తైన ఆకాశహర్మ్యాలను ఆశ్చర్యంగా అలా చూస్తుండిపోతాం. ఇలాంటివి కట్టాలన్నా, కొనాలన్నా ఓ రేంజ్ ఉండాలనుకుంటాం. అలాంటి ఎత్తైన భవన సముదాయాల్లోని ఓ ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక.



**సముద్రపు అందాలతో కనువిందు ....**
ముంబయిలోని అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఒకటి. జంట భవనాలైన ఇవి కింద పోడియం ద్వారా కలిసిపోయి ఉంటాయి. వీటిలో టవర్-ఎ కంటే టవర్-బి కాస్త ఎత్తైనది. సుమారు 260 మీటర్ల (853 అడుగులు) ఎత్తైన టవర్-బిలో మొత్తం 66 అంతస్థులుంటాయి. ఇందులోని ఫ్లాట్లను వ్యక్తిగత నివాస స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారు. ఇక దాదాపు 255 మీటర్ల (839 అడుగులు) ఎత్తైన టవర్-ఎలో 52 అంతస్థులున్నాయి. దీన్ని హోటల్‌గా వినియోగించుకుంటున్నారు. ఇక ఈ రెండు భవనాల్ని కలిపి ఉంచే పోడియం విస్తీర్ణం 12,138 చదరపు అడుగులు. ఇందులో రెస్టరంట్లు, బాల్‌రూమ్స్.. వంటి సదుపాయాలతో పాటు 8 కారు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నాయి. ఆకాశాన్ని ముద్దాడేలా ఉన్న ఈ ఎత్తైన భవంతులు.. పశ్చిమాన అరేబియా సముద్రానికి అభిముఖంగా ఉండడంతో.. సముద్రపు అందాలు అచ్చెరువొందిస్తున్నాయని చెప్పచ్చు.

**ఎందుకంత ఖరీదు ..** ఇక ఈ భవనాల్లోని హోటల్స్, నివాస స్థలాల్లోని విలాసవంతమైన సదుపాయాలు, స్విమ్మింగ్ పూల్స్. పడకగదేలే. ఇంటీరియర్స్. అక్కడుండే వారికి స్వర్గపు అనుభూతుల్ని పంచుతాయని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక రాత్రి పూట వెలుగుల్లో ఈ రెండు భవన సముదాయాల అందాలు మరింత రెట్టింపవుతాయట! ఇన్ని సదుపాయాలున్నాయి కాబట్టే ఈ భవనాల్లాగే వీటిలోని ఫ్లాట్ల ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతోంది. ఇంతటి ఖరీదైన, విలాసవంతమైన, అందమైన నివాస స్థలాన్ని గతేడాది రూ.116.42 కోట్లకు కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక. దీంతో గతేడాది ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది జనవరి 7న దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తైంది. ఇందుకు సుమారు రూ.5.82 కోట్లు వెచ్చించారు ప్రతిక. ఇలా ఒంటి చేత్తో ఇంతటి ఖరీదైన ఆస్తి ఒప్పందం చేయడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆమె పేరు మార్మోగుతోంది.

**ఫ్యాషనర్.. ఇంటీరియర్ !.......**
వందల కోట్ల విలువ చేసే ఖరీదైన ఫ్లాట్ కొనుగోలు చేసి వార్తల్లోకెక్కిన ప్రతిక వృత్తిరీత్యా ఫ్యాషనర్. ఇంటీరియర్ డిజైనర్ 'నిఫ్ట్', పెర్ల్ అకాడమీ ఆఫ్ ఫ్యాషన్.. వంటి ప్రముఖ



విద్యాసంస్థల్లో ఫ్యాషన్ విద్యనభ్యసించిన ఆమె.. అంజుమన్ ఫ్యాషన్స్ లిమిటెడ్‌తో తన ఫ్యాషన్ కెరీర్ ప్రారంభించారు. 2009-2011 వరకు 'అంజు మెదీ' సంస్థలో డిజైనర్‌గా పనిచేశారు. ఇక 2017లో తన భరతనకుల్ అగర్వాల్‌తో కలిసి 'ప్రతిక నకుల్' పేరుతో ఫ్యాషన్ లేబుల్‌ని ప్రారంభించిన ఆమె.. స్వదేశీ, పాశ్చాత్య సంస్కృతులిన రంగరించి విభిన్న రకాల దుస్తుల్ని రూపొందించారు. ఈ క్రమంలో తనదైన ఫ్యాషన్ సెన్స్‌తో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఫ్యాషన్ ప్రియుల మనసు దోచుకున్నారామె. ఎప్పటికైనా ఓ ఇంటీరియర్ బ్రాండ్‌ని ప్రారంభించాలనేది ప్రతిక చిరకాల కోరిక. దీన్ని 2022లో నెరవేర్చుకున్నారామె. ఈ క్రమంలోనే ఇంటీరియల్ డిజైనింగ్ సంస్థను ప్రారంభించిన ఈ బిజినెస్ ఉమన్. ఈ వేదికగా భారతీయ పాశ్చాత్య సంస్కృతుల్ని మేళవించి విభిన్న గృహాలంకరణ వస్తువుల్ని తయారుచేస్తున్నారు. ఇలా తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ.. పలు దేశ, విదేశీ ఇంటీరియర్ బ్రాండ్స్‌తోనూ కలిసి పని చేస్తున్నారు ప్రతిక. ప్రస్తుతం ముంబయి, హైదరాబాద్‌లలో స్టోర్లు తెరిచి.. తన ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేస్తున్నారామె. గృహాలంకరణలో అతివల అభిరుచులు, ఊహలు, భావ వ్యక్తీకరణలకు ప్రాధాన్యమిస్తూ వస్తువులు తయారుచేస్తున్నాం. అని చెబుతోన్న ప్రతిక.. మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా రాణించచ్చని తన విజయంతో నిరూపిస్తున్నారు. □

# నీళ్లు చిందవిక !



చిన్నచిన్న గిన్నెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేస్తాం. లేదంటే సింక్ చుట్టూ పేరుకుపోయి వికారంగా కనిపిస్తాయి. కడిగే పని తేలిగ్గానే అయిపోతుంది. కానీ.. చుట్టూ నీళ్లు చిందడం, దుస్తులు తడవటమే చిర్రాస్తుంది. ఆ బాధ నుంచి తప్పించేందుకు స్ప్లాష్ గార్డ్ బోర్డ్ వచ్చేసింది. దీన్ని సింక్‌కు అమర్చితే ఇక నీళ్లు చిందవు. నాణ్యమైన మెటీరియల్‌తో తయారై నందున ఎక్కువ కాలం మన్నుతుంది. ఇదెంత మెత్తగా ఉంటుందంటే అమర్చేటప్పుడు తీసి శుభ్రం చేసేటప్పుడు చేతులకు ఇబ్బంది ఉండదు. స్టీలు, చెక్క కాదు కనుక తుప్పుపట్టదు. అరిటాకు లాంటి ఈ సాధనం వంటింటి అందన్నీ పెంచుతుంది. □

# కలసి పని చేసుకోవాలి..

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగిపోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకి దారితీస్తుంది. అలా కాకుండా



ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలి.

◆ పనులన్నీ చకాచకా చేసేయాలన్న తొందరమాని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు. ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి.

◆ ఇంటి పట్టునుండే మహిళలు అన్ని పనులూ తామే చేసుకోవాలి అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కదాన్నే చేసుకోవడం కష్టం అవుతోందన్న విషయాన్ని విడమరచి చెప్పండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు.

◆. ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించు కుంటారు. □

# ప్రశ్నలు కావు నైపుణ్యాలు ..

పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..

**పరిచయం..** హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయిలు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖంలోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానికి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. .చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.



**పడేయొద్దు..** పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. ఉనననవాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది. □

# పటికతో ప్రయోజనాలెన్నో..

అందరికీ తేలిగ్గా దొరికే పదార్థం పటిక, కానీ దీన్నెలా ఉపయోగించాలో చాలామందికి తెలియదు.

**నీటిని శుభ్రపరచటంలో....** వర్షం పడ్డప్పుడో లేదా ట్యాంక్‌లో నీళ్లు అడుగున ఉన్నప్పుడో నీళ్లు మురికిగా రంగు మారి ఇంట్లోకి వస్తుంటాయి.



అలాంటప్పుడు చిన్న పటిక ముక్కనొకదాన్ని నీళ్లున్న బకెట్‌లో వేసేనత సరి. అవి శుద్ధి అవుతాయి.

**దుర్వాసన తొలగలంటే...**
వంటగది గట్టు మీదమరకలు, జిడ్డు తొలగించాలన్నా బాత్‌రూమ్ వంటివి శుభ్రం చేయాలన్నా సరే, ఇది బాగా ఉపయోగపడుతుంది. ఓ జగ్గు వేడి నీళ్లల్లో చిన్న పటికను వేసి పది నిమిషాలు నానబెట్టాలి. ఆ తర్వాత వస్త్రాన్ని అందులో ముంచి మురికిగా ఉన్నచోట తుడిచేస్తే సరి. మరకలు పోయి, చక్కగా మెరుస్తుంది. ఫ్రిజ్ దుర్వాసన వస్తోంది? అయితే పటిక ముక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. ఇది చెడు వాసనను తొలగిస్తుంది.

**వంటి నొప్పికీ...** ఒక్కోసారి పంటి నొప్పి వేధిస్తుంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. మాట్లాడటానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాంటప్పుడు పటికను వేడి నీళ్లలో వేసి కరిగాక ఆ నీళ్లతో పుక్కిలించుకుంటే సరి. నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. చిగుళ్లలో రక్తస్రావం సమస్య ఉంటే. పటిక నీళ్లతో నోటిని శుభ్రపరచుకోండి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సమస్యతీనరవతను తగ్గించటమే కాకుండా, నోటి దుర్వాసననూ అరికడతాయి. □

# మిరియాల ఘాటే వేరయా !

రోజూ తాగే చాయ్‌లో కాస్తంత మిరియాల పొడి వేశామంటే. కొంచెం తియ్యగా, కొంచెం ఘాటుగా భలే ఉంటుంది. కాయలీఫ్లవర్ కూరలో అర చెంచా పెప్పర్ చల్లామంటే. ఆ రుచికి రెండు ముద్దలు ఎక్కువ తినేస్తాం. పొంగలి, దద్ధ్యోదనం లాంటివి అంత టేస్టీగా ఉంటాయంటే అదంతా మిరియాల చలవే. చాలా వంటకాల్లో పెప్పర్. పెద్దక్కయ్య పాత్ర ధరించేసి బ్రహ్మాండమైన రుచి తెప్పిస్తుంది. ఇక ఆరోగ్యం చేకూర్చడంలో అయితే.. మనల్ని ఎప్పుడూ కనిపెట్టుకుని ఉండే అమ్మలా అనిపిస్తుంది. ఇంతకీ మిరియాల వల్ల ఎన్నెన్ని లాభాలున్నాయో తెలుసా.. జలుబు, దగ్గుల నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. హానిచేసే సూక్ష్మ క్రిములను నశింపచేసి, మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. ఇవి పదార్థాలకు ప్రత్యేక వాసన, రుచి ఇస్తాయి. ఆకలి పెంచుతాయి.



రక్తంలో చక్కర స్థాయిని, కలెస్ట్రాల్ లెవెల్‌ని తగ్గిస్తాయి. ఎలర్జీలు, క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. పోషకాలను గ్రహించడంలో తోడ్పడతాయి. చర్మ, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. రోజంతా ఉల్లాసంగా, హుషారుగా ఉంటుంది. వీటిలోట్ల ఉండే యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపు వంటి ఇబ్బందులను నివారిస్తాయి. నిజంగా ఔషధమే కదూ! ఇంత మేలు చేసే మిరియాలను ఏదో రూపంలో తరచూ తిందాం. □

# అవధుల్లేని ఆనందం..

పరిష్వంగం అంటే కౌగిలింత. ఇది ఆత్మీయతను వ్యక్తం చేసుకునే సూచిక. అందులోని మధురిమ ఒక తీపిగుర్తుగా మిగిలిపోతుంది. ఆప్తులైనవారు. ఎడబాటు తర్వాత కలిసినప్పుడు చేసుకునే పరిష్వంగం వర్ణించనలవికానిది. ఆ కౌగిలింతలో తమ మధ్య అనురాగం మినహా దేనికీ చోటు లేదన్నట్లు ఉంటుంది. పరిష్వంగం ఆత్మీయతను తెలియజేయడమే కాదు. ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ ఇస్తుంది. పెద్దలు లేదా గురువు స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రత్యేక సందర్భంలో దగ్గరకు తీసుకుంటే. అది జీవితంలో మర్చిపోలేని మధురమైన అనుభూతిగా నిలుస్తుంది.



మనకు నచ్చిన, మనం మెచ్చిన వ్యక్తిని ఆలింగనం చేసుకుని ఆత్మీయతను చాటుతాం. ఆ కౌగిలింతలో తెలియని తియ్యదనం, దగ్గరితనం కనిపిస్తాయి. అందులో సాంత్వన, ఓదార్పు ఉంటాయి. రామాయణంలో హనుమ, సీత జాడ తెలుసుకుని, ఆమె నుంచి చూడామణి గుర్తుగా తీసుకుని.. శ్రీరాముడి వద్దకు వచ్చాడు. అప్పుడు హనుమతో రామచంద్రుడు నువ్వు చేసిన ఈ సాయానికి నేనేం ఇవ్వగలను? అంటూ గాఢంగా ఆలింగనం చేసుకున్నాడు.రాముని కౌగిలింతతో ఆ పరమ భక్తుడి ఆనందానికి అవధులు లేకపోయాయి. హనుమకు తన ప్రభువు పరిష్వంగం కంటే కావలసింది ఏముంది. □

ఆధ్యాత్మికం


# ముఖాన్ని ఇలా శుభ్రం చేసుకోవాలి..



**చలికాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత సులభం కాదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తుతుంటాయి. అయితే వీటనిననంటికీ మనకు తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు.**
ముఖ్యంగా ముఖాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే అక్కడి చర్మ ఆరోగ్యం దెబ్బతిని అంద విహీనంగా మార్చుతుందంటున్నారు. అదే ముఖం కడుక్కునే క్రమంలో కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తేతే చర్మ ఆరోగ్యంతో పాటు ఇటు అందమూ ఇనుమడిస్తుందంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..

**'నురగ'కు బదులు అవి ..** ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందంటున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మానినన తేమగా, మృదువుగా ఉచండుకోవచ్చని చెబుతున్నారు.

**డబుల్ క్లెన్సింగ్ వద్దే వద్దు.....** కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది డబుల్ క్లెన్సింగ్ పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకేసారి రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం అన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం, నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారిపోతుందంటున్నారునిపుణులు. అంతేకాదు.. మేకప్ ఉపయోగించకుండా, మొటిమలు జిడ్డుదనం.. వంటి సమస్యలేవీ లేనివారు ఈ తరహా పద్ధతికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదంటున్నారు. ఇక మిగతా వారు కూడా తమ చర్మతత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని, నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.



**అతి అనర్థమే...** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే క్రమంలో 'ఎక్స్‌ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. మరీ ముఖ్యంగా చలికాలంలో ఈ ప్రక్రియ మితిమీరితే మృతకణాలు తలగిపోవడం అటుంచితే.. చర్మం ఎక్కువగా పొడిబారిపోతుంది. కాబట్టి వారానికి రెండుసార్లు, అదీ ఇంట్లో తయారుచేసిన స్క్రబ్‌తో రాత్రి పడుకునే ముందు ముఖాన్ని మర్దన చేసుకుంటే ఫలితం ఉంటుందంటున్నారు.

**ఇవి కూడా !.....** ✱. ముఖం శుభ్రం చేసుకోవడానికి వేడి నీళ్లు కాకుండా.. చల్లటి నీళ్లు, గోరువెచ్చటి నీళ్లు వాడితే చర్మం పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.

✱ మేకప్‌ను తొలగించుకోవడానికి మిసెల్లార్ వాటర్‌ని ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే చలికాలంలో రోజుకొక్కసారైనా వీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం పొడిబారకుండా చక్కగా శుభ్రపడుతుంది. ముఖ్యంగా ఉదయం లేవగానే, జిమ్ నుంచి వచ్చాక.. ఇలా పలు సందర్భాల్లో చర్మం అలసటను దూరం చేసి ముఖాన్ని మెరిపిస్తుంది.

వీటిలో పాటు చర్మం పొడిబారకుండా చేసి మృదువుగా ఉండడంలో 'సి', 'డి', విటమిన్ల పాత్ర కీలకం. కాబట్టి ఆయా విటమిన్లు పుషనకలంగా లభించే ఆహారంతో పాటు.. అతనయవసరమైతే నిపుణుల సలహా మేరకు వీటిని సప్లిమెంట్లరూపంలోనూ తీసుకోవచ్చు. □



## ఈతరం బ్యాటర్లలో వాళ్లిద్దరే భేష్!

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసలు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ ఉత్తమ బ్యాటర్లని కొనియాడారు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియ జేస్తాయన్నాడు. భారత్‌వర్సెస్ ఇంగ్లండ్‌మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయ్యాడు. తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా రెండో టెస్ట్‌లోభారత్ గెలిచింది. మూడోట ఎస్ట్‌ఫిబ్రవరి 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో జోరూట్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. టెస్ట్‌సిరీస్‌లోభారత్ కూడా దూకుడుగా ఉంది. కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిండియా బలంగానే ఉంది. ఈతరం క్రికెటర్‌లలోకోహ్లీ, రోహిత్ ఉత్తమ ప్లేయర్లు. అందులో ఎలాంటి సందేహంలేదు. వారు సాధించిన ఘనతలే వీటిని సూచిస్తాయన్నాడు. సీనియర్ ఆటగాళ్లయిన ఈ ఇద్దరూ మిగిలినవారికి స్ఫూర్తినిస్తారన్నాడు. భారీ స్కోర్లుచేయకుండా ఆపేందుకు మావ్యూహాలుంటాయని, త్వరగా ఔట్‌చేస్తేనే దాదాపు మాకు మ్యాచ్‌పై పట్టు ఉంటుందని, ఒక్కోసారి వాళ్లిద్దరూ క్రీజులో ఉంటే ఆపడం చాలాకష్టమేనని జోరూట్‌చెప్పాడు. ఇక మూడో టెస్ట్‌తోపాటు నాలుగోటెస్ట్‌కు కూడా కోహ్లీ దూరంగా ఉంటాడన్నది తెలిసిందే. రెండో బిడ్డకు తండ్రి అవుతున్నందున కోహ్లీ తన కుటుంబంతో గడపాలనే నిర్ణయించుకున్నాడు.

## ఇంగ్లండ్ సిరీస్‌లో అయ్యర్‌కు గడ్డుకాలం!



**ముంబయి:** భారత జట్టు స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. పునరాగమనం తర్వాత ఆసియాకప్‌లో చెలరేగిన అయ్యర్ టెస్టుల్లో మాత్రం అదేజోరుచూపలేకపోతున్నాడు. స్పిన్ స్పెషలిస్టుగా ముద్రపడిన ఈ యంగ్‌స్టర్ వరుసగా నాలుగు టెస్టుల్లో కనీసం ఒక్క అర్ధసెంచరీకూడా కొట్టలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్‌తో చివరిమూడు టెస్టుల్లో ఆతడిపై వేటు పడనుంది. వన్డేల్లో దంచి కొడుతున్న అయ్యర్ టెస్టుల్లో మాత్రం తేలిపోతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటన వైఫల్యాన్ని ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తూ నిరాశపరుస్తున్నాడు. అ్యర్ ఇప్పటివరకూ ఎనిమిది ఇన్నింగ్స్‌లో వరుసగా 31,6,0,4 నాటౌట్‌గా నిలిచాడు. 35,12,27,29రన్స్ సాధించాడు. దాంతో ఆతడిపై వేటు వేయాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్‌తో రెండు టెస్టులు ముగియడంతో ఇతర మూడు టెస్టులకు బిసిసిఐ ప్రకటించిన స్కాడ్‌లో అయనయర్‌స్థానంలో ఎవరిని ఎంపికచేస్తారో చూడాలి. కోహ్లీ సిరీస్‌మొత్తం దూరం అవుతాడన్న వార్తల్లో రజత్‌పటీదార్‌కు మరొక మ్యాచ్ ఆడేఛాన్స్ ఉంది. గాయం కారణంగా దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు ఫిట్‌నెస్‌సాధిస్తే భారత్‌కు బ్యాటింగ్ కష్టాలు తప్పినట్లే. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్‌గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఈనెల 15వ తేదీ జరుగుతుంది.




## బుమ్రా,ఆండర్సన్‌లు అద్భుత పేసర్లు!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక అసాధారణ క్రికెటర్ అని రెండో టెస్టులో భారత్; ఇంగ్లండ్‌ప్రధానపేసర్లు ఇద్దరూ చెలరేగిపోఎయారని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ పిచ్‌పై పేసర్లకు పెద్దగా సహకారం లేనిపరిస్థితుల్లోను 14 వికెట్లు తీయడం ఆశ్చర్యమేనన్నాడు. బుమ్రాగురించి ప్రత్యేకించి చెప్పడానికి మాటలు రావడంలేదని, అతడొక అసాధారణ బౌలర్ అన్నాడు. కేవలం పేస్ బౌలింగ్‌లోనే తన నైపుణ్యం కనిపించడం కాకుంబా బంతిని స్వింగ్‌చేయడంలో దిట్ట అన్నాడు. స్పిన్‌పిచ్‌పైనా రివర్స్ స్వింగ్ రాబట్టి వికెట్లు తీసాడని క్లార్క్ చెప్పాడు. పేస్‌బౌలర్లలో ఒకవయసు వచ్చాక పేస్ తగ్గుతుందని, అలాగే బౌలింగ్ వేసే సామర్థ్యం కూడా కుంటుపడుతుందని, కానీ 41 ఏళ్ల ఆండర్సన్‌మాత్రం ఇప్పటికీ ఉత్సాహంగా బంతులను సంధించడం అభినందనీయం అన్నాడు.
రెండో టెస్టులో దాదాపు 35 ఓవర్లు బౌలింగ్ వేసాడని, ఆతడి కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసాడన్నాడు. గాయాలబారిన పడినా ఆండర్సన్ బౌలింగ్ దూకుడు ఏమాత్రతం తగ్గలేదని,అ ందుకే ఆతడు ఎంతకాలం ఆడాలనిభావిస్తాడో అప్పటివరకూ కొనసాగాలని ఇంగ్లండ్ తరపునచాలా రికార్డులు సాధించాడని మైకెల్ క్లార్క్ అన్నాడు. బెన్‌స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్‌కూడా సీనియర్ బౌలర్లకు స్వేచ్ఛనీయాలని సూచించాడు.

## ఐపిఎల్‌కు స్నేహితుడి బ్యాట్‌తో ధోనీ ప్రాక్టీస్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024కోసం ఎంఎస్‌ధోనీ సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం ఆతడు నెట్‌ప్రాక్టీస్‌లో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కేవలం ఐపిఎల్‌కే పరిమితమైన సంగతి తెలిసిందే. కెప్టెన్‌కూల్‌మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవలే కోలుకున్నాడు. ఇపుడు సాధన ప్రారంభించాడు. ప్రైమ్ స్పోర్ట్స్ అనే స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో ధోనీ నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తున్నాడు. దీనితో అభిమానులు ఆకంపెనీ గురించి వెతికే పనిలో పడానడరు. తన చిన్ననాటి స్నేహితుడు పరమ్‌జీత్‌సింగ్‌కు చెందిన స్పోర్ట్స్ షాప్‌ను ధోనీ ప్రమోట్‌చేస్తున్నట్లు తేలింది. కెరీర్‌ప్రారంభంలో ఆతడికి తన స్నేహితులు ఎంతగానో సహకరించారు. తరచూ వారిగురించి ధోనీ చెపుతూ ధోనీ చెపుతుండేవాడు. ఇటీవల చాలాసమయం స్నేహితులతోనే గడిపిన ఫోటోలను షేర్‌చేసుకున్నాడు. 2016లోఒ ధోనీపై వచ్చిన సినిమాలోనూ వారి స్నేహబంధానిన చక్కగాచూపించారు. గత ఏడాది సీఎస్కేను విజయపథంలో నడిపించిన దోనీ మళ్లీఛాంపియన్‌గా నిలపాలనే లక్ష్యంతో బరిలోకి వస్తున్నాడు.

## ఇండియన్ వెల్స్‌కోసం టెన్నిస్‌స్టార్లు పోటీ!



**కాలిఫోర్నియా:** స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్‌లు ఒక మెగా టోర్నీకి సిద్ధం అవుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో టైటిల్‌పోరుకు ముందే ఇంటిదారిపట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్ టోర్నమెంట్‌లో బరిలోకిదిగుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్;యువకెరటం కార్లోస్ అలనకరాజ్‌లు వీరికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మహిళల విభాగంలో ఆసీస్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియాటెక్‌లు ఫేవరేట్లుగాపోటీ పడుతున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3నుంచి 17వ తేదీవరకూ కాలిఫోర్నియాలో జరుగుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో చెలరేగుతాడనుకున్న నాదల్‌గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న ఆతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటిపి 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు. మరోవైపు ఇటలీ యువకెరటం జన్నిక్ సిన్నర్‌చేతిలో సెమిఫైనల్‌లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని అరంభించాలన్న కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకెఓవిచ్‌కు మంచి రికార్డు ఉంది. ఆతడు ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అయితే సిన్నర్, అలనకరాజ్‌లు బరిలోకి దిగుతుండటంతో ఈసారి టైటిల్ ఎవరు సాధిస్తారన్న ప్రశ్న నడుస్తోంది.

## టి20ప్రపంచకప్‌కు ఆరోన్‌ఫిచ్ టీమ్ ఎలెవెన్ ఇదే!




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్‌ఒకటవ తేదీనుంచి ఈ మెగాటోర్నీ ఆరంభం అవుతోంది. అయితే ఈక్రికెట్ మహాసంగ్రామానికి ఇంకా నాలుగునెలల వ్యవధి ఉన్నప్పటికీ మాజీక్రికెటర్లు అంచనాలు, అభిప్రాయలు ఇప్పటినుంచే మొదలెట్టేసారు. తాజాగా ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ టి20 ప్రపంచకప్‌కు తమ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఎంపికచేసారు. పొట్టి వరల్డ్‌కప్‌లో భాగం అయ్యే ఆసీస్ ప్లేయింగ్ ఎలవెన్‌లో ఓపెనర్లుగా డేవిడ్‌వార్నర్, ట్రావిస్ హెడ్‌ను ఎంపికచేసిన ఫించ్ స్టార్ ఆటగాడు స్టీవ్‌స్మిత్‌కు తుదిజట్టులో చోటివ్వలేదు. ఫస్ట్ సెకెండ్ డైన్‌లో మిచెల్‌మార్ష్,గ్లెన్ మాక్స్‌వెల్‌కు చోటిచారు. పిచ్‌పరిస్థితులను బట్టి మార్కస్ స్టొయినిస్, మాత్యూ షార్ట్‌లో ఒకరికి ఛాన్స్ ఇవ్వాలని ఫించ్ అన్నాడు. వికెట్‌కీపర్‌గా జోష్ ఇంగ్లిష్ ఫినిషర్‌గా యువ ఆటగాడు టిమ్‌డేవిడ్‌కు చెఓటిచ్చాడు. ఇక పేసర్ల కోఎటాలో పాట్ కమిన్స్, మిచెల్‌స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో ఆడమ్ జంపా ఒక్కడికే చోటు దక్కింది.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అదానీ

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధన వంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 130 శాతం వరకు లాభపడింది. ఈ వారంలోనూ ఆ ర్యాలీ కొనసాగుతోంది. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్టస్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఆయన సంపద దాదాపు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం



కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. మరోవైపు ఇదే విషయంపై దృష్టిపెట్టిన సెబి 22 అంశాల్లో దర్యాప్తు పూర్తిచేసింది., మరో రెండు అంశాలపై విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. సెబి దర్యాప్తుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి.

# వడ్డీరేట్లు యథాతథం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపోరేట్లను 6.5శాతం వద్ద యథాతథంగా ఉంచింది. ఈ సారి కూడా వడ్డీ రేట్లు యథాతథంగా ఉంటాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వివరించారు. రెపో రేటును యథాతథంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి. అందురూ ఊహించినట్లు ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 6 నుంచి సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 8న ముగిసాయి. సమావేశ వివరాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వివరించారు. చివరగా రెపో రేటును ఫిబ్రవరి 2023లో పెంచారు. 6.25 నుంచి 6.5శాతానికి పెంచారు. 'సకాలంలో, స్థిరమైన పద్ధతి



లో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము' అని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. రెపోరేటు అనేది బ్యాంకులకు ఆర్‌బిఐ స్వల్పకాలిక నిధులను ఇచ్చే రేటు. దీనిపై ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇప్పటికీ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఎంపిసి రేటు నిర్ణయంలో ఆశ్చర్యం లేదని శక్తికాంత దాస్ అన్నారు. భారతదేశ ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో నాలుగు నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుందని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌తో ఇంటరాక్షన్ సందర్భంగా, రేటు తగ్గింపు తక్షణ పరిశీలనలో లేదని తెలిపారు. 'ఈ సమయంలో, రేటు తగ్గింపు అంశం మా టేబుల్‌పై లేదు, అది చర్చలో కూడా లేదు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకురావడానికి, ద్రవ్యోల్బణాన్ని చురుకుగా కొనసాగించడమే మా దృష్టి అని గవర్నర్ పేర్కొన్నారు.

## మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 8:** మ్యాన్‌కైండ్ ఫార్మాకు సంబంధించి ఫిబ్రవరి 8న 24 బ్లాక్ డీల్స్‌లో దాదాపు 6.49 మిలియన్ షేర్లు అంటే 1.62శాతం వాటా మారిందని ఒక నివేదిక వెల్లడించింది. డీల్‌కు సంబంధించిన కొనుగోలు దారులు ఎవరు అనేది తెలియరాలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రమోటర్లు శీతల్ అరోరా, అర్జున్ జునేజా, పూజ జునేజా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా కంపెనీలో 1.62శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి




నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని లిస్టెడ్ సంస్థలు కనీసం 25శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండేలా చూసుకోవాలి. ఈ బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరుకు రూ.2,050ఫ్లోర్‌ధరతో దాదాపు రూ.1,330 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐఐఎఫ్‌ఎల్ కేపిటల్ ఈ ఒప్పందంలో సలహాదారులుగా వ్యవహరించాయి. గత ఆరు నెలల్లో మ్యాన్‌కైండ్ ఫార్మా స్టాక్ దాదాపు 20శాతం పెరిగింది. ఫిబ్రవరి 7 నాటికి మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ కంపెనీ మొత్తం పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 76.5శాతంగా ఉంది. విక్రయం పూర్తయిన తర్వాత, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం కంపెనీలో మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ ఇప్పుడు 74.88 శాతానికి తగ్గింది. ప్రస్తుతానికి శీతల్ అరోరా కంపెనీలో 5.27శాతం వాటాను కలిగి ఉండగా, అర్జున్‌కు 2.64శాతం, పూజ జునేజాకు 3.45 శాతం వాటాలున్నాయి.

## డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు కొత్త వ్యవస్థ: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీ చేసినప్పుడు ఆ పేమెంట్‌ను ధ్రువీకరించడానికి ఒటిపిని వినియోగిస్తుంటాం. దాదాపు అన్నిబ్యాంకులూ ఈవిధానాన్నే అనుసరిస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలో డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు మరో కొత్త మెకానిజాన్ని అందుబాటులోకి తేనుంది. డిజిటల్ చెల్లింపుల విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఈ తరహా చెల్లింపులకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ఈవిధానాన్ని తీసుకు రానున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ ఈ విషయాన్ని తెలియచేశారు. డిజిటల్ చెల్లింపులకు కొన్నేళ్లుగా ఆర్‌బిఐ ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా ఈ తరహా లావాదేవీల భద్రత కోసం అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్‌అథంటికేషన్‌ను బ్యాంకులకు సూచించింది. దీంతో చాలా వరకు బ్యాంకులు ఒటిపి ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నాయి. అయితే సాంకేతికతవృద్ధి చెందుతున్న వేళ పలు ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రత తీసుకొచ్చేందుకు గానూ విధిగా అనుసరించేలా కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని చెప్పారు. దీనికి సంబంధించి విడిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు జరపడానికి ఒటిపికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్..

### వడ్డీరేట్లపై ఆర్‌బిఐ వ్యాఖ్యలే మూలం

**ముంబై, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీరేట్లను ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తి కాంత దాస్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్లను మెప్పించలేదు. ఆర్‌బిఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4శాతంపైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే, వడ్డీరేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంకు, ఆటో షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 723.57పాయింట్ల నష్టంతో 71,428.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు క్షీణించి 21,717.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.95 రూపాయలుగా ఉంది.

## ఎడ్‌టెక్ కంపెనీకి లా ట్రిబ్యునల్ నోటీసులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫ్రాన్స్ కంపెనీ పిటీషన్ దాఖలు చేయడంతో బైజూస్ సంస్థ తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ (ఎన్‌సిఎల్‌టి) నోటీసులు అందుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ పిటీషన్ వేయడంతో బైజూస్‌కు నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ నోటీసులు ఇష్యూ చేసింది. బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీ రూ.4 కోట్లు అప్పు పడిందని, దాన్ని తిరిగి చెల్లించడం లేదని ఈ పిటీషన్‌లో టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ పేర్కొంది. నిబంధనల ప్రకారం నోటీసులపై బైజూస్ రెండు వారాల్లో స్పందించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, టెలీపెర్ఫార్మెన్స్‌తో పాటు ఇతర కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో 2022 మధ్య వరకు బైజూస్ వ్యాపారం చేసింది. ఈ కంపెనీలు బైజూస్‌కు కాలింగ్ ఏజెంట్‌ల సేవలందించేవి. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా టెలీపెర్ఫార్మెన్స్, కోజెంట్ బైజూస్‌కు నిధులు నిలిపివేసినట్లు తెలిసింది. వడ్డీరేట్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు బైజూస్ అమెరికా విభాగం ఆల్ఫా 2021లో టెర్మ్‌లోన్ బీ తీసుకుంది.




అయితే కంపెనీ500మిలియన్ డాలర్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతరఅనుబంధ సంస్థలకు బదలాయించిందని, రుణ చెల్లింపులను వేగవంతం చేయాలని రుణదాతలు అమెరికాలోని డెలావేర్ కోర్టును గతంలో ఆశ్రయించిన విషయం విదితమే. దీన్ని న్యాయస్థానంలో సవాలు చేసిన బైజూస్, రుణ దాతలతో వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నాల్లో ఉంది.

# వాణిజ్యం

## నిరంతర ఉల్లంఘనల వల్లే పేటిఎంపై ఆంక్షలు: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** పేటిఎం వ్యవహారంపై ఆర్‌బిఐ తొలిసారి స్పందించింది. ఈ విషయంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవని, కేవలం తరచూ నిబంధనలను ఉల్లంఘించటం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అయితే ఏ విషయంలో నిబంధనలను పాటించలేదనేది చెప్పడానికి మాత్రం నిరాకరించారు. ఆర్‌బిఐ బాధ్యతాయుత నియంత్రణ సంస్థ అని దాస్ అన్నారు. వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పనిచేస్తుందని తెలిపారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామని చెప్పారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యవస్థాగత స్థిరత్వం, కస్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటిఎంపై ఆంక్షలు విధించామని చెప్పారు. ఆర్థిక రంగంలో వచ్చే వినూత్న ఆవిష్కరణలకు




మద్దతునివ్వడానికి ఆర్‌బిఐ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దాంట్లో ఎలాంటి అనుమానం లేదని దాస్ స్పష్టం చేశారు. పేటిఎం విషయంలో వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, త్వరలోనే వాటికి సమాధానాలు చెబుతామని వెల్లడించారు. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో పేటిఎంకు చెందిన వివిధ వ్యాపార సంస్థలపై నియంత్రణ సంస్థలు దృష్టిసారించాయి. వివిధ అంశాల్లో నిబంధనలను పాటిస్తున్నాయా, లేదా అని తనిఖీ చేస్తున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం 'పేటిఎం మనీ'పై 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్' సమీక్ష ప్రారంభించింది. కెవైసి నిబంధనలేమైనా ఉల్లంఘించిదేమో పరిశీలిస్తోంది. రెండో రోజు విరామం తర్వాత పేటిఎం షేర్లు మళ్లీ గురువారం నష్టాల్లోకి జారుకున్నాయి. బిఎస్‌ఇలో 9.99 శాతం క్షీణించి రూ.447.10 వద్ద లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,300 కోట్లకు పడిపోయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.